
ఘనంగా జయజానకి నాయక
విజయోత్సవం
8

విజయోత్సవ సభలో మాట్లాడుతున్న దర్శకుడు బోయపాటి శ్రీను, పక్కన ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, సినీ నటులు ప్రజ్ఞజైశ్వాల్, బెల్లంకొండ సాయిశ్రీనివాస్, జగపతిబాబు తదితరులు



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అమరావతి
విజయవాడ
20
★★★★★
శనివారం 19 ఆగస్టు 2017



# ఆస్తుల తాకట్టు

- కాంట్రాక్టర్ల చేతికి కోట్ల విలువైన ఆస్తులు
- విలువను తక్కువ చేసి చూపుతూ కళ్లకు గంతలు కట్టే యత్నం
- బ్యాంకు రుణాలు, డిపాజిట్ల సేకరణపై దృష్టి పెట్టని అధికారులు

పీపీపీనే ముద్దు

కార్పొరేషన్ ఖజానా ఖాళీ అంటూ మూడో వ్యక్తిని లాభపరుస్తున్నారు. ఆదాయం కోసం అంటూ కార్పొరేషన్ ఆస్తులను కాంట్రాక్టర్లకు దోచిపెట్టబోతున్నారు. వందల కోట్ల విలువైన ఆస్తులను మార్కెట్ విలువకు తక్కువ చేసి చూపిస్తూ పీపీపీ పద్ధతిన కాంట్రాక్టర్లకు అప్పజెప్పేందుకు సిద్ధపడుతున్నారు. పలువురు అధికారులు దగ్గరుండి మరీ పథక రచన చేస్తుండగా, కొందరు ప్రజాప్రతినిధులు అత్యుత్సాహంతో ఇందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. దానిలో భాగంగానే బృందావన్ గార్డెన్స్‌లోని 188 చదరపు గజాలు, కబేళాలోని 4453 చదరపు గజాలు, జంధ్యాల దక్షిణామూర్తి కార్పొరేషన్ స్కూల్ స్థలాలపై పలువురు దృష్టి సారించారు.

- వివరాలు 12లో...






# కలరింగ్... కవరింగ్..!

- ఇంజన్ ఆయిలూ... అనుమానమే..!
- ఒక్కొక్కటిగా బయటికొస్తున్న కల్తీ కోణాలు
- మడ్డి ఆయిల్‌ను ఆదాయంగా మార్చుకుంటున్న మాయగాళ్లు
- భవానీపురం కేంద్రంగా తయారీ





పాలిథిన్ కవర్లపై అతికించే బ్రాండెడ్ లేబుల్స్

**రామారావు.... ఏడాది క్రితం కొనుగోలు చేసిన బైక్‌కు ఇటీవలే ఇంజన్ ఆయిల్ మార్పించాడు. అయినా పరుగులు తీయాల్సిన బైక్ అరుపులు పెడుతోంది. మెకానిక్ వద్దకు బండిని తీసుకెళ్లిన రామారావు ఇంజన్ ఆయిల్‌ను చూసి షాక్ తిన్నాడు. వారం రోజుల క్రితం మార్పించిన ఇంజన్ ఆయిల్ నలుపు రంగులోకి మారిపోయింది.**

3

ఇంజన్ ఆయిల్లోనూ స్వచ్ఛత ఉండడం లేదని తేలిపోయింది. మనం పోయించుకుంటున్న ఆయిల్ మంచిదేనా? అన్న అనుమానం సర్వత్రా వ్యక్తమవుతోంది. వినియోగదారులను అన్నింటా మాయ చేసి నిలువునా ముంచేస్తున్న కల్తీగాళ్లు ఇంజన్ ఆయిల్‌లోనూ ఇదే తంతు చేస్తున్నారు.





# మన హార్డ్ డిస్క్ భద్రమేనా?

- శరీరంలో అతి ముఖ్యమైన అవయవం మెదడు
- మనల్ని నడిపించే ఇంజన్ అదే
- మనలో జరిగే ప్రతి క్రియ, ప్రతిక్రియ దాని ఆదేశాల మేరకే జరుగుతుంది
- మెదడు ఆరోగ్యమే మన ఆరోగ్యం
- శరీరంలో అత్యంత శక్తి వినియోగదాయని
- పోషకాహారంతోనే సంపూర్ణ శక్తి
- అనునిత్యం మైండ్ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి



**శరీరంలో అతి ముఖ్యమైన భాగం మెదడు. కంప్యూటర్‌కు హార్డ్ డిస్క్ ఎలాంటిదో శరీరానికి మెదడు అలాంటిది. కోటాను కోట్ల జ్ఞాపకాలను భద్రపర్చుకునే శక్తి దీని సొంతం. శరీరంలోని అన్ని అవయవాలతో అనుసంధానమై ఉండే ఏకైక అవయవం మెదడు. శరీరానికి ఏ సమస్య వచ్చినా తొలుత స్పందించేది మెదడే. ఇంతటి ప్రయోజనవంతమైన మెదడు మనం చేసే కొన్ని పనుల వల్ల అనారోగ్యం బారిన పడుతోంది. జరుగుతున్న నష్టం తెలిసినా చాలామంది ఆ పనుల గురించి ఆలోచించరు. చిన్న పనులుగా కనిపించే వాటి వల్ల మెదడు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది.**

ఏ యంత్రమైనా పనిచేయాలంటే శక్తి తప్పనిసరి. శరీరం కూడా యంత్రం వంటిదే. అందువల్ల ఆహారం ద్వారా దీనికి శక్తిని అందించాలి. పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే అది వివిధ ప్రక్రియల ద్వారా రక్తంలో కలిసి ఆయా రంగాలకు శక్తి అందుతుంది. క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవాలని వైద్యులు చెప్పేది అందుకే. ఇక మెదడు చురుగ్గా పనిచేయాలంటే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరిగా చేయాలి. ఎందుకంటే రాత్రి భోజనం చేశాక ఎన్నోగంటల విరామం లభిస్తుంది. లాంగ్ గ్యాప్ వల్ల శరీరం శక్తి కోసం ఆతృతగా ఎదురు చూస్తుంది. ఈ క్రమంలో మెదడు చురుగ్గా పనిచేయాలంటే ఉదయాన్నే పోషకాహారం అందించడం తప్పనిసరి. తీసుకునే ఆహారంలో మంచి పోషకాలుంటే మెదడు చక్కగా పనిచేస్తుంది. బ్రేక్ ఫాస్ట్ చేయకపోతే శరీరానికి శక్తి సరిగ్గా అందదు. గ్లూకోజ్ లెవల్స్ పడిపోతాయి. దీనివల్ల రోజంతా చురుగ్గా ఉండలేరు. ఏ పనీ సరిగ్గా చేయడం కుదరదు. చక్కెర అధికంగా ఉండే తీపి పదార్థాలు, గ్లూకోజ్ ఎక్కువగా ఉండే కార్బొహైడ్రేట్లు ఎక్కువగా తినకూడదు. అవి తింటే మెదడుకు పోషణ సరిగ్గా అందదు. దీని వల్ల మెదడు సరిగ్గా అభివృద్ధి చెందదు. మానసికంగా ఎదుగుదల తగ్గుతుంది.





### ఓవర్ రియాక్ట్ అవడం

కొందరు చిన్న విషయాలకు ఓవర్‌గా రియాక్ట్ అవుతారు. ఇది మంచిది కాదు. ఓవర్‌గా రియాక్ట్ అవడం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అది మెదడులోని రక్త నాళాలను బ్లాక్ చేస్తుంది. దీని వల్ల మానసిక శక్తి సన్నగిల్లుతుంది. అంతే కాకుండా గాలిలో కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉండకూడదు. ఉంటే మెదడుకు ఆక్సిజన్ సరిగ్గా అందదు. ఫలితంగా మెదడు కణాలు నాశనమవుతాయి. దీనివల్ల మెదడు పనితనంపై ప్రభావం పడుతుంది.



### ఎటువంటి ఆహారం తీసుకోవాలి

**వాల్‌నట్స్:** వాల్‌నట్స్‌లోని పోలిఫినాల్స్ న్యూరాన్స్ మెదడు కమ్యూనికేషన్స్ అభివృద్ధి చేస్తుంది. గుప్పెడు వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల 19 శాతం జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవచ్చు.

**కాఫీ:** కాఫీలోని కెఫిన్ మెదడు చురుగ్గా ఉండడానికి పనిచేస్తుంది. కెఫిన్ అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఒకటి, రెండు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తీసుకోకూడదు.

**చేపలు :** చేపల్లో ఒమేగా 3 ఫ్యాటి యాసిడ్స్ ఎక్కువగా వుంటాయి. ఇవి మెదడు చురుగ్గా ఉండడానికి సహాయపడతాయి. చేపలను రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల మెదడు శక్తి పెరుగుతుంది.

**ఆకుకూరలు :** శరీరం మొత్తం, మెదడుకు విస్తరించిన రక్త నాళాలకు అవసరమయ్యే మెగ్నీషియం ఆకుకూరల్లో ఎక్కువగా ఉంటుంది. అందుకే మెదడు పవర్‌కు ఆకుకూరలు చాలా అవసరం.

**ఫ్లాక్ సీడ్స్ :** ఇవి చూడడానికి చాలా చిన్నవిగా ఉంటాయి. ఈ చిన్న వాటిలో ప్రోటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ విత్తనాలు బ్రెయిన్ పవర్‌ను పెంచుతాయి. వీటిని పెరుగు, ఇతర వాటిలో కలుపుకుని తినవచ్చు.

**ముస్సేల్స్:** ముస్సేల్స్‌లో మెదడు కణాలను నిరోధించడానికి సహాయపడే విటమిన్ బి 12 అత్యధికంగా ఉంటుంది.

**చాక్లెట్స్ :** మెదడుకు రక్త ప్రవాహం మెరుగు పరచడంలో చాక్లెట్‌లు బాగా పనిచేస్తాయి. వీటిలో డార్క్ చాక్లెట్స్ మెదడును చురుగ్గా ఉంచేందుకు దోహదపడతాయి.

**పెరుగు :** చిక్కటి పెరుగులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. మెదడుకు సంబంధించిన అన్ని పనులు, మెదడు ఆరోగ్యాన్ని పెంచడంలో పెరుగు చక్కని ఆహారం.

**ఆస్పరాగస్:** ఫోల్లెట్ లెవల్స్ తక్కువ ఉన్నవారు డిప్రెషన్‌తో బాధపడుతుంటారు. ఆస్పరాగస్‌లో ఫోల్లెట్ ఎక్కువగా ఉంటుంది. ఇది తీసుకోడంలో డిప్రెషన్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

**పుదీనా :** తాజా పుదీనా వాసన మెదడు పనితీరు పెంచడంలో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మెదడును చురుగ్గా ఉంచేలా చేస్తుంది.

**బ్లూ బెర్రీస్ :** ఇవి శరీర ఆరోగ్యంతోపాటు బ్రెయిన్ ఫుడ్‌గా తీసుకుంటారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మెదడును చురుగ్గా ఉంటుంది.

## మెదడుకు మేత

నిత్యం రొటీన్ జీవితం గడిపేవారు అప్పుడప్పుడు మెదడుకు పని కల్పించాలి. సుడోకు ఆడడం, పజిల్స్ నింపడం, క్రియేటివ్‌గా ఆలోచించి వస్తువులు తయారుచేయడం వంటి పనులు చేస్తే మెదడు నిత్యం చురుకుగా పనిచేస్తుంది. ఎక్కువగా మాట్లాడకుండా వుండడం కూడా మంచిది కాదు. మితభాషిగా ఉండడం మంచిదే కానీ అవసరం వచ్చినప్పుడు మాత్రం అనర్గళంగా మాట్లాడాలి. దీనివల్ల కూడా మెదడు చురుగ్గా పనిచేస్తుంది. శరీర బరువులో మెదడు బరువు కేవలం రెండు శాతమే. కానీ గుండె నుంచి పంప్ అయిన రక్తంలో 15 శాతం మెదడే తీసుకుంటుంది. మనం పీల్చే ఆక్సిజన్‌లో 20 శాతం మెదడే స్వీకరిస్తుంది. శరీరానికి అందిన శక్తిలో ఐదో వంతు మెదడు వినియోగించుకుంటుంది. మనకోసం, మన శరీరం కోసం అనుక్షణం ఆలోచించేది మెదడే. ప్రతి ఆలోచన, ప్రతి కదలిక మెదడు ఆదేశాల మేరకే జరుగుతుంది. ఒక్క క్షణం కూడా విశ్రాంతి లేకుండా పనిచేసేది మెదడు. అందువల్లే దానికి శక్తి కూడా ఎక్కువ అవసరం అవుతుంది. మెదడు చురుగ్గా పనిచేయాలన్నా, ఆరోగ్యంగా వుండాలన్నా మంచి ఆహారం తీసుకోవడం తప్పనిసరి.

**పసుపు:** అల్జీమర్స్ వ్యాధిని నివారించడంలో పసుపు మంచి ఆహారం. అందుకే వంటకాల్లో పసుపు వేస్తుంటారు. వంటల్లో పసుపు వినియోగించడం వల్ల మెదడుకు సంబంధించిన ప్రమాదకర వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు.


**టమాటా :** మెదడు కణాలను నాశనం చేసే ఫ్రీరాడికల్స్ నుంచి రక్షించే లైకోపిన్ అనే పవర్‌ఫుల్ యాంటి ఆక్సిడెంట్‌లు టమాటాలో పుష్కలంగా ఉంటాయి. టమాటాలను రోజు తీసుకోవడం మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది.

**అరటిపండ్లు:** అరటిపండ్లలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. మెదడు పెరుగుదలలో మాంగనీస్ చాలా ఉపయోగపడుతుంది.

**గుడ్లు :** గుడ్డులోని పచ్చసొన మెదడుకు ఉపయోగపడుతుంది. ఇందులోని పోషకాలు బ్రెయిన్ సెల్స్‌కు హెచ్చరికలను అందజేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

**నీరు :** బ్రెయిన్ యాక్టివ్‌గా వుండాలంటే నీరు చాలా అవసరం. మానసిక స్థితి మెరుగుపరచడంలో నీళ్లు చాలా కీలకం. శరీరంలో హైడ్రేషన్‌లో ఉంచడానికి నీరు అవసరం ఉంది.

ప్రతిరోజూ ఆరు నుంచి ఎనిమిది గ్లాస్‌లు నీరు తప్పనిసరిగా తాగాలి. ఇవేకాకుండా ఆపిల్స్, చెర్రీస్, ద్రాక్ష, బ్రకోలీ, ఎండు ద్రాక్ష, గుమ్మడి గింజలు, ఓట్స్, బీట్‌రూట్, ధాన్యపు ఆహారం మెదడు ఆరోగ్యానికి ఎక్కువగా ఉపయోగపడతాయి.



### అనారోగ్య స్థితిలో విశ్రాంతి తప్పనిసరి

శరీరానికి ఆయా సందర్భాల్లో విశ్రాంతి తప్పనిసరి. అనారోగ్యం చేసినా కొంతమంది విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తారు. ఇలా చేయడం మంచిది కాదు. ఎందుకంటే అనారోగ్యంగా ఉన్నప్పుడు మెదడు విశ్రాంతి స్థితిలో వుంటుంది. అలాంటి స్థితిలో పనిచేస్తే మెదడుపై అధిక భారం పడుతుంది. ఫలితంగా మెదడుపై ఒత్తిడి పెరిగి అనారోగ్యం ఇంకా ఎక్కువవుతుంది. నిద్ర కూడా తగినంత ఉండాలి. నిద్ర తక్కువైతే మెదడుకు విశ్రాంతి వుండదు. దీనివల్ల మెదడు కణాలు నశిస్తాయి. ఇది మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుంది.



### పొగ ప్రభావం

ధూమపానం వల్ల మెదడుకు తీవ్ర హాని జరుగుతుంది. పొగ తాగడం వల్ల మెదడు కుంచించుకుపోతుంది. దీనివల్ల అల్జీమర్స్ అనే మతిమరుపు వ్యాధి వస్తుంది. మెదడు పనితనం తగ్గుతుంది. నిద్రించేటప్పుడు కొందరు తలకు దిండులు, లేదా దుప్పట్లు చుట్టుకుని పడుకుంటారు. ఇలా చేయడం వల్ల మెదడు నుంచి వచ్చే కార్బన్ డయాక్సైడ్ సరిగ్గా బయటకు వెళ్లదు. ఈ చర్యలు కూడా మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి.



# కలరింగ్.. కవరింగ్!

• ఇంజన్ ఆయిలూ... అనుమానమే..! • ఒక్కొక్కటిగా బయటికొస్తున్న కల్తీ కోణాలు
• మడ్డి ఆయిల్‌ను ఆదాయంగా మార్చుకుంటున్న మాయగాళ్లు • భవానీపురం కేంద్రంగా తయారీ

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ)**

పప్పులు, ఉప్పులు, టీ పొడి, అదనపు రుచిని ఇచ్చే నెయ్యిని, ఆరోగ్య ప్రదాయిని అనుకునే డ్రై ఫ్రూట్స్‌లోనూ కల్తీని వాటాగా అమ్మేసిన నకిలీ బాబులు ఇంజన్ ఆయిల్‌నూ వదల్లేదు. బహు తక్కువ ధరకు వాడి వదిలేసిన ఆయిల్‌ను కొనుగోలు చేసి తాజా 'కలరింగ్' ఇస్తున్నారు. ఈ నకిలీ ఇంజన్ ఆయిల్ వ్యవహారం భవానీపురంలోని దర్గా ప్లాట్ల కేంద్రంగా ఏళ్ల తరబడి కొనసాగుతోంది. నగరంలో రోజుల వ్యవధిలో కల్తీ కోణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడంతో వినియోగదారులు సర్వత్రా ఆందోళన చెందుతున్నారు. అసలు సరకు పైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 24 లక్షల వాహనాలు ఉన్నాయి. వాటిలో 12 లక్షల వరకు ద్విచక్ర వాహనాలు ఉండగా, వాటిలో ఎనిమిది లక్షల వరకు విజయవాడ నగరంలో తిరుగుతున్నాయి. ఒక్కో వాహనానికి అది తిరిగిన దూరాన్ని బట్టి, స్పీడో మీటర్ లోని రీడింగ్‌ను బట్టి ఇంజన్‌లో ఆయిల్‌ను మార్పు చేయాల్సి వస్తోంది. సాధారణంగా వాహనం రెండు వేల కిలోమీటర్లు తిరిగిన తర్వాత ఆయిల్‌ను మార్చుకోవాల్సి ఉంటుంది. నగరంలోని ఎన్ని ల్యూబ్రికెంట్ షాపుల్లో అసలు ఇంజన్ ఆయిల్, గ్రీజు అమ్ముతున్నారో తెలియని గందరగోళంలో వాహనదారులు ఉన్నారు. ఇంజన్ ఆయిల్‌ను మాత్రమే కాకుండా, నకిలీ గ్రీజునూ వాహనదారులకు పులిమేస్తున్నారు. విజయవాడలో మోటారు రంగానికి ఆటోనగర్‌కు పెట్టింది పేరు. ఇక్కడ భారీ వాహనాల బాడీల తయారీతోపాటు మరమ్మతులు జరుగుతుంటారు. మోటారు రంగంలో గుంటూరుకూ ఇదే పేరుంది. ఆటోనగర్, కొండపల్లి, గుంటూరు షెడ్ల నుంచి ఆయా వాహనాల్లో నుంచి తీసేసిన మడ్డి ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్నారు. లీటరుకు రూ.40ల చొప్పున చెల్లించి భారీ మొత్తంలో వృథా ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్నారు. దానికి రంగులు కలిపి, నయా ప్యాకింగ్‌లు చేసి ప్రజలను మోసం చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సరకుతో సహా దొరికిపోయిన వెంకటరెడ్డి, రామకృష్ణ, తిరుపతిరెడ్డిలు ఈ నకిలీ సరకును తూర్పు, పశ్చిమ గోదావరి, ఒంగోలు, ఉత్తరాంధ్ర జిల్లాల కు సరఫరా చేశారని విచారణలో తేలింది. ఈ ప్రాంతాలకే కాకుండా కృష్ణా, గుంటూరు జిల్లాలకూ ఈ మాయదారి సరకును సరఫరా చేశారని తెలుస్తోంది. నకిలీ ఇంజన్ ఆయిల్, గ్రీజును మార్కెట్లోకి దింపిన ఈ ముగ్గురు మాయగాళ్లు భారీ ఆదాయాన్ని ఆర్జించారు. నకిలీ వ్యవహారం గుట్టుగా చేయడానికే నిందితులు భవానీపురంలోని దర్గా ప్లాట్లను ఎంచుకున్నారు. పోలీసులు దాడి చేసిన సమయంలోనే రూ.3.50 లక్షల విలువైన సరకును స్వాధీనం చేసుకున్నారు. దీన్ని బట్టి చూస్తే వ్యాపారం నకిలీదే అయినా ఆదాయం లక్షల్లో ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వరుసగా కల్తీ సరకులతో కంగుతిన్న వినియోగ దారులకు ఈ నకిలీ ఇంజన్ ఆయిల్ వ్యవహారం పెద్ద షాక్ అని చెప్పాలి.

| | |
|---|---|
| **జిల్లాలో మొత్తం వాహనాలు** | **24 లక్షలు** |
| **ద్విచక్ర వాహనాలు** | **12 లక్షలు** |
| **విజయవాడలో ద్విచక్ర వాహనాలు** | **8 లక్షలు** |




ఆత్మహత్యకు పాల్పడ్డ తల్లీకూతుళ్లు బాణావతు జ్యోతి, స్వాతి

# బలవన్మరణం

## కుటుంబ కలహాలతో తల్లీకూతుళ్ల ఆత్మహత్య

**మైలవరం:** పట్టణ పరిధిలోని సుగాలి తండాలో శుక్రవారం తల్లీకూతుళ్లు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బాణావతు జ్యోతి (48) కుమార్తె స్వాతి (21) కలసి తండాలో నివసిస్తున్నారు. వీరు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత మూడు నెలల క్రితం ఎ.కొండూరు మండలం కృష్ణారావు పాలెం యువకుడితో స్వాతి వివాహం జరిగిందని బంధువులు తెలిపారు. కుటుంబ తగాదాల నేపథ్యంలో వీరిరువురూ రెండు గదుల్లో సీలింగ్ ఫ్యాన్లకు ఒకేసారి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యకు సరైన కారణాలు వెల్లడి కాలేదు. మైలవరం సీఐ రామచంద్రరావు, ఎస్సై రామకృష్ణ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

**తండాలో విషాద ఛాయలు**

తల్లీకూతుళ్లు ఒకేసారి ఉరేసుకొని మృతి చెందడంతో మైలవరం తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బంధువుల రోదనలు మిన్నంటాయి. ఎందుకు చనిపోయారో తెలియదని, ఏ ఇబ్బందులు లేవంటూ సుగాలీ భాషలో బంధువులు చెప్పుకుంటూ రోదించడం చూపరులను కంట తడి పెట్టించింది.

## వైద్య విద్యార్థిపై కుల దూషణ కేసు

**యనమలకుదురు (పెనమలూరు):** వైద్య విద్యార్థినిని ప్రేమించి వశపర్చుకొని పెళ్లి చేసుకోకుండా మోసం చేయడమే కాకుండా కులం పేరుతో దూషించిన విద్యార్థిపై పోలీసు లు కేసు నమోదు చేశారు. యనమలకుదురుకు చెందిన విద్యార్థిని మంగళగిరిలోని ఓ కళాశాలలో మెడిసిన్ చదువుతోంది. అదే కళాశాలలో చదువుతున్న పఠాన్ మస్తాన్ వలీతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఆమెను వశపర్చుకున్నాడు. పెళ్లి చేసుకో మని కోరితే కులం పేరుతో దూషించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మస్తాన్‌పై కుల దూషణ కేసు నమోదు చేశారు.

## మద్యం అక్రమ విక్రేతల అరెస్టు

**నూజివీడు రూరల్:** మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ తెలిపారు. నిందితుల నుంచి 15 మద్యం సీసాలు, మద్యం తరలించేందుకు ఉపయోగిస్తున్న టీవీఎస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# వ్యభిచార ముఠా గుట్టు రట్టు

## ఇద్దరు నిర్వాహకులు, ఇద్దరు విటుల అరెస్టు

**సత్యనారాయణపురం:** నివాసాల మధ్య గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను సత్యనారాయణపురం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ముత్యాలంపాడు జి.ఎస్.రాజు రోడ్డులో రెండునెలల క్రితం అన్నపూర్ణ, బొర్రా రామకృష్ణలు ఇల్లు అద్దెకు తీసుకున్నారు. వారు ఇతర ప్రాంతాల నుంచి యువతులను తీసుకు వచ్చి గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, సత్యనారాయణపురం పోలీసులు గురువారం రాత్రి ఇంటిపై ఆకస్మిక దాడి చేసి నిర్వాహకులు అన్నపూర్ణ, బొర్రా రామకృష్ణతో పాటు ఇద్దరు విటులను అదుపులోకి తీసుకొన్నారు. మరో నలుగురు యువతులను రిస్కి హోమ్‌కు పంపించారు. సత్యనారాయణపురం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారు. కాగా వ్యభిచార ముఠాను అరెస్టు చేసిన ఇల్లు స్థానిక కార్పొరేటర్‌ది కావడం వివాదాస్పదమయింది. పోలీసుల దర్యాప్తులో కార్పొరేటర్‌కు అనేక ఇళ్లు ఉన్నాయని, ముఠాను అదుపులోకి తీసుకున్న ఇల్లు మూడు నెలల క్రితం కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. రెండు నెలల క్రితం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామంటే అద్దెకు ఇచ్చారని చెబుతున్నారు. కార్పొరేటర్ ఇళ్లు అద్దెలకు ఇవ్వడం, వసూలు చేయడం కోసం గుమాస్తాను ఏర్పాటు చేశాడని తెలుస్తోంది. పోలీసులు మాత్రం అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## కాలువలో మృతదేహం

**తోట్లవల్లూరు:** మండలంలోని చాగంటిపాడు వద్ద కేఈబీ కెనాల్‌లో శుక్రవారం వ్యక్తి మృతదేహం లభ్యమయింది. విజయవాడ శిఖామణి సెంటర్‌కు చెందిన టి.శ్రీనివాస్ మృతదేహంగా గుర్తించారు. ఈ నెల 16 రాత్రి శ్రీనివాస్ విజయవాడలో కాలువలో దూకి గల్లంతయ్యాడు. మృతదేహాన్ని కృష్ణలంక పోలీసులకు అప్పగించారు.

## చోరీ కేసులో రెండు నెలల జైలు

**అవనిగడ్డ:** చల్లపల్లి మండలం మేకావారిపాలెం గ్రామానికి చెందిన మేకా శివయ్య ఇంట్లో చోరీ చేసినట్లు నేరం అంగీకరించిన నిందితుడికి స్థానిక ఏజేఎఫ్‌సీఎం అమర రంగేశ్వరరావు రెండు నెలల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి 27న మేకా శివయ్య భార్యతో కలసి ఢిల్లీలో ఉన్న కుమార్తె ఇంటికి వెళ్లగా, భోగిరెడ్డిపల్లికి చెందిన కోన నాగమల్లేశ్వరరావు అలియాస్ రవి చోరీకి పాల్పడ్డాడు.

వదిన మందలించిందని

## పంచాయతీ పారిశుధ్య కార్మికుడి ఆత్మహత్య

**పోరంకి (పెనమలూరు):** వదిన మందలించిందని మనస్తాపంతో యువకుడు పేలు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన పోరంకిలో గురువారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం పోరంకికి చెందిన పిట్ల సుబ్రహ్మణ్యం (20) పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అన్న కూతురుతో తరచూ గొడవ పడుతుండటంతో గురువారం ఉదయం వదిన వచ్చి ఎందుకు గొడవ పడుతున్నావని మందలించింది. దీంతో మనస్తాపానికి గురై పేలు మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న సుబ్రహ్మణ్యంను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మోటారు సైకిల్ ఢీకొని ఒకరి మృతి

**కొండపల్లి ఐడీఏ (ఇబ్రహీంపట్నం):** భద్రాచలం జాతీయ రహదారిపై కొండపల్లి ఐడీఏ ప్రధాన గేటు వద్ద మోటార్ సైకిల్ ఢీ కొని రోడ్డు దాటుతున్న వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగింది. జి.కొండూరుకు చెందిన గురజాల జమలయ్య (56) స్థానిక ఐడీఏ సాయి పేపర్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. పచారీ సరకులు నిమిత్తం జి.కొండూరు వెళ్లి తిరిగి ఆటో దిగి రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన మోటర్ సైకిల్ ఢీ కొంది. ఎస్సై ఆర్.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

**పాయకాపురం:** పాయకాపురం రాధానగర్ ప్రాంతంలో ఈ నెల 14న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వృద్ధురాలు శుక్రవారం మృతిచెందింది. పోలీసుల కథనం ప్రకారం పెరుగు ఆదిలక్ష్మి (63) రాధానగర్ కరకట్టపై నివసిస్తోంది. రోడ్డు పక్కన కుళాయిలో మంచినీళ్లు పట్టుకుని ఇంట్లోకి వెళుతుండగా ఆటో ఢీకొని తీవ్రంగా గాయపడింది. అప్పటి నుంచి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలి కొడుకు లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు పాయకాపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సొంత వాహనానికి పోలీస్ సైరన్

## వాహనదారులకు అసౌకర్యం - నిందితుడి అరెస్టు

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ)**

కుయ్... కుయ్... కుయ్... అని కూతల అయితే అంబులెన్స్‌లు, కాకపోతే ఖాకీల వాహనాల నుంచి వినిపిస్తుంది. ఆ సైరన్‌ను సొంత కారుకు అమర్చుకుని సాటి వాహనదారులకు అసౌకర్యం కలిగించిన యువకుడిని వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వన్‌టౌన్‌లోని ఆర్‌ఆర్ అప్పారావు వీధికి చెందిన జంపల తులసీరామ్ ఏపీ 20 ఏపీ 3666 నంబర్ గల సఫారీ కారుకు పోలీస్ సైరన్‌ను అమర్చుకున్నాడు. ట్రాఫిక్ ఆగినప్పుడు, రహదారులు క్రాస్ చేస్తున్నప్పుడు ఈ సైరన్‌ను మోగించడం వల్ల అది పోలీసు వాహనం అనుకుని మిగిలిన వాహనదారులు పక్కకు తప్పుకునే వారు. పైగా చాలా అసౌకర్యానికి లోనయ్యారు. దీనిపై ఓ వాహనదారుడు ఫోర్త్‌లైన్ యాప్‌లో ఫిర్యాదును పోస్ట్ చేయడంతో వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.

ఆంధ్రజ్యోతి

# మైలవరం

4

విజయవాడ, శనివారం 19 ఆగస్టు, 2017

మైలవరం । జి.కొండూరు । రెడ్డిగూడెం । ఇబ్రహీంపట్నం । విజయవాడ రూరల్

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**మైలవరం:** స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల వెనుక రోడ్డులో 11 కేవీ విద్యుత్ లైన్ తీగలు శుక్రవారం తెగిపడ్డాయి. ఆ సమయంలో వర్షం కారణంగా జన సంచారం లేనందున పెద్దప్రమాదం తప్పింది. ఈ మేరకు ట్రాన్స్‌కో ఏఈ జగన్మోహనరెడ్డి స్పందించి విద్యుత్ సరఫరా నిలిపివేసి సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లిపరిస్థితిని చక్కదిద్దారు. నివాసాల మధ్య 11 కేవీ విద్యుత్ లైన్‌ను తొలగించాలని మాజీ ఎంఈవో బాలు, ఆ ప్రాంత ప్రజలు విద్యుత్ అధికారులను కోరారు.

## సినిమాలు

(మైలవరం)

**సంఘమిత్ర:** జయ జానకీ నాయక

**నారాయణ :** నేనే రాజు నేనే మంత్రి



దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ హరిహరనాథ్

## రుణమేళాకు విశేష స్పందన

**మైలవరం:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రుణమేళాకు విశేష స్పందన లభించింది. 2016-17, 2017-18 సంవత్సరాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపులకు సంబంధించి యువతకు రుణాల మంజూరుకు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానించారు. ఈ మేరకు ఆయా వర్గాల నుంచి మొత్తం 1961 అర్జీలు వచ్చాయని శుక్రవారం నాటి రుణమేళాకు 1936 మంది హాజరైనట్లు ఎంపీడీవో హరిహరనాథ్ తెలిపారు. ఈ నెలాఖరు నాటికి అర్హుల జాబితాను బ్యాంకులకు పంపుతామని, వచ్చే నెలలో రుణాలు మంజూరవుతాయని తెలిపారు.



ప్రార్థిస్తున్న గురువులు

## దర్గాలో అన్నదానం

**కొండపల్లి:** స్థానిక బి.కాలనీ షాబుఖారిబాబా మసీదు దర్గాలో ఆస్థాన గురువు అల్తాఫ్ రజా ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా భక్తులు పాల్గొనగా గురువు అల్తాఫ్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్తాఫ్ మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని, ప్రతీరోజు దర్గాలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 100 మందికి పైగా భక్తులు పాల్గొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రహమాన్, జిన్నా, మజావర్లు రహీం, కరీముల్లా, రంజాన్ బాబు భక్తులు పాల్గొన్నారు.



ధ్రువ పత్రాలు పరిశీలిస్తున్న అధికారులు

## 381 మంది హాజరు

**జి.కొండూరు:** ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాల కొరకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 381 మంది హాజరయ్యారు. ఎంపీడీవో బి.ఎం.లక్ష్మీకుమారి, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ కరీమ్, వెల్లటూరు, జి.కొండూరు, కవులూరు గ్రామాలకు చెందిన సప్తగిరి గ్రామీణ బ్యాంకులకు చెందిన మేనేజర్లు, సామాజిక కార్యకర్తలు చల్లా ప్రభాకరరావు, పజ్జూరు రామకృష్ణ, మన్నె కోటిబాబు తదితరులు నిరుద్యోగులు పెట్టుకున్న అర్జీలను, ధృవ పత్రాలను పరిశీలించారు.

# మూతబడిన ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహం

**ఐదు దశాబ్దాలకు పైగా ఎందరో పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడిన ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహం నేడు మూతపడింది. దీంతో ఎందరో విద్యార్థులు జి.కొండూరు జడ్పీ పాఠశాలలో చదువు మానేయాల్సి వచ్చింది. అయితే ఇదే భవనంలో కళాశాల వసతి గృహాన్ని నడిపేందుకు సాంఘిక సంక్షేమశాఖాధికారులు నిర్ణయం తీసుకొని దాన్ని గత వారం ప్రారంభించారు. ఎప్పుడు పిల్లలతో కళకళలాడే బాలుర వసతి గృహం నేడు నిర్మానుష్యంగా మారింది.**

● కళాశాల బాలుర వసతి గృహంగా తిరిగి ప్రారంభం ● పిల్లల కోసం సిబ్బంది ప్రచారం

● పాత పద్ధతిలోనే కొనసాగిస్తే మంచిదనే అభిప్రాయం



జి.కొండూరులో మూతబడిన ఎస్సీ, ఎస్టీ హాస్టల్

**జి.కొండూరు:** సుమారు ఐదు దశాబ్దాలుగా మండల కేంద్రమైన జి.కొండూరులో ఉన్న ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహం పిల్లలు లేరనే కారణంగా ఏడాది మూతపడింది. 70 మంది లేని వసతి గృహాలను మూసి వేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఈ వసతి గృహం మూతపడింది. అయితే ఈ వసతి గృహంలో మొత్తం 67 మంది విద్యార్థులు మూతపడే నాటికి ఉన్నారు. అంటే కేవలం ముగ్గురు విద్యార్థులు లేరనే కారణంతో వసతి గృహాన్ని మూసేశారు. దీంతో ఎన్నో లక్షలు వెచ్చించి భారత్ పెట్రోలియం సంస్థ ఇక్కడ నిర్మించిన విశాలమైన భవన సముదాయం నిరుపయోగంగా మారింది.దీంతో ఇదే భవనంలో కళాశాల వసతి గృహాన్ని నడిపేందుకు సాంఘిక సంక్షేమశాఖాధికారులు నిర్ణయం తీసుకొని దాన్ని గత వారం ప్రారంభించి గేటు ఎదురుగా బ్యానర్ కట్టి ఫోన్ నెంబర్లు ఇచ్చారు.

ఈ క్రమంలో ఇంటర్ నుంచి పీజీ వరకు చదివే దూర ప్రాంత విద్యార్థులను వసతి గృహంలో చేర్పించేందుకు సిబ్బంది మైలవరం ప్రాంతంలోని పలు ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

ప్రాథమిక స్థాయిలోనే రెసిడెన్సియల్ విద్యను అందిస్తే ఈప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందనే పలువురు వాదన. అందుకు ఈభవనం ఎంతో దోహదం చేస్తుంది. కేవలం 12 కిలో మీటర్ల దూరంలో ఇంటర్ కళాశాలలు ఉన్న మైలవరం నియోజవర్గంలో కళాశాల బాలుర వసతి గృహం ఎంతవరకు సక్సెస్ అవుతుందో వేసి చూడాలి. అంతకంటే గతంలో మాదిరిగానే బాలుర వసతి గృహాన్ని కొనసాగిస్తే మంచిదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

### పాత పద్ధతిలోనే కొనసాగిస్తే మంచిది



6వ తరగతి నుంచి 10 తరగతి వరకు పిల్లలను తిరిగి వసతి గృహంలో చేర్చుకుంటే మంచిది. పేద పిల్లలకు ఎంతగానో ఈ వసతి గృహం ఉపయోగపడింది. కేవలం ముగ్గురు పిల్లలు తక్కువైనంత మాత్రాన వసతి గృహాన్ని మూసేయడం తగదు. కళాశాల వసతి గృహంలో ఇప్పటి వరకు ఒక్కరూ చేరలేదు. ప్రభుత్వ ఈ విషయంలో పునరాలోచించాలి.

గుడిపూడి పుల్లారావు (స్థానికుడు)

### రెసిడెన్సియల్ హాస్టల్ చేస్తే మంచిది



బాలుర రెసిడెన్సియల్ వసతి గృహంగా మార్చితే మంచిది. అందుకు సరిపడే విధంగానే ఇక్కడ మూతపడిన భవనం ఉంది. పేద విద్యార్థులు ఉత్తములుగా తీర్చిదిద్దేంకు ప్రభుత్వం రెసిడెన్షియల్ విద్యను ప్రొత్సహిస్తుంది. ఆ విధంగా వసతి గృహాన్ని ఉపయోగించుకుంటే మంచిది.

మరీదు వెంకటేశ్వరరావు (జి.కొండూరు)

### విశ్వ ప్రయత్నం చేస్తున్నాం

వసతి గృహంలో ఇంటర్ నుంచి పీజీ స్థాయి విద్యార్థులను చేర్పించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాం. పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్ని ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు వెళ్లి ప్రచారం చేస్తున్నాం. ఫోన్ నెంబర్లు ఇచ్చాం. ఇప్పుడిప్పుడే హాస్టల్‌గురించి విద్యార్థులు ఫోన్‌లు చేస్తున్నారు.

ఈదర మహేశ్వరరావు
(ఇన్‌చార్జి వార్డెన్)

## దివ్యాంగులను ఆదుకోవాలి

### అన్నమ్మ మానసిక వికలాంగుల పాఠశాల డైరెక్టర్ వసంతకుమారి

**ఇబ్రహీంపట్నం:** దివ్యాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని అన్నమ్మ మానసిక వికలాంగుల పాఠశాల డైరెక్టర్ వసంతకుమారి అన్నారు. జిల్లా లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ మేడసాని కిషోర్, నందిత దంపతుల కుమారుడు చిద్విల్ సాయి పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని శుక్రవారం దివ్యాంగులకు వంట పాత్రలు, వస్తు సామాగ్రి పంపణీ చేశారు. ఈ సందర్భంగా వసంత కుమారి మాట్లాడుతూ దివ్యాంగుల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకుని వారిని ఆదుకునేందుకు వచ్చిన కిషోర్ దంపతులను ఆదర్శనీయులన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం లయన్స్ క్లబ్ కార్యదర్శి పి.నారాయరెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

**కొండపల్లి:** స్థానిక కిల్లారోడ్ బొమ్మలకాలనీలో వున్న అంగన్‌వాడీ స్కూల్‌లో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో 100 మందికి పైగా ఎంఆర్ వ్యాక్సిన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మెడికల్ విస్తరణ అధికారి సిహెచ్.సాంబశివరావు మాట్లాడుతూ, తట్టు, రుబెల్లా వ్యాధి రాకుండా వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు వేయవచ్చన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించే ఈ వ్యాక్సిన్‌ను ప్రతీ తల్లీ తండ్రీ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం రజియా, ఆషాలు, స్కూల్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'మీ ఇంటికి మీ భూమి' గ్రామ సభలకు స్పందన భేష్

**జి.కొండూరు:** రైతు సేవలో రెవెన్యూ శాఖ పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న మూడవ విడత మీ ఇంటికి మీ భూమి గ్రామ సభలకు రైతుల నుంచి మంచి స్పందన వస్తుందని తహసీల్దార్ కె.సుధారాణి అన్నారు. మండల పరిధిలోని కవులూరు గ్రామంలో శుక్రవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు సంబంధించిన ఏదైనా భూమి సమస్యను సత్వరమే పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ గ్రామ సభలను నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా సుమారు 26 మంది రైతులు పలు సమస్యలను పరిష్కరించాలని అర్జీలు పెట్టుకున్నారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు, కౌలు రుణ అర్హత కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో రాంకుమార్, సర్పంచ్ చిన్ని వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు తాడికొండ భాస్కరరావు, వీఆర్వో మోహనరావు తదితరులున్నారు.



కవులూరు గ్రామ సభలో పాస్ పుస్తకాలు అందిస్తున్న తహసీల్దార్ కె.సుధారాణి

## నిరుపయోగంగా ఉన్న బోరు బావులను పూడ్చండి

**రెడ్డిగూడెం:** నిరుపయోగంగా ఉన్న బోరు బావులను వెంటనే పూడ్చివేయాలని తహసీల్దార్ జి. శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని నరుకుళ్లపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న సాని వీరాంజనేయులు భూమిలో నిరుపయోగంగా ఉన్న రెండు బోరు బావులను రెవెన్యూ అధికారులు శుక్రవారం పూడ్చివేశారు. అనంతరం తహసీల్దార్ శివకుమార్ మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న బోరు బావులను స్వచ్ఛందంగా పూడ్చివేయాలని, పూడ్చివేయని పక్షంలో సమీపంలో ఉన్న వారు సమాచారాన్ని తహసీల్దార్ కార్యాలయానికి తెలియజేయాలని ఆయన కోరారు.

## సహస్ర కమలాలతో పూజలు

**రెడ్డిగూడెం:** శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో మండలంలోని పలు ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తరెడ్డిగూడెం సీతారామాలయంలో అర్చకులు శివరామకృష్ణ శర్మచే సామూహిక కుంకుమ పూజలు, అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన సహస్ర కమలాలతో పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన రెడ్డిగూడెంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని గ్రామస్తులు మహాలక్ష్మమ్మ సేవ నిర్వహించారు. అమ్మవారిని గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నీళ్ల ఆరబోసి ప్రసాదాలు సమర్పించారు.



పల్లపు ప్రాంతాల్లో నిలిచిన వర్షపునీరు, మురుగునీరు

## నాలుగు రోజులుగా ముసురు

### పలు వ్యాధులతో ప్రభుత్వాసుపత్రికి పెరిగిన రోగులు

**మైలవరం:** గత నాలుగు రోజులుగా ముసురు, చిరుజల్లులతో మైలవరం ప్రాంత వాసులు వివిధ వ్యాధులతో తల్లడిల్లు తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి గత రెండు రోజులుగా ఓపీలు 200కు పైగా పెరగడం విశేషం. గురువారం 202 మంది కొత్త పేషంట్లు, పాత పేషంట్లు 45 మంది కలిపితే 247 మంది ప్రభుత్వాసుపత్రికి వచ్చినట్లు సిబ్బంది వెల్లడించారు. జ్వరాలతోపాటు జలుబు, దగ్గు, గొంతునొప్పి, వాంతులు లాంటి వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్నారని తెలిపారు. పేషంట్లలో 20శాతం జ్వర బాధితులు ఉండటం విశేషం. వర్షపునీటితో పట్టణ ప్రాంతంలోని పల్లపు ప్రాంతాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నివాసాల మధ్య నీటి నిల్వల కారణంగా దోమల సంతతి పెరిగి మలేరియా, డెంగ్యూ వ్యాధులు సంక్రమించే అవకాశాలున్నాయని స్థానికులు భయ భ్రాంతులవుతున్నారు. పల్లపు ప్రాంతాల్లోని నిల్వ నీటిని పంచాయతీ అధికారులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు సంక్రమించకుండా ప్రత్యేక ప్రణాళికతో పారిశుధ్య పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకు పంచాయతీ, ఆరోగ్య, రెవెన్యూ శాఖాధికారులు సమన్వయంతో వ్యవహరించి పట్టణ ప్రజలను వ్యాధుల బారినుంచి కాపాడాలని గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

## చేప పిల్లల మృతికి కారణమైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ఇబ్రహీంపట్నం:** గోవిందప్ప చెరువులో విషప్రయోగం చేసి చేప పిల్లల మృతికి కారణమైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. నీటి సంఘం, గ్రామ రైతులు అంగీకారంతో రూ.20లక్షల విలువైన చేప పిల్లలు వేస్తే కొందరు ఓర్వలేక విషప్రయోగం చేయటం ద్వారా మృత్యువాత పడ్డాయని పేర్కొన్నారు. దీనికి కారణమైన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, చనిపోయిన చేప పిల్లలకు నష్టపరిహారం ఇప్పించాలని, భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు జరగకుండా భద్రత కల్పించాలని కోరారు. వినతి అందజేసిన వారిలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.కళ్యాణ్, టి.నరసింహారావు, కుల వివక్షత పోరాట సమితి నాయకులు జి.నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కమిటీ సమావేశం నేడు

**మైలవరం:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఉదయం 11గంటలకు మండల ఆహార సలహా సంఘ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కె.వి.శివయ్య తెలిపారు. అనంతరం చంద్రగూడెంలో రెవెన్యూ సదస్సులో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు చెప్పారు.

# కాసుల కోసం కాంట్రాక్టర్ల కక్కుర్తి

**● కొండపల్లిలో అడ్డగోలుగా సీసీ రోడ్ల నిర్మాణం ● నివాసితుల ఇక్కట్లు**

**కొండపల్లి(ఇబ్రహీంపట్నం):** కొండపల్లిలో పలు చోట్ల డ్రెయినేజీలు లేకుండా సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతుండటంతో నివాసితులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కాంట్రాక్టర్లు పట్టించుకోకుండా కాసుల కోసం కక్కుర్తిపడి సీసీ రోడ్లు వేసి మమ అనిపిస్తున్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులే కాంట్రాక్టర్ల అవతారమెత్తటంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.

రెండు రోజుల క్రితం కొండపల్లి 8వ వార్డులో దామెర్ల వారి వీధి ప్రాంతంలో గతంలో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు 16 అడుగులు ఉండాల్సిన పంచాయతీ రోడ్డు ఇరుప్రక్కల నివాసాలు వారు ఆక్రమించటంతో రహదారి కుచించుకుపోయింది. గతంలో ఆ ప్రాంతంలో నివాసాల నిర్మాణానికి ముందే పంచాయతీకి రహదారి నిమిత్తం స్థలం అప్పగించారు. అప్పటి నుంచి పంచాయతీ స్థలంగా చెలామణి అవుతుంది. ఎగువ ఉన్న గ్రామ పూర్వీకులు దామెర్ల సత్యనారాయణ కుటుంబం కూడ కొంత స్థలాన్ని పంచాయతీకి అప్పగించి రహదారిని వాడుకుంటున్నారు. రెండు రోజుల క్రితం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డు పక్కన కాలువలు వేస్తేనే ఆ ఇంటి నుంచి డ్రెయినేజీ నీరు బయటకు వెళుతుంది లేకపోతే అక్కడే ఉండి పోతుంది. ఈ విధంగా జరిగితే ఆ ఇంట్లో ఉండే ఆరు కుటుంబాలు వాడే నీరు నిల్వ ఉండి పోతుంది. అదే జరిగితే పక్కన ఉన్న నివాసితులు దుర్వాసన భరించాలి. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకో కుండా ఏకపక్షంగా సిమెంట్‌రోడ్డు నిర్మాణం చేపడుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



ఇళ్లను ఆనుకుని సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు

### డ్రెయినేజీల నిర్మాణాలు చేపడతాం

**ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి**

ఒకసారి పంచాయతీకి అప్పగించిన తరువాత ప్రైవేటు వ్యక్తులకు ఎటువంటి హక్కు ఉండదు. దామెర్ల వారి వీధిలో డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద 50శాతం, పంచాయతీ 50శాతం నిధులు తీర్మానం చేసి డ్రెయినేజీలు ఏర్పాటు చేసే విధంగా చూస్తాం. డ్రెయినేజీలు వద్దు అనే హక్కు ఎవరికి లేదు.

## రాజీవ్‌నగర్ జన్మభూమి రోడ్డుకు శంకుస్థాపన

### సీఆర్‌డీఏ నుంచి రూ. 70 లక్షలు విడుదల

**విజయవాడ రూరల్ :** విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం - అంబాపురం మధ్య నుంచి రాజీవ్‌నగర్ వరకు ఉన్న జన్మభూమి రోడ్డుకు మహర్దశ పట్టనుంది. సుమారు రెండున్నర కిలో మీటర్ల పొడవునా రూ. 70 లక్షలతో ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ చొరవ వల్ల సీఆర్‌డీఏ నుంచి ఈ నిధులు మంజూరయ్యాయి. చంద్రబాబు అమలు చేసిన జన్మభూమి పథకంలో రెండు దశాబ్దాల క్రితం ఈ రోడ్డును అభివృద్ధి చేశారు. ఆ తరువాత నుంచి రోడ్డు అభివృద్ధిని అధికారులు విస్మరించారు. స్థానికుల వినతి మేరకు ఎమ్మెల్యే వంశీ సీఆర్‌డీఏ నుంచి నిధులు మంజూరు చేయించారు. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల పి.నైనవరం, అంబాపురం, అప్పారావుపేట తదితర గ్రామాల ప్రజలు తక్కువ దూరంతోనే విజయవాడ నగరంలోకి వెళ్లేందుకు అవకాశం ఉంటుంది.

# గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

**కొండపల్లి పల్లె నిద్రలో ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి**

**కొండపల్లి(ఇబ్రహీంపట్నం):** గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. కొండపల్లిలో అధికారులు పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రేషన్ కార్డులు, పింఛను దారులు, డ్వాక్రా మహిళల లింకేజీ రుణాలు, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు సంబంధించిన వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహంలో ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు సరిగా లేవని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి



కుర్చీలు అందజేస్తున్న బూదేటి రామారావు

## కుర్చీల వితరణ

**మైలవరం:** మండల పరిధిలోని పొందుగల జడ్పీ హైస్కూల్‌కు కుర్చీలను బహూకరించారు. తెలుగు రైతుజిల్లా కార్యనిర్వహక కార్యదర్శి బూదేటి రామారావు పాఠశాల హెచ్ఎం భరత్‌కుమార్‌కు గురువారం కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బాలాజీ నాయక్, బాల, టీడీపీ గ్రామ కార్యదర్శి మట్టగుంట నాగరాజు, స్థానికులు పాల్గొన్నారు.



ఇసుక నింపిన డ్రమ్ములకు రేడియం స్టిక్కర్లు అంటించిన దృశ్యం

## ప్రమాదాల నివారణకు చర్యలు

**జి.కొండూరు:** జి.కొండూరు- చెవుటూరు బైపాస్ రోడ్డులో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై డి.రాజేష్ శుక్రవారం తెలిపారు. బైపాస్ రోడ్డులో వినపాక, ఆత్కూరు, చెవుటూరు గ్రామాల్లోకి వెళ్లాలంటే మూడు ప్రమాదకర కూడళ్లను వాహనచోదకులు దాటాల్సి ఉందన్నారు. ఆ మూడు చోట్ల సుమారు 60 ఇసుక డ్రమ్ములు ఏర్పాటు చేసి, వాటికి రేడియం స్టిక్కర్లు అంటించినట్లు చెప్పారు. ద్విచక్రవాహనం నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్టు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పాండురంగారావు, పీసీ సత్తార్ ఉన్నారు.

# ఎయిమ్స్‌కు.. ముందడుగు

- నిర్మాణ పనులకు టెండర్లు ఖరారు
- మరో పక్షం రోజుల్లో ప్రారంభం కానున్న పనులు
- రెండు ప్యాకేజీలుగా రూ.600 కోట్ల వ్యయం
- వెల్లడించిన మంత్రి కామినేని శ్రీనివాస్


ఎయిమ్స్ నిర్మాణ ఊహాచిత్రం

**మంగళగిరి:** ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులు మరో పక్షం రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రూ.600 కోట్లకు పైగా వ్యయంతో రెండు ప్యాకేజీలుగా ఎయిమ్స్ నిర్మాణ పనులకు టెండర్లను కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఖరారు చేసింది. రూ.300 కోట్ల వ్యయంతో ఓపీ విభాగంతోపాటు సిబ్బంది క్వార్టర్లు, మరో రూ.300 కోట్ల వ్యయంతో ఆసుపత్రి భవనాలు, వైద్య కళాశాల భవనాలను నిర్మించనున్నారు. ఈ రెండు కాంట్రాక్టులను రాష్ట్రానికే చెందిన సంస్థలే దక్కించుకున్నట్టు తెలిసింది. ఇప్పటికే రూ.8.5 కోట్ల వ్యయంతో ప్రతిపాదిత ఎయిమ్స్ స్థలం 192 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఈ పనులు చివరి దశలో వున్నాయి. ఎయిమ్స్ స్థాపన కోసం 2015 డిసెంబరు 19న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఇరవై మాసాల అనంతరం టెండర్ల ప్రక్రియను పూర్తిచేసుకుని నిర్మాణ పనులకు కేంద్ర మంత్రిత్వ శాఖ సిద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ శుక్రవారం తన మంగళగిరి పర్యటనలో ఎయిమ్స్ నిర్మాణ పనుల ప్రారంభాన్ని గురించి ప్రకటన చేశారు. ఒకేసారి అన్నీ కలిసొచ్చినట్టు అటవీ శాఖ భూములను సైతం డీరిజర్వు చేస్తూ కేంద్రం తాజాగా ఉత్తర్వులను వెలువరించడం విశేషం. ఇదే సందర్భంలో ఎయిమ్స్ టెండరు ప్రక్రియ కూడా యాదృచ్ఛికంగా పూర్తయింది.

67 సంవత్సరాల క్రితం ఆరోగ్య సేవల నిమిత్తం ఎంపిక చేయబడిన స్థలం నేడు అత్యున్నత వైద్య సేవా కేంద్రంగా పరిఢవిల్లనుంది. అప్పట్లో పాలకులు యాదృచ్ఛికంగానో... లేక దూరాలోచనతోనే ఆహ్లాదకరమైన సువిశాల వాతావరణంతో కూడిన బ్రహ్మాండమైన స్థలాన్ని ఎంపిక చేసి టీబీ శానిటోరియంను ఏర్పాటు చేశారు. 1985లో శానిటోరియం స్థానే దేశంలోనే తొలిసారిగా వైద్య కళాశాలలకు ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కానీ, చివరి క్షణంలో అది విజయవాడలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా తప్పిపోయింది. ఆ తరువాత ఈ స్థలంలో యూనివర్సిటీ జనరల్ ఆసుపత్రిని కొన్నాళ్లపాటు నిర్వహించినా... ఆనక 2005లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ప్రభుత్వం సీరియస్‌గా నిర్ణయించింది. అప్పట్లో అది కాస్తా... జిల్లాల ప్రాతిపదిక ప్రాంతీయ భేదం పొడసూపడంతో కార్యరూపం దాల్చలేదు. ఎన్‌డీఆర్ఎఫ్ బెటాలియన్, ఎన్ఐడీ వంటి సంస్థలను ఇదే స్థలంలో ఏర్పాటు చేసేందుకు భూకేటాయింపులు చేసి నిర్మాణాలు ప్రారంభించారు. అయినప్పటికీ ఈ స్థలానికి ఎయిమ్స్ రాసిపెట్టి ఉండటంతో ఆ కేటాయింపులు సైతం రద్దు చేయడం గమనార్హం. కానీ, చిట్టచివరకు ఏకంగా అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థకు నెలవుగా మారింది. అంటే... 67 ఏళ్ల నాటి స్థల ఎంపిక పరిణామం మంగళగిరిలో సుప్రసిద్ధ ఎయిమ్స్ ఆసుపత్రి ఏర్పాటుకు దారితీసింది.

రాష్ట్ర విభజన వరాలలో ఒకటిగా ప్రాప్తించిన ఎయిమ్స్‌కు 13 జిల్లాలలో ఇంతకంటే అనువైన పరిస్థితులతో కూడిన ప్రదేశం మరోటి లేదని... ఆ మాటకొస్తే యావత్ దేశంలో వున్న ఎయిమ్స్ ఆసుపత్రులలోకెల్లా మంగళగిరి ఎయిమ్సే అత్యుత్తమ ఎయిమ్స్‌గా అవతరిస్తుందని నాటి స్థల పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఏది ఏమైనా రూ.1680 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్ ఆసుపత్రితో మంగళగిరి రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. మంగళగిరికి ఓ వైపు రాజధాని నగరం ఆవిర్భవిస్తుండగా... మరోవైపు ఎయిమ్స్ ఆసుపత్రి... ఇంకోవైపు అయిదు వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కాబోతున్నాయి. దీంతో మంగళగిరికి మహావైభవం రానుంది.

## ప్రభుత్వాసుపత్రులను సంస్కరించాం

- మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్

**మంగళగిరి:** రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఈ మూడేళ్లలో పూర్తిగా సంస్కరించామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఐటీ పార్కులోని ఏపీ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆ సంస్థ డైరెక్టర్లుగా డాక్టర్ కేవీవీఏ నారాయణరావు (అనకాపల్లి), డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం (తిరుపతి) తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆసుపత్రుల అభివృద్ధిలో ఏపీఎంఎస్ఐడీసీ సైతం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఆసుపత్రుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో పారిశుధ్య నిర్వహణ చేపడుతున్నట్లు తెలిపారు. మొత్తంగా ఇప్పటివరకు 250 ఆసుపత్రుల దశను మార్చగలిగామన్నారు. ముఖ్యంగా కడప, నెల్లూరు, తిరుపతి ఆసుపత్రులను తీర్చిదిద్దామన్నారు. మందుల కొనుగోలులో కాంట్రాక్టర్లు ఎక్కడైనా కక్కుర్తి పడితే వారిని బ్లాక్‌లిస్టులో పెడతామన్నారు. ప్రస్తుతం ఏపీఎంఎస్ఐడీసీ రూ.400 కోట్ల వ్యయంతో ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, రూ.300 కోట్ల వ్యయంతో మందులను కొనుగోలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఏపీఎంఎస్ఐడీసి ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలను అందించాలని.. కొందరిని సొంత ఉద్యోగులుగా నియమించుకోవడంతో పాటు మరికొంత మందిని డిప్యూటేషన్, కాంట్రాక్టు పద్ధతిలోను తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ సీహెచ్‌వీ గోపినాథ్, కార్పొరేషన్ చైర్మన్ ఆర్ లక్ష్మీపతి, ఏపీ మెడికల్ బోర్డు చైర్మన్ రాజారావు, నూతన డైరెక్టర్లు డాక్టర్ నారాయణరావు, డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని

# పరిశ్రమలకు పెద్దపీట

- 'కృష్ణా'లో ఇండస్ట్రియల్ పార్కులకు 100 ఎకరాలు
- జీ కొండూరులో 43.50 ఎకరాలు
- గుడిమెట్లలో 50 ఎకరాలు
- ఏపీఐఐసీకి ఉచితంగా ప్రభుత్వం కేటాయింపు
- రూ.7 కోట్ల వ్యయంతో ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధి




(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

కృష్ణా జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కులకు రాష్ట్ర ప్రభుత్వం 100 ఎకరాలను కేటాయించింది. జీ కొండూరు, గుడిమెట్ల గ్రామాల్లో ఉన్న ఈ భూములను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ)కి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. జీవో 106ను అనుసరించి ఈ భూములను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏపీఐఐసీకి కేటాయించటం గమనార్హం. ఈ భూములను ఏపీఐఐసీ రూ.7 కోట్ల వ్యయంతో ఇండస్ట్రియల్ పార్కులుగా అభివృద్ధి చేస్తుంది. స్థానికంగా ఉన్న ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటం, స్థానికంగా అనేక మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగాలకు దిశానిర్దేశం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించింది. జిల్లాలోని 16 నియోజకవర్గాల్లో మొత్తం 16 ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం చర్యలు చేపట్టారు. ప్రతి నెలా పారిశ్రామికవేత్తలతోనూ, ఏపీఐఐసీ, ఇండస్ట్రీస్ శాఖలతో సమావేశమౌతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం భూ సేకరణ బాధ్యతను తీసుకున్నారు. ఈ క్రమంలో భాగంగా రెవెన్యూ సహకారాన్ని కలెక్టర్ తీసుకుని ప్రతి నియోజకవర్గంలో భూముల గుర్తింపు చేపడుతున్నారు. ముందుగా జిల్లాలో మైలవరం నియోజకవర్గానికి సంబంధించి జీ.కొండూరులోను, నందిగామ నియోజకవర్గానికి సంబంధించి చందర్లపాడు మండలం గుడిమెట్లలో ఇండస్ట్రియల్ పార్కుల కోసం భూములను గుర్తించి అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

మైలవరం నియోజకవర్గానికి సంబంధించి చూస్తే జీ కొండూరుకు కిలోమీటర్ దూరంలో రెవెన్యూ సర్వే నెంబర్ 47/ఏ బ్లాక్‌లో 73.51 ఎకరాల భూములను కలెక్టర్, ప్రభుత్వానికి పంపించారు. ఈ భూముల్లో 8.22 ఎకరాలు ఆక్రమణల్లో ఉన్నాయి. 4.98 ఎకరాలు అసైన్‌మెంట్స్‌గా ఉన్నాయి. 3.47 ఎకరాల్లో రోడ్లు ఉన్నాయి. 12.50 ఎకరాలను క్వారీలకు లీజులు ఇచ్చారు. ఇవన్నీ పోను 43.50 ఎకరాల భూముల లభ్యత ఉంది. ఈ భూములకు సంబంధించి స్థానికుల అభ్యంతరాలను స్వీకరించటానికి ప్రజాభిప్రాయసేకరణ కోరారు. ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపోవటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ భూములను జీవో నెంబర్ 106 ప్రకారం ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఐఐసీ ఈ భూములలో ఎకరానికి రూ. 8.88 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతుంది. మొత్తం 43.50 ఎకరాల్లో రూ. 3.84 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేపడుతుంది.

నందిగామ నియోజకవర్గానికి సంబంధించి చూస్తే చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో రెవెన్యూ సర్వే నెంబర్ 280/1 , 350/1 లలో ఉన్న భూములలో 50 ఎకరాలను కేటాయించవలసిందిగా కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ భూములకు సంబంధించి ప్రభుత్వం పరిశీలన జరిపింది. రెవెన్యూ సర్వే నెంబర్ 280/1 లో 51.05 ఎకరాలు, రెవెన్యూ సర్వే నెంబర్ 350/1 లో 93.40 ఎకరాలను గుర్తించారు. వీటికి సంబంధించి అభ్యంతరం లేనివి, హైటెన్షన్ లేని భూములను గుర్తించారు. రెండు సర్వే నెంబర్లలో చెరో పాతిక ఎకరాల చొప్పున మొత్తం 50 ఎకరాల భూములను ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ భూముల్లో ఏపీఐఐసీ ఎకరానికి రూ.6.60 లక్షల చొప్పున మొత్తంగా 50 ఎకరాలకు రూ.3.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేపట్టనుంది. ఓవరాల్‌గా చూస్తే అటు మైలవరం, ఇటు నందిగామ నియోజకవర్గాల ఇండస్ట్రియల్ కారిడార్లకు సంబంధించి రూ.7.1 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను ఏపీఐఐసీ చేపట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించటంతో ఏపీఐఐసీ తక్షణం రంగంలోకి దిగనుంది.

# వైద్యుడు నిత్య విద్యార్థి

- అప్పుడే వైద్య రంగంలో రాణింపు
- ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడి
- ప్రారంభమైన ఎసీకాన్ రాష్ట్ర సదస్సు
- ఆసక్తికరంగా సాగిన సైంటిఫిక్ సెషన్

**గుంటూరు (మెడికల్):** వైద్య రంగంలో రాణించాలంటే డాక్టర్ నిత్య విద్యార్థిగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఉద్బోధించారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో 'అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా' (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ 40వ వార్షిక సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కామినేని సదస్సును ప్రారంభించి సావనీర్‌ను ఆవిష్కరించారు. శస్త్రచికిత్సల్లో నూతన సాంకేతిక పద్ధతులను వైద్యులు అధ్యయనం చేయాలని సూచించారు. ప్రభుత్వం మూడేళ్లుగా తీసుకున్న చర్యలతో ప్రభుత్వాస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని, నెలకు 48 లక్షల 50 వేల మంది ఓపీ రోగులు వస్తున్నట్లు చెప్పారు. శాస్త్రీయ పారిశుధ్య విధానం అమలు, భద్రత సిబ్బంది పెంపు వంటి చర్యలతో ఆసుపత్రుల్లో చక్కటి వాతావరణం నెలకొన్నట్లు తెలిపారు. త్వరలో ప్రభుత్వాస్పత్రుల్లో 'రోగే ముందు' (పేషెంట్ ఫస్ట్) అనే సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్య విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు అన్ని వైద్య కళాశాల్లో స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 7600 మంది వైద్య విద్యార్థులకు ఫుల్లీ లోడెడ్ ట్యాబ్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు.

### అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ...

వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎన్.సుబ్బారావు మాట్లాడుతూ బోధన ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రెండు రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. మరో డీఎంఈ(అకడమిక్) డాక్టర్ బాబ్జీ మాట్లాడుతూ ఏపీలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో జనరల్ సర్జరీ విభాగాలకు సర్జికల్ అల్ట్రాసౌండ్ మెషిన్లను అందజేసినట్లు తెలిపారు. వీటితో సర్జికల్ ఇండికేషన్ సరిగా గుర్తించవచ్చన్నారు. జనరల్ సర్జన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.భాస్కరరావు ప్రసంగిస్తూ అమరావతి రాజధానిగా మారిన తర్వాత గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో రకాల అవయవ మార్పిడి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సుబ్బారావు, సెక్రటరీ డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ యలమంచిలి రాజారావు, సీనియర్ సర్జన్ డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు, జనరల్ సర్జన్ల సంఘం ప్రతినిధులు అత్తోట సతీష్ బాబు, త్రిమూర్తిరావు, టీవీ నారాయణరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు మెడికల్ కౌన్సిల్ ఆరు సీఎంఇ క్రెడిట్ అవర్స్ కేటాయించింది. ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎథిక్స్ కమిటీ ప్రతినిధి డాక్టర్ పట్టాభిరామయ్య పరిశీలకులుగా హాజరయ్యారు. సదస్సు పురస్కరించుకొని పలు మెడికల్ కంపెనీలు తమ ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేశాయి. వీటిని వైద్యులు ఆసక్తిగా తిలకించారు. జింకానా ప్రధాన ఆడిటోరియంతో పాటు పలు సెమినార్ హాళ్లల్లో సైంటిఫిక్ సెషన్ నిర్వహించారు. పీజీ విద్యార్థులకు పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు జరిగాయి.



మంత్రి కామినేనికి జ్ఞాపికను అందిస్తున్న మద్దినేని గోపాలకృష్ణ, భాస్కరరావు

### ఆసక్తికరంగా సైంటిఫిక్ సెషన్

సాధారణ హెర్నియా ఆపరేషన్లకంటే లేప్రోస్కోపీ పద్ధతిలో చేసే హెర్నియా శస్త్రచికిత్సలు ఉత్తమం అని సిగ్మా హాస్పిటల్ (మైసూరు)కు చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ జీ సిద్దేష్ తెలిపారు. హెర్నియాల్లో ఇంగ్వైనల్ హెర్నియా73 శాతం, ఫిమరల్ హెర్నియా 17 శాతం, ఆంబ్లికల్ హెర్నియా 8.5 శాతం, ఇతర హెర్నియాలు 1.5 శాతం ఉంటాయని ఆయన వివరించారు. ఎక్కువ బరువులు ఎత్తడం, ఎక్కువ కాలంగా దగ్గుతో బాధపడటం, స్థూలకాయం, మలబద్ధకం, ధూమపానం, కడుపులో నీరు చేరడం, వృద్ధాప్యం, మేజర్ ఆపరేషన్లు జరగడం వంటి పలు కారణాలతో హెర్నియా ఏర్పడుతుందని ఆయన తెలిపారు. సాధారణంగా పాలీ ప్రొపిలిన్‌తో చేసిన మెష్ వేసి హెర్నియా రిపేర్ శస్త్రచికిత్సలు చేస్తారని ఆయన చెప్పారు. నేడు వైద్యుల్లో చాల మంది బెసిని రిపేర్ పద్ధతిని అనుసరించడం లేదన్నారు.

### గ్రామాల్లో జనరల్ సర్జన్లకు విలువ..

సూపర్ స్పెషాలిటీ సర్జన్ల రాకతో జనరల్ సర్జన్లకు విలువ తగ్గిందని, అయితే నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఆ విలువ ఉందని డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. సైంటిఫిక్ సెషన్‌లో థైరాయిడ్ జబ్బులపై ఆయన ప్రసంగించారు. శస్త్రచికిత్స అనేది ఒక కళ అని ఆయన పేర్కొన్నారు. కేవలం ఐదారు రకాల ఆపరేషన్లకే సర్జన్లు పరిమితం అవుతున్నారని ఆయన వివరించారు. రోగులకు రానురాను వైద్యులపై నమ్మకం తగ్గిపోతోందని డాక్టర్ సత్యనారాయణ మూర్తి ఆవేదన వ్యక్తంచేశారు. విజయనగరానికి చెందిన ఎండోస్కోపీ సర్జన్ డాక్టర్ కొడాలి తిరుమల ప్రసాదరావు థైరాయిడ్ శస్త్రచికిత్సల గురించి వివరించారు. మగవారితో పోలిస్తే మహిళల్లోనే థైరాయిడ్ సమస్యలు అధికమని ఆయన చెప్పారు.

# అటవీ భూములపై అనిశ్చితి

- కృష్ణా డీ నోటిఫై అటవీ భూములు అబేయన్స్‌లో ...
- ఇక్కడ ప్రతిపాదించిన అటవీ భూములు 5900 హెక్టార్లు
- ఇప్పుడు అంత అవసరం లేదన్న భావనలో కేంద్రం
- రాజధాని గ్రామాల్లోని భూముల వరకే అనుమతి

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ):** నవ్యాంధ్ర ప్రదేశ్ అమరావతి రాజధాని అవసరాల కోసం కృష్ణా జిల్లాలో ప్రతిపాదించిన 5900 హెక్టార్ల డీ నోటిఫై ప్రతిపాదిత అటవీ భూములను కేంద్ర ప్రభుత్వం అబేయన్సులో పెట్టింది. రాజధాని గ్రామాల్లోని భూములను మాత్రమే డీ నోటిఫై చేసిన కేంద్రం కృష్ణా జిల్లాలోని ప్రతిపాదిత అటవీ భూములపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కృష్ణాజిల్లాలో ప్రతిపాదించిన అటవీ భూముల డీ నోటిఫై అంత అవసరం లేదన్న భావనలో కేంద్ర ప్రభుత్వం ఉందని, అందుకే అబేయన్సులో పెట్టిందన్నది సమాచారం. జిల్లా నుంచి ప్రతిపాదించిన అటవీ భూములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనాసక్తి చూపినా.. ఈ భూములు అవసరం లేదని మాత్రం అధికారికంగా చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం దీనికి సంబంధించి ఒక స్పష్టత ఇచ్చి ఉంటే.. అటవీ శాఖ వన, జల సంరక్షణా చర్యలను ఆయా అటవీ ప్రాంతాలలో చేపట్టడానికి అవకాశం ఉంటుంది. కేంద్రం స్పష్టంగా తన వైఖరి చెప్పనందున ఈ భూములలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలా? వద్దా? అన్న మీమాంసలోనే అటవీ శాఖ కొట్టుమిట్టాడుతోంది.

రాజధాని అభివృద్ధి, అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో ఉన్న రాజధాని ప్రాంతంలోని 12 వేల హెక్టార్లకు పైగా అటవీ భూములను డీ నోటిఫై చేయటానికి కేంద్రానికి ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ప్రతిపాదించిన భూములలో గుంటూరు జిల్లా పరిధిలోని రాజధాని ప్రాంతానికి చెందిన వెంకటాయపాలెంలో 1835 ఎకరాలు, తాడేపల్లిలో 251.77 ఎకరాల మళ్లింపుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే కృష్ణాజిల్లా పరిధిలోని రాజధాని ప్రాంతంలోని అటవీ భూముల మళ్లింపుకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కృష్ణాజిల్లాలో విజయవాడ అటవీ డివిజన్ పరిధిలో మైలవరం నియోజకవర్గంలోని కొండపల్లి రిజర్వు ఫారెస్ట్‌తో పాటు నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం గుడిమెట్ల, గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి, బాపులపాడు మండలంలోని మెట్లపల్లి అటవీ భూములను డీ నోటిఫైకి ప్రతిపాదించారు. మైలవరం అటవీ డివిజన్ పరిధిలో.. బంగాలపల్లి, దాసుళ్ళపాలెం, చంద్రగూడెం, వెల్వడం, తోలుకోడు, టీ గన్నవరం అటవీ భూములను ప్రతిపాదించటం జరిగింది. నూజివీడు అటవీ డివిజన్ పరిధిలో వట్టిగూడుపాడు, కాట్రేనిపాడు, అన్నవరంలలోని అటవీ భూములను కూడా డీ నోటిఫైకి ప్రతిపాదించటం జరిగింది. ఈ ప్రతిపాదిత అటవీ భూములను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవటం వల్ల రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ నిరుత్సాహం చెందుతోంది. ఈ భూములపై అటో, ఇటో నిర్ణయం తీసుకోకుండా అబేయన్సులో పెట్టడంతో వాటిలో తాము కార్యక్రమాలు అమలు చేయాలో, వద్దో తేల్చుకోలేకపోతున్నామని అటవీ శాఖాధికారులు ఉన్నారు. గుంటూరు జిల్లా రాజధాని ప్రాంతానికి చెందిన వెంకటాయపాలెం, తాడేపల్లి అటవీ భూములకు సంబంధించి కూడా ఇంకా పూర్తి స్థాయి మళ్ళింపు అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదని తెలుస్తోంది. టైర్ - 1 అనుమతులు మాత్రమే ఇచ్చింది. టైర్ - 2 అనుమతి వస్తేనే పూర్తి స్థాయిలో అనుమతులు వచ్చినట్టుగా భావించాల్సి ఉంటుంది. టైర్ - 1 అనుమతులు ఇచ్చిన తర్వాత రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ, ప్రభుత్వంతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వ షరతులకు సంబంధించి పూర్తిచేయాల్సిన వ్యవహారాలు ఉన్నాయి. వీటిలో ప్రతిగా ఇస్తున్న భూములను అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయటానికే ఇస్తున్నట్టు లిఖితపూర్వకంగా ఇవ్వాలి. తీసుకుంటున్న భూములకు సంబంధించి ఏం చేస్తున్నారో తప్పనిసరిగా తెలపాల్సి ఉంటుంది.

# అంగన్‌వాడీల్లో 'శిశు ఆధార్'

- సెప్టెంబర్ 30 వరకు గడువు
- మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్

**ఆంధ్రజ్యోతి, గుంటూరు:** ఐదేళ్ల లోపు పిల్లలకు వెంటనే ఆధార్ కార్డులు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండే కార్డులు పంపిణీ ప్రక్రియను కామన్ సర్వీస్ సెంటర్స్ (సీఎస్‌సీ) లకు అప్పగించామన్నారు. జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో శుక్రవారం 13 జిల్లాలోని కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్ వాడీ కేంద్రాల్లో ఉండే పిల్లలకు ఆధార్ కార్డు ప్రక్రియకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. శిశు ఆధార్ ప్రాజెక్టుగా దీనిని గుర్తించామన్నారు. సెప్టెంబర్ 30లోపు రాష్ట్రంలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ కార్డులు తీసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సీఎస్‌సీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రాజ్‌కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. వీరిలో ఇప్పటివరకు సుమారు 17 లక్షల మందికి ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి అయిందన్నారు. ఆధార్ రిసోర్స్ పర్సన్ గిరిధర్, సీఎస్‌సి స్టేట్ ప్రెసిడెంట్ వై.రవికుమార్, జిల్లా కో ఆర్డినేటర్ శివకుమార్ మాట్లాడుతూ దశల వారిగా అన్ని కేంద్రాల్లో ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ కార్డుల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషనర్ అరుణ్‌కుమార్ శిశు ఆధార్ ప్రాజెక్టు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న కమిషనర్ అరుణ్ కుమార్

# వినోదాల హరివిల్లుగా శాఖమూరు ఉద్యానవనం

## నిపుణులతో ఏడీసీ వర్క్‌షాప్


సమావేశంలో లక్ష్మీ పార్థసారధి, వివిధ సంస్థల ప్రతినిధులు

**ఆంధ్రజ్యోతి, అమరావతి:** రాజధానిలో రూపుదిద్దుకునే పలు ఆకర్షణల్లో ప్రధానమైనదిగా శాఖమూరు ఉద్యానవనాన్ని తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశాలను నెరవేర్చే క్రమంలో అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ప్రత్యేక వర్క్‌షాపును నిర్వహించింది. విజయవాడలోని తన ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నాడది జరిపిన ఈ కార్యశాలలో శాఖమూరు పార్కును అన్ని వయస్సుల వారినీ అలరించే అత్యుత్తమ అమ్యూజ్‌మెంట్‌గా తీర్చిదిద్దడమెలాగన్న దానిపై దేశ విదేశాల్లో పనిచేసిన అనుభవమున్న నిపుణులు హాజరయ్యారు. స్నో వరల్డ్, హెచ్‌యుఎస్ఎస్ పార్క్ అట్రాక్షన్, క్లాసిక్ ఫౌంటెన్స్, వైట్ వాటర్ తదితర సంస్థలకు చెందినవారు వీరిలో ఉన్నారు. శాఖమూరు ఉద్యానవనాన్ని పచ్చదనంతో శోభాయమానంగా చేయడంతోపాటు అందులో పర్యాటకులను ఆకట్టుకునేలా రిసార్ట్స్, ఫారెస్ట్ కాటేజీలు, ఫౌంటెన్లు, లేక్‌వ్యూ విల్లాలు, వాటర్‌ఫ్రంట్ విల్లాలు, లాన్లు, క్రాఫ్ట్ బజార్లు ఏర్పాటు చేయాలని ఏడీసీ భావిస్తోంది. వివిధ సంస్థల ప్రతినిధులు గతంలో తాము చేపట్టిన ఇలాంటి ప్రాజెక్టుల గురించి, ఆ సమయంలో తమ అనుభవాల గురించి వివరించారు. ఇలాంటి భారీ ఉద్యానవనాల నిర్వహణలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను కూడా తెలిపారు. ఈ వర్క్‌షాపులో ఏడీసీ గ్రీన్ కన్సల్టెంట్ అయిన హెచ్‌సీసీ డైరెక్టర్ (స్ట్రాటజీ) కునాల్ పటేల్ ఆధ్వర్యంలోని నిపుణులు, ఏడీసీ అర్బన్ గ్రీనరీ- అటవీ విభా గాధిపతి బి.మురళీకృష్ణ; అర్బన్ ప్లానింగ్ విభాగాధిపతి పి.సురేష్‌బాబు, అటవీ విభాగం ఉప కన్సర్వేటర్ వై.రమేష్, ఎఫ్ఆర్ఒ ఎం.ఓబుల్‌రెడ్డి, గ్రీనరీ విభాగాధికారులు పాల్గొన్నారు.

## వనితా ఫ్యామిలీ క్యాట్‌కార్డు పక్షోత్సవాలు

● ఆర్టీసీలో ఈనెల 31 వరకు ● కార్డు ఖరీదు రూ.200 ● కుటుంబ సభ్యులు ఒకొక్కరూ రూ.20 చెల్లిస్తే వారికి కూడా ● పీఎన్‌బీఎస్‌లో ప్రత్యేక కౌంటర్

ఆంధ్రజ్యోతి, విజయవాడ : వనితా ఫ్యామిలీ క్యాట్‌కార్డు ప్రచార పక్షోత్సవాలను ఏపీఎస్ఆర్టీసీ కృష్ణా రీజియన్ ప్రారంభించింది. జిల్లాలో ఈనెల 15 నుంచి 31వ తేదీ వరకు జరుగుతాయి. పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ (పీఎన్‌బీఎస్)లో ప్రయాణికుల్లో విస్తృత ప్రచారం కల్పించడం కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. పక్షోత్సవాలు ముగిసే వరకు ఈ కౌంటర్ అందుబాటులో ఉంటుందని పీఎన్‌బీఎస్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (డీసీటీఎం) కె.నాగేంద్రబాబు పేర్కొన్నారు. రూ.200లు చెల్లించి ఈ కార్డు తీసుకున్న వారు ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో టికెట్ ధరలో 10శాతం రాయితీ పొందవచ్చునన్నారు. కుటుంబ సభ్యులు ఒక్కొక్కరు రూ.20లు అదనంగా చెల్లిస్తే అందరికీ ఫ్యామిలీ క్యాట్ కార్డులను ఇస్తామని తెలిపారు. ఈ కార్డులు తీసుకున్న ప్రయాణికులకు బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు.


పీఎన్‌బీఎస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్

## జేసీ వద్దకు విస్తరణ బాధితులు

● నేడు తుది నిర్ణయం

పెనమలూరు : బందరురోడ్డు విస్తరణలో భాగంగా పెనమలూరు మండలం పోరంకి గ్రామానికి చెందిన కొందరు విస్తరణ బాధితులు తమకు నష్టపరిహారం పెంచమంటూ బందరులోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం నాటి వాయిదాకు హాజరు కానున్నారు. గ్రామానికి చెందిన 283మంది విస్తరణ బాధితుల్లో 200కు పైగా నష్టపరిహారం చెక్కులు పొందారు. చదరపుమీటరు రూ.40 వేలు చొప్పున ఇచ్చిన నష్టపరిహారం చాలదని మరింత పెంచాలంటూ కొత్తగా నిర్ణయించిన ధర తమకు వర్తించేటట్లు చేయాలని జేసీకి వినతిపత్రం సమర్పించారు. ఈనెల నాలుగో తేదీన బాధితులు హాజరు కాగా 19వ తేదీకి రెండో వాయిదా వేశారు. పోరంకికి చెందిన 20మంది బాధితులు నష్ట పరిహారం కోసం వెళ్లారు. దీనిపై బందరులోని జేసీ కార్యాలయం లో శనివారం జరిగే సమావేశంలో ఆయన తుదినిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. రెండో నోటిఫికేషన్ కింద 39 మంది బాధితులుండగా వారు స్వచ్ఛందంగా భవనాలను తొలగించేందుకు సిద్ధంగా ఉన్నారు. వారికి నష్టపరిహారం చెక్కులు అందించేందుకు అధికారులు కూడా సిద్ధంగా వున్నారు. వారి బ్యాంక్ అకౌంట్, పాన్ నెంబర్లు ఇవ్వవలసి వుంది.


సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జేడీ నరసింహారావు

## ఈపోస్‌తోనే ఎరువులు విక్రయించాలి

● వ్యవసాయ శాఖ జేడీ నరసింహారావు

గన్నవరం : ఈపోస్ విధానంతోనే రైతులకు ఆధార్‌కార్డు ద్వారా ఎరువులు విక్రయించాలని, లేకుంటే ఆ షాపు లైసెన్స్ రద్దు చేస్తామని వ్యవసాయ శాఖ జేడీ నరసింహారావు హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గన్నవరం, ఉంగుటూరు, ఉయ్యూరు, పమిడిముక్కల మండలాల్లోని ఎరువుల షాపు డీలర్లతో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయా షాపుల వద్ద లైసెన్స్, ధరల పట్టిక వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. జీఎస్టీ తరువాత ధరల పట్టిక వచ్చిందని వాటిని పంచాయతీ కార్యాలయాల వద్ద పెట్టాలని సూచించారు. ఏ రోజుకు ఆరోజు స్టాక్ బోర్డులో ఎరువుల వివరాలు తెలపాలన్నారు. డీలర్లు నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనధికార అమ్మకాలు చేయవద్దని, రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించాలన్నారు.



దర్శకుడు బోయపాటికి జ్ఞాపిక అందజేసి సత్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, సాగరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సాయిశ్రీనివాస్, జగపతిబాబు, మండలి దంపతులు

# సుందర దృశ్యంగా సంగమ క్షేత్రం

● జయజానకి నాయక చిత్ర విజయోత్సవ వేడుక
● ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

కోడూరు : ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న కృష్ణా సాగర సంగమ వైశిష్ట్యాన్ని యావత్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు కనువిందు చేసిన సినీ దర్శకుడు బోయపాటి శ్రీను అని ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని హంసలదీవి సమీపంలో కృష్ణా సాగర సంగమ ప్రదేశం వద్ద జయజానకి నాయక చిత్ర విజయోత్సవ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కృష్ణాపుష్కరాలను పురస్కరించుకుని ఇదేరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాంతంలో ప్రసంగిస్తూ సాగర తీరాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతానని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన కలను బోయపాటి తన సినిమా ద్వారా తెలుగు ప్రజలకు తెలియజేయడంతో ఈ ప్రదేశం మరింత ప్రాచుర్యం పొందిందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఎంతో వ్యయప్రయాసాల కోర్చి నిర్మాత చేసిన సాహసానికి దర్శకుడు ఇచ్చిన సహకారంతో నటీనటులు తమ పాత్రలలో అద్భుతంగా నటించి అటు సినిమాకు విజయాన్ని చేకూర్చి, ఇటు దివిసీమ ప్రఖ్యాతులు మరింతగా పెంచారన్నారు.

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఇంత అద్భుతమైన దివిసీమ హంసలదీవి సాగర సంగమం వద్ద వేడుక జరగడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ ప్రదేశాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలు ఇంగ్లీష్, తెలుగు భాషలలో ఆయన నోటి వెంట భావకవిత్వం వెలువడటంతో సినీ ప్రముఖులతోపాటు హాజరైన వారు ముక్కున వేలేసుకున్నారు. దేవతలు, కృష్ణానది, విరోచిత పోరాటాలు, తద్వారా భగవంతుని ఆశీస్సులు తదితర విషయాలను కలెక్టర్ కులంకషంగా వివరించారు. జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మాట్లాడుతూ జయ జానకినాయక సినిమా విజయోత్సవ వేడుక ఇంత భారీగా జరగడం ఎంతో హర్షణీయమన్నారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ కృష్ణాసాగర సంగమం వద్ద గత ఏప్రిల్‌లో సినిమా చిత్రీకరించామన్నారు. ఈ ప్రదేశ వైశిష్ట్యాన్ని జయజానకి సినిమా ద్వారా ప్రజలకు తెలియజేయడం తన పూర్వజన్మ సుకృతమన్నారు.


ప్రేక్షకులకు అభివాదం చేస్తున్న ప్రజ్ఞజైశ్వాల్


చిత్రయూనిట్‌కు అభిమానుల పూలవర్షం

సినీ నటుడు జగపతిబాబు మాట్లాడుతూ సినిమా విజయోత్సవానికి సాయిశ్రీనివాస్ అభిమానులు, తన అభిమానులు భారీ సంఖ్యలో విచ్చేసి వేడుకను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. సినీనటుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సాగర సంగమం వద్ద విజయోత్సవ వేడుక జరగడం ఆనందదాయకమని, ప్రస్తుతం సినిమా విజయపథంలో కొనసాగడానికి ఈ ప్రదేశంలోని విశిష్టతే కారణమన్నారు.

తొలుత హంసలదీవిలో వెలుగొందుతున్న రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వారిని సత్కరించి స్వామి జ్ఞాపికలను అందించారు.

ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ దంపతులు సినీ యూనిట్ సభ్యులను, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠిలను పూలమాలలతో సత్కరించారు. తొలుత దర్శకుడు, నిర్మాత, సినీ నటుడు, బుద్ధప్రసాద్ దంపతులు సాగరునికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు.

వేడుకకు ప్రజ్ఞ జైస్వాల్, వాణీ విశ్వనాథ్, శరత్ కుమార్, నందు, జొన్నలగడ్డ రామలింగేశ్వరరావు, ఆర్డీవో పి.సాయిబాబు, డీఎల్‌పీవో జె.సత్యనారాయణ, తహసీల్దార్ కె.ఎ.నారాయణరెడ్డి, ఎండీవో బి.వెంకటేశ్వరరెడ్డి, గ్రామీణ యువజన వికాస సేవా సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్, అవనిగడ్డ, కోడూరు ఎంపీపీలు బి.కనకదుర్గ, మాచర్ల భీమయ్య, అవనిగడ్డ జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు దాసరి విమల, కొక్కిలిగడ్డ సముద్రాలు, కోట పద్మావతి వరప్రసాద్, బడే వీరబాబు, పెద్ది భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శులు యలవర్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక సంస్కరణలు తగదు

● కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల ధర్నా

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణను ప్రభుత్వం వెంటనే విరమించాలని, కార్పొరేట్ మొండి బకాయిలు ఉపసంహరించడం తగదని, పెంచిన బ్యాంక్ చార్జీలను తగ్గించాలని కోరుతూ శుక్రవారం కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆవరణలో ఉద్యోగులు ధర్నా చేశారు. ఉద్యోగ సంఘాల నేతలు వై.శ్రీనివాసరావు, అజయ్‌కుమార్, వి.ఆర్.కె.మోహన్, శ్యాం బాబు, రాధాకృష్ణ, రంగారావు, ఎన్.రంగబాబు, వై.ఎస్.ఆర్.కె.ప్రసాద్ ప్రసంగిస్తూ ప్రభుత్వం బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని, బ్యాంకింగ్ సంస్కరణలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయని ఆరోపించారు. మొండి బకాయిలు రద్దు చేస్తున్నారని, అదే సమయంలో మధ్య తరగతికి చెందిన వారి బ్యాంకు ఖాతాల్లో నగదు నిల్వలపై ఆంక్షలు పెడుతున్నారన్నారు. బ్యాంకింగ్ చార్జీలు కూడా విపరీతంగా పెంచారని, వాటిని వెంటనే తగ్గించాలన్నారు. మొండి బకాయిల వసూలుకు పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫారసులు అమలు చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగ సమస్యల పరిష్కారానికి ఈనెల 22న అఖిల భారత స్థాయిలో సమ్మె పాటిస్తున్నాయని, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆవరణలో ధర్నా నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

# రాజధాని ప్రాజెక్టులకు తోడ్పడండి

- ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌ను కోరిన శ్రీధర్
- ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యంతో భూసమీకరణ చారిత్రాత్మకం: ప్రవీణ్ ప్రకాష్




ప్రవీణ్‌ప్రకాష్‌తో సమావేశమైన సీఆర్డీయే కమిషనర్ శ్రీధర్, అధికారులు, రాజధాని నగర నిర్మాణ నమూనాలను పరిశీలిస్తున్న ప్రవీణ్ ప్రకాష్, చిత్రంలో జేసీ కృతిక శుక్లా

**ఆంధ్రజ్యోతి, అమరావతి:** రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 94, సబ్ సెక్షన్ 3 ప్రకారం రాజధానిలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు కేంద్రం ఆర్థిక సహకారం అందించాల్సి ఉందని, వివిధ శాఖలు, సంస్థలతో సంప్రదింపులు జరిపి, నిధుల సత్వర విడుదలకు కృషి చేయాలని న్యూఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్‌కు సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. 2015- 16 నుంచి 2019-20 వరకు విదేశీ సహకారంతో చేపట్టే ప్రాజెక్టులకు ప్రత్యేక సహాయం అందించాలన్న కేంద్ర క్యాబినెట్ నిర్ణయం మేరకు రాజధాని ప్రాంత ప్రాజెక్టులకు చెల్లింపుల విషయమై కూడా కేంద్ర సంస్థలతో చర్చించాలని కోరారు. ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన రాజధాని నగర నిర్మాణ ప్రగతిపై విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో డాక్టర్ శ్రీధర్, ప్రత్యేక కమిషనర్ వి.రామ మనోహరరావు, ఇతర అధికారులతో శుక్రవారం సమావేశమయ్యారు. రాజధాని నిర్మాణంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయంపై ప్రవీణ్ ప్రకాష్ వివరాలు తెలుసుకున్నారు. రాజధానిలో భూములు కేటాయించిన కేంద్ర ప్రభుత్వ సంస్థల వివరాలనూ అడిగారు. వేలాదిమంది రైతుల స్వచ్ఛంద భాగస్వామ్యంతో అమరావతికి వేలాది ఎకరాలను పూలింగ్ ద్వారా సేకరించడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్ట్ 5వ దశలో మంజూరైన విజయవాడ బైపాస్ రోడ్డును ప్రస్తుత రాజధాని అవసరాలకు అనుగుణంగా నిర్మింపజేయాలని కోరారు. స్మార్ట్ సిటీ ప్రతిపాదనల్లో భాగంగా కేంద్రం అమరావతికి విడుదల చేయాల్సిన రూ.500 కోట్లను త్వరితంగా విడుదల చేసేలా చూడాలన్నారు. మరో రూ.874 కోట్ల మేర కేంద్ర ప్రభుత్వ పథకాలు, రుణాల ద్వారా అందించేందుకు కృషి చేయాలని కోరారు. అమరావతి నిర్మాణంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సీఆర్డీయే 45 శాతం మేర అధిగమించిందన్నారు. ప్రధానంగా భూ సమీకరణ, మాస్టర్ ప్లాన్ల తయారీ విషయంలో గణనీయమైన అభివృద్ధిని సాధించినట్లు చెప్పారు. భూములిచ్చిన రైతులకు కేటాయించిన 73,732 రిటర్న్ ప్లాట్లను 13 జోన్లుగా విభజించి, అభివృద్ధి పరుస్తున్నామని, ఇప్పటికి 40 శాతం ప్లాట్లకు పెగ్‌మార్కింగ్ పూర్తయిందని, ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక సచివాలయంగా వినియోగిస్తున్న 6 బ్లాకుల వెలగపూడి ప్రభుత్వ భవనాల సముదాయాన్ని జీ ప్లస్ 7 అంతస్థులు నిర్మించేలా పునాదులు వేశామన్నారు. పరిపాలనా నగరంలో శాశ్వత ప్రభుత్వ భవనాల సముదాయం సిద్ధమవగానే వెలగపూడి సముదాయాన్ని ఐటీ సంస్థలకు కేటాయిస్తామన్నారు. ఐకానిక్ భవంతులైన అసెంబ్లీ, హైకోర్టులకు రానున్న 15 రోజుల్లో టెండర్లు పిలుస్తామని తెలిపారు. వీటిల్లో అసెంబ్లీ 35 ఎకరాల్లో 3.50 లక్షల చదరపుటడుగుల్లో నిర్మితమవుతుందన్నారు. వీటి పనులను ఈ ఏడాది అక్టోబరులో ప్రారంభించి, వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా పూర్తి చేస్తామన్నారు. సచివాలయం, ఇతర ప్రభుత్వ భవనాలను 55 ఎకరాల్లో, సిటీ స్క్వేర్‌ను 7 ఎకరాల్లో నిర్మిస్తామని చెప్పారు. మొత్తం 1700 కి.మీ పొడవైన రోడ్లను వేస్తామన్నారు. పరిపాలనా నగరంలోని భవనాలు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు సుమారు రూ.30,000 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు తెలిపారు.

### రాజధాని సందర్శన..

అమరావతి రాజధాని నగరాన్ని ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ సందర్శించారు. శుక్రవారం రాజధానికి వచ్చిన ఆయన జేసీ కృతిక శుక్ల, సీఆర్‌డీఏ అధికారులతో కలిసి వివిధ ప్రాంతాలను పరిశీలించారు. తొలుత మంగళగిరిలో ఎయిమ్స్‌కు కేటాయించిన స్థలాన్ని చూశారు. ఆ తర్వాత రాష్ట్ర పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనాన్ని పరిశీలించారు. నీరుకొండలో నిర్మాణంలో ఉన్న ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం, ఐనవోలులో నిర్మాణం జరుగుతున్న విట్, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ డిజైన్ సంస్థకు కేటాయించిన భూములను సందర్శించారు. రాష్ట్రానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించే విషయమై ప్రవీణ్‌ప్రకాష్ రాజధానిలో పర్యటించారని సీఆర్‌డీఏ వర్గాలు తెలిపాయి. త్వరలోనే ఆయన కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తారని వెల్లడించాయి. ప్రవీణ్ ప్రకాష్ గతంలో గుంటూరు, విజయవాడ నగరపాలక సంస్థలకు మునిసిపల్ కమిషనర్‌గా సేవలందించారు.

# మెడికల్ హబ్‌గా మంగళగిరి

- మంత్రి కామినేని శ్రీనివాస్
- మణిపాల్‌లో ఎమర్జెన్సీ డే కేర్ యూనిట్ ప్రారంభం
- హాజరైన శాసనసభాపతి డాక్టర్ కోడెల



ఎమర్జెన్సీ అండ్ డే కేర్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కామినేని, స్పీకర్ కోడెల

**తాడేపల్లి టౌన్:** రానున్న రోజుల్లో మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాలు మెడికల్ హబ్‌గా మారనున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లి మణిపాల్ వైద్యశాలలో శుక్రవారం ఎమర్జెన్సీ అండ్ డే కేర్ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. నూతన విభాగంలో ఏర్పాటు చేసిన 12 పడకలను ఆయన స్పీకర్ కోడెల శివప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. మంత్రి కామినేని మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రోగులను రక్షించేందుకు ఇటువంటి ఎమర్జెన్సీ డే కేర్‌లు ఉపయోగపడతాయన్నారు. మన రాష్ట్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ కోటీ 20 లక్షల మందికి వేయాల్సి వుండగా, ప్రస్తుతం 70 లక్షల మందికి వేసినట్లు చెప్పారు. మంగళగిరిలో ఏర్పాటు కానున్న ఎయిమ్స్ టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర కేసుల్లో సడలని ఏకాగ్రత, ఉన్నతమైన వైద్య రక్షణ, సత్వర చర్యలు అవసరమవుతాయని, ఈ విధంగా అన్ని రకాల ట్రామా కేసులకు చికిత్సను అందించడానికి ఇటువంటి ఆధునిక సేవలు అవసరమని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్ విజయవాడ హెడ్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ అత్యంత ఆధునిక పద్ధతులు కలిగిన ఎమర్జెన్సీ, ఎండోస్కోపీ, డేకేర్ యూనిట్‌లను తమ వైద్యశాల కలిగి వుందన్నారు. ఐషేర్ ప్రమాణాల ఆధారంగా రూపకల్పన చేయబడి ప్రతి వ్యక్తిగత పడకకు అబ్జర్వేషన్ లైట్, నర్స్ కాల్ సిస్టమ్, ఇన్‌పేషెంట్ టాయిలెట్స్, వీడియో, వాయిస్ రికార్డులతో కూడిన కౌన్సెలింగ్ రూము, అగ్నిమాపక రక్షణ సిస్టమ్ కలిగివున్నామన్నారు. ట్రామా ఎమర్జెన్సీ ఇన్‌చార్జి శ్రీనివాసన్, చీఫ్ ఆఫ్ క్లినియక్ సర్వీసెస్ డాక్టర్ మనోజ్‌కుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# 6 దరఖాస్తులకు అనుమతులు



దరఖాస్తులను పరిశీలిస్తున్న రాముడు, ధనుంజయరెడ్డి

**ఆంధ్రజ్యోతి, అమరావతి:** విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరంలో మొత్తం 9 దరఖాస్తులు రాగా, వాటిల్లో నిబంధనలకు అనుగుణంగా ఉన్న 6 అప్లికేషన్లను అధికారులు అప్పటికప్పుడే ఆమోదించి, ప్రాథమిక అనుమతి పత్రాలను మంజూరు చేశారు. మిగిలిన 3 దరఖాస్తులకు సంబంధించి అదనపు సమాచారాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీయే డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ వి.రాముడు, జాయింట్ డైరెక్టర్లు కె.ధనుంజయరెడ్డి, బాలాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏడీసీ ప్రాజెక్టులకు సహకారం



నీటిపారుదల శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి, ఇతర అధికారులు

**ఆంధ్రజ్యోతి, అమరావతి:** రాజధాని ప్రాంతంలో అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన సహాయ సహకారాలను నీటిపారుదల శాఖ అందిస్తుందని ఆ శాఖాధికారులు పేర్కొన్నారు. విజయవాడలోని ఏడీసీ ప్రధాన కార్యాలయంలో సీఎండీ డి.లక్ష్మీపార్థసారథితో ఇరిగేషన్ శాఖ సీఈ గిరిధర్‌రెడ్డి, ఇతర అధికారులు సమావేశమయ్యారు. ఇబ్రహీంపట్నం నుంచి రాజధాని స్టార్టప్ ఏరియా మధ్య కృష్ణా నదిపై తలపెట్టిన ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంపై ప్రధానంగా చర్చ సాగింది. ఈ వంతెన నిర్మాణానికి నీటిపారుదల శాఖాపరంగా ఏమైనా అభ్యంతరాలున్నాయా అని లక్ష్మీపార్థసారధి అడిగినప్పుడు ఇరిగేషన్ అధికారులు లేవన్నారు. సంగమస్థలం వద్ద తమ శాఖకు చెందిన భూమిని ఏడీసీకి ఇచ్చేందుకు వారు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి పరిసరాల్లో పచ్చదనం పెంపుపైనా చర్చ జరిగింది.

### బెజవాడలో కృష్ణా నది, కాలువల సుందరీకరణ..

రాజధాని అమరావతికి ముఖద్వారమైన విజయ వాడలోని కృష్ణానది, ఆ నగరం గుండా ప్రవహించే 3 కాలువల గట్లను కూడా ఏడీసీ సుందరీకరించనున్నట్లు సీఎండీ తెలిపారు. నది, కాలువల వెంబడి అభివృద్ధి పర చనున్న పచ్చదనం, ఇతర ఆకర్షణల గురించి వివరించారు. ఈ ప్రాజెక్టులన్నింటికీ పూర్తిగా సహకరిస్తామని ఇరిగేషన్ అధికారులు ఆమెకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏడీసీ సీఈ టి.మోజెస్‌కుమార్, ఈడీ బి.నాగరాజ, అధికారులు పి.సురేష్‌బాబు, డాక్టర్ కె.వి.గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# 72 గంటల తరువాత ఆలయాల పునరుద్ధరణకు శంకుస్థాపన

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పుష్కరాల్లో కూలగొట్టిన ఆలయాల పునరుద్ధరణకు 72 గంటల తరువాత తామే శంకుస్థాపన చేస్తామని తాళ్ళాయపాలెం శివస్వామి చెప్పారు. కూలగొట్టిన ఆలయాల పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాచౌక్‌లో శుక్రవారం మహాధర్నా జరిగింది. ఆయన మాట్లాడుతూ, హిందూ ధేవాలయాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మంచిది కాదని హితవు పలికారు. మాజీ మంత్రి, బీజేపీ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సీఎం తాను భగవంతుడి కన్నా అతీతుడుగా చెప్పుకుంటు న్నారని ఎద్దేవా చేశారు. కొనకళ్ళ విద్యాధరరావు, మాట్లాడుతూ ఆంజ నేయ స్వామి, బొడ్డురాయి, సీతమ్మవారి పాదాలు ఆలయాలు ఎక్కడుండేవో, అక్కడే 72 గంటల తరువాత తాము శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. విశ్వహిందూ పరిషత్ సిటీ ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్ రాజు, వీహెచ్‌పి రాష్ట్ర కోశాధికారి ప్రసాదరావు, చల్లా లక్ష్మీనారాయణ, జలగం కుమారస్వామి, ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యదర్శి రామసాయి, పాపయ్య శర్మ, నాని చౌదరి, సూర్యతేజ, కన్నా భాస్కర్ తదితరులు ధర్నాకు మద్దతు పలికారు. ధర్నాలో కూర్చున్న సాధుసంతులు, ఇతర సభ్యులు అందరు శివస్వామి ఆధ్వర్యంలో అలంకార్ సెంటర్‌లో మానవహారం చేపట్టి వాహనాలను నిలిపి వేశారు. ఈ సమయంలో పోలీసులకు నిర్వాహకులకు స్వల్ప తోపు లాట జరిగింది. పోలీసుల హెచ్చరికలతో రాస్తారోకో విరమించారు. నంద్యాలలో ధన, అధికార , రాజకీయబలం అన్నింటిని కూడా వినియోగిస్తున్నారని, ఈ విషయా లను ప్రధాని మోదీకి, కేంద్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.

# సెంట్రల్ కూలింగ్ విధానంపై అధ్యయనం



సమావేశంలో అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు

**ఆంధ్రజ్యోతి, అమరావతి:** రాజధాని నగరానికి ఏర్పాటు చేయదలచిన కూలింగ్ సిస్టంలలో ఏది మెరుగైనదన్న విషయంపై సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ వివిధ సంస్థల ప్రతినిధులతో శుక్రవారం సమావేశమయ్యారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో సింగపూర్ కన్సార్షియం, ఎస్సీ గ్రూప్, టెర్రా ఫర్మా ప్రతినిధులు పాల్గొన్నారు. సెంట్రల్ డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం గురించి ఎస్పీ గ్రూప్ నిపుణులు వివవరించారు. పౌడర్ బేస్డ్ పాలిమర్ కాంపౌండ్ గురించి టెర్రా ఫర్మా ప్రతినిధులు వివరించారు. ఈ విధానాలపై సమగ్ర అధ్యయనం చేయాలని శ్రీధర్ అధికారులను ఆదేశించారు.





# సేంద్రియంతోనే...

# పల్లెకు వెలుగులు

## ● ముగిసిన రాష్ట్రస్థాయి ఎక్స్‌పో

ఉత్పత్తిదారులు, వినియోగదారులు, కొనుగోలుదారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సేంద్రియ, నర్సరీ రంగాలను నమ్ముకున్న వారికి వెన్నుదన్నుగా నిలవాలన్న లక్ష్యంతో నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రియ, నర్సరీ ఎక్స్‌పో శుక్రవారం ముగిసింది.

ఉద్యానవనశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ), ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ (ఐసీసీఓఏ)ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎక్స్‌పోను తిలకించడానికి ఆఖరిరోజు కూడా జనం పోటెత్తారు.

పండ్లతోటల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కూరగాయల పెంపకం దారులు, కొనుగోలుదారుల సమావేశాలు నిర్వహించారు. ఉద్యాన వన శాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి, సీఐఐ విజయవాడ బాధ్యుడు జి.వెంకటేశ్వరరావు, ఐసీసీఓఏ ఈడి మనోజ్‌కుమార్ మీనన్, మైక్రో ఇరిగేషన్ పథకం ఏపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్యప్రకాశరావు, డిడిహెచ్‌లు, ఏడీహెచ్‌లు ఎక్స్‌పోను పర్యవేక్షించారు. ఈ ప్రదర్శన ఆరోగ్యంపై అవగాహన పెంచేలా ఉన్నదని పలువురు అభిప్రాయపడ్డారు.

**- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్**

### మట్టిలో జీవ ప్రక్రియను ప్రోత్సహించడమే సేంద్రియం



సేంద్రియ వ్యవసాయంలో సహజ పురుగు మందులు, జీవ ఎరువులు వాడాలి. జీవ ప్రక్రియను ప్రోత్సహించడం ద్వారా మట్టి నాణ్యతను పరిరక్షించాలి. భూమిలోని సూక్ష్మజీవులను ఉపయోగించి పంటకు పరోక్ష పోషకాలను అందించాలి. లెగ్యూమ్ క్రాప్స్ ఉపయోగించి నేలలో నత్రజనిని స్థిరీకరించాలి.

**డాక్టర్ డి.సత్యనారాయణరెడ్డి,**
**విశ్రాంత శాస్త్రవేత్త, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం**


### గార్డెనింగ్ అంటే ప్రాణం



గార్డెనింగ్ అంటే ప్రాణం. బోన్సాయ్ మొక్కల పెంపకంలో పని ఒత్తిడి మర్చిపోతాను. ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ (ఐఏఎస్) కడప, ఖమ్మం కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో బోన్సాయ్ మొక్కల పెంపకంపై ఆసక్తి ఏర్పడింది. హైదరాబాద్‌లో బోన్సాయి స్పెషలిస్ట్ మధుసూదనరెడ్డి వద్ద బోన్సాయ్ ఆర్ట్‌పై శిక్షణ తీసుకుని పెంచుతున్నా. హైదరాబాద్, బెంగళూరు నర్సరీల నుంచి బోన్సాయ్‌లను చిన్నవిగా ఉండగానే తీసుకువస్తాను. ప్రస్తుతం నా వద్ద 66 రకాల బోన్సాయ్ మొక్కలు ఉన్నాయి.

**అమృతకుమార్, బోన్సాయి స్పెషలిస్ట్**

### సాంకేతికతతో నాణ్యత సాధించా



టెక్సాస్ విశ్వవిద్యాలయంలో బిజినెస్ టెక్నాలజీలో డాక్టరేట్ చేశాను. మా కుటుంబంలో మూడవ తరం రైతును కావడంతో మామిడిలో నాణ్యతకు సాంకేతిత వినియోగించి గత ఏడాది ఎగుమతి చేశాను. మన ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉంటే మంచి లాభాలు వస్తాయి.

**డాక్టర్ బి.శ్రీహర్ష, సేంద్రియ మామిడి రైతు, విజయవాడ**

### మిరప, కోకో, ఆయిల్‌పామ్‌లో ప్రథమ స్థానం మనదే



సంప్రదాయ పంట పొలాలను సేంద్రియ వ్యవసాయానికి మార్పిడి చేసుకుని తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, నూనెగింజల వంటి పంటలు పండిస్తే రెండింతల ఆదాయం పొందవచ్చు. చిన్న నర్సరీల ఏర్పాటుకు యూనిట్ ధరను రూ.15 లక్షలుగా నిర్ణయించి రైతులకు 40 శాతం సబ్సిడీపై ఎం.ఐ.డి.హెచ్ ద్వారా ప్రభుత్వం రాయితీలు కల్పిస్తోంది. మిరప, కోకో, ఆయిల్‌పామ్, బొప్పాయి, టమోటా ఉత్పత్తిలో ఏపీ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. జీడిమామిడి, బత్తాయి ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉంది. సేంద్రీయ, నర్సరీల్లో దేశంలో ప్రథమస్థానంలోకి వెళ్లే అవకాశం మన రాష్ట్రానికి ఉంది.

**డి.ధర్మజ, ఉప సంచాలకుడు, ఉద్యాన వన శాఖ**

### సేంద్రియంతో భూసారం పెరిగింది.



నాలుగేళ్లుగా సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేపట్టాం. మొత్తం 15 మంది కలసి వచ్చాం. సేంద్రియ సాగుతో భూసారం పెరిగింది. మామిడిలో అంతర్ పంటగా కూరగాయలు, ఆకుకూరలు, దోస, సొర, బీర పండిస్తాం. రక్షణ పంటగా మొక్కజొన్న వేస్తున్నాం. నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుంచి ఫ్యాక్టరీల వారే మా పొలాల్లోకి వచ్చి కొనుక్కువెళ్లేవారు. గత ఏడాది నుంచి వారు రావడంలేదు. మేమే స్టాల్స్ పెట్టి అమ్మేస్తున్నాం.

**డి.ప్రసాద్, సేంద్రియ రైతు, శ్రీకాంత్ కాలనీ, నెల్లూరు జిల్లా**

### ఆహార భద్రతకు ఏకైక మార్గం



క్రిమి సంహారక మందులు వాడకూడని స్థాయిలో వాడుతున్నాం. అందరి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. సేంద్రీయ ఉత్పత్తులపై రోజురోజుకీ అవగాహన పెరుగుతోంది. ఆహార భద్రత సాధించడానికి ఇంత కంటే మార్గం లేదు.

**యు.సుధ, సహాయ సంచాలకురాలు, ఉద్యాన వన శాఖ**

### ఉన్న వనరులతోనే భూసారం పెంచాలి.



సేంద్రియ సాగు చేపట్టే రైతులు తమకు అందుబాటులో ఉండే బయోమాస్, పంట అవశేషాలు, పశువుల ఎరువు వంటి వనరులను నేల సారం పెంచడానికి వాడాలి. వృక్ష కషాయాలు, సూక్ష్మజీవ కీటక నాశనులను వాడి చీడ, పీడలు, తెగుళ్ల నుంచి పంటలను రక్షించుకోవాలి. రైతు తన ఉత్పత్తులను విదేశీ మార్కెట్‌లకు ఎగుమతి చేయాలంటే సేంద్రీయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకోవాలి.

**సి.హెచ్.రోజాచంద్, రిసోర్స్ పర్సన్,**
**ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్**

### పర్యావరణాన్ని పరిరక్షించే మొక్కలు పెంచుకోవాలి



గుంటూరు ఎన్టీఆర్ మానససరోవర్ పార్క్‌ను మేమే అభివృద్ధి చేశాం. ప్రతి ఒక్కరూ ఇంటిలో పర్యావరణాన్ని పరిరక్షించే ఆక్సిజన్ ప్లాంట్ వంటి వాటిని పెంచుకోవాలి. అమరావతిలో గ్రీనరీని పెంచడానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కలసి పనిచేస్తున్నాం. ప్రతి పట్టణంలోనూ డివైడర్లలో ఆహ్లాదం, ఆరోగ్యాన్ని పెంచే మొక్కలు ఏర్పాటు చేస్తున్నాం. చెట్లను తొలగించాల్సిన పరిస్థితిలో వాటిని వేరే ప్రదేశంలో నాటే ఏర్పాటు చేయడానికి సరికొత్త సాంకేతిక విధానాలను తీసుకొచ్చాం.

**ఎస్.వెంకట్, ఏఈ, ఏపీ అర్బన్, గ్రీనిఫికేషన్ ప్రాజెక్ట్**


## ● నేడు ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం


# చిత్రం..! మధురం



గడిచిన కాలానికి సజీవ సాక్ష్యాలు.. జీవిత కాలపు మధుర స్మృతులు ఛాయా చిత్రాలు. ప్రతి ఛాయా చిత్రం వెనుకా ఓ జ్ఞాపకం, ఓ కథ, ఓ అనుభూతి దాగుంటుంది. ఆ అనుభూతులను కెమెరాలో బంధించి, వాటిని పదిలంగా దాచుకుని, తనివితీరా వీక్షించుకునే గొప్ప అవకాశం మనకు ఉంది. దీని వెనుక ఎందరి కృషో దాగి ఉంది. శనివారం ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవం సందర్భంగా ఫొటో కథాకమామిషు తెలుసుకుందాం.

World Photography Day



**విజయవాడ కల్చరల్**




ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని ప్రతి ఏడాదీ ఆగస్టు 19న జరుపుకుంటారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం డాగర్రెటైప్ ఆవిష్కరణ నుంచి ఉద్భవించింది. 1837లో నిసిఫోరీ నిప్సి, లూయిస్ డగుర్రెల ద్వారా ఫొటోగ్రాఫిక్ ప్రక్రియ అభివృద్ధి చెందింది. జనవరి 9, 1839న, ఫ్రెంచ్ అకాడమి ఆఫ్ సైన్సెస్ డగారోటైప్ ప్రక్రియను ప్రకటించింది. కొన్ని నెలల తరువాత, ఆగస్టు 19, 1839న ఫ్రెంచ్ ప్రభుత్వం దీని పేటెంట్లను కొనుగోలు చేసి ఈ ఆవిష్కరణను 'ప్రపంచానికి ఉచిత' బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించింది.


### ● విడదీయరాని బంధం..

విజ్ఞాన, వినోద రంగాలలోనే కాక, మానవ జీవితాలనూ ఛాయా చిత్రం ఎంతో ప్రభావితం చేస్తుంది. ఇప్పుడు ఎంతో అధునాతన కెమెరాలు వచ్చాయి. ప్రతి సెల్‌ఫోన్ కెమెరాను కలిగి ఉండేంతగా ఫొటోగ్రఫీ అభివృద్ధి చెందింది. జ్ఞాపకాలను పదిలపరిచే చాయాచిత్రం, జీవితాల్లో విడదీయరాని బంధంగా మారింది. దూరంగా ఉన్నా, దూరమైన వారిని దగ్గరగా చూపుతూ, రూపాలకు ప్రతిరూపంగా ఉంది.

### ● తొలి కెమెరాల ఫొటోగ్రఫీ..

- 19వ శతాబ్దం ప్రారంభంలో కెమెరా వాడుకలోకి వచ్చింది. 1820లలో రసాయనిక ఫొటోగ్రఫీతో ఇది మొదలైంది. ఫ్రెంచి ఆవిష్కర్త నిసేఫోర్ నీప్సె 1822లో మొట్టమొదటి శాశ్వత చిత్రాన్ని ముద్రించిన తరువాత దానిని డూప్లికేట్ చేసే ప్రక్రియలో అది చెడిపోయింది. 1825లో తిరిగి ప్రయత్నించి సఫలీకృతుడయ్యాడు. తన కెమెరా అబ్స్క్యూరాతో మొట్టమొదటి శాశ్వత ఫొటోగ్రాఫ్ 'వ్యూ ఫ్రంది విండో ఎట్ లే గ్రాస్' 1826లో సృష్టించారు. తన ఫొటోలు ఎక్స్‌పోజర్‌కు ఎనిమిది గంటల సమయం తీసుకోవడంతో వేరే ప్రక్రియ కోసం ఈయన చాలా కృషి చేశాడు.
- 1816లో జోహాన్ హెన్రిచ్ షుల్జె సిల్వర్, సుద్దల కలయిక కాంతికి బహిర్గతమైతే నల్లగా మారుతోందని కనుగొన్న విషయం తెలుసుకొని నీప్సె లూయిస్ డాగురెతో కలిసి సిల్వర్ కాంపౌండ్‌లపై ప్రయోగాలు మొదలు పెట్టారు. నీప్సె 1833లో మరణించినప్పటికీ, డాగురె తన ప్రయోగాలని కొనసాగించి, 1837లో డాగురోటైప్‌ను కనుగొన్నాడు. 1832 నాటికి హెర్క్యుల్స్ ఫ్లోరెన్స్ బ్రెజిల్లో ఇంచుమించు ఇదే ప్రక్రియను కొనుగొన్నాడు. 1835లో ల్యాకోక్ అబ్బేలోని ఓరియల్ కిటికీని ఇప్పటి వరకు తెలిసిన అతి పురాతనమైన నెగటివ్‌గా గుర్తించారు. ఆధునిక పద్ధతులపై జాన్ హర్షల్ చాలా కృషి చేశాడు. ఇప్పుడు బ్లూ-ప్రింట్‌గా వ్యవహరించే సయనోటైప్ పద్ధతిని కనుగొన్నాడు. ఫొటోగ్రఫీ, నెగిటివ్, పాజిటివ్ పదాలని మొట్టమొదటిసారిగా ఉపయోగించాడు. 1819లో సోడియం థయోసల్ఫేట్ సిల్వర్ హాలైడ్‌లని కరిగించే ద్రావణిగా గుర్తించి, ఇది ఫొటోలను స్థిరీకరించి, మన్నగలిగేలా చేస్తుందని 1839లో టాల్బట్, డాగురెలకి సమాచారమందించాడు. 1839లో మొదటి గ్లాస్ నెగటివ్‌ని తయారు చేశారు. మార్చి 1851లో ఫ్రెడరిక్ స్కాట్ ఆర్చర్ ద కెమిస్ట్ అనే పత్రికలో వెట్‌ప్లేట్ కొల్లాడియన్ ప్రక్రియని ప్రచురించారు. 1852, 1860లలో డ్రైప్లేట్‌లు కనుగొనే వరకు ఈ ప్రక్రియని చాలా విరివిగా ఉపయోగించేవారు. కొలాడియన్ ప్రక్రియ మూడు ఉపసమితులు కలిగి ఉంటుంది. ఆంబ్రోటైప్ (గాజుపై పాజిటివ్ చిత్రం), ఫెర్రోటైప్ లేదా టిన్‌టైపు (లోహంపై పాజిటివ్ చిత్రం) అల్బుమెన్ లేదా సాల్ట్ పేపర్‌పై నెగటివ్ చిత్రం. 19వ శతాబ్దంలో ఫొటోగ్రఫిక్ గ్లాస్ ప్లేట్‌లపైన, ముద్రణలో చాలా అభివృద్ధి జరిగింది. 1884 జార్జ్ ఈస్ట్మన్ ఫొటో గ్రఫిక్ ప్లేట్‌ల స్థానే ఫిలింను ఉపయోగించే సాంకేతికతని కనుగొన్నారు. 1908లో గాబ్రియల్ లిప్మన్ వ్యతీకరణ పద్ధతి ద్వారా ఫొటోలలో రంగులను పునరుత్పత్తి చేయగల లిప్మన్ ప్లేట్‌ను కనుగొన్నందుకుగాను, భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతిని అందుకున్నారు.


## టైపు, షార్ట్ హ్యాండ్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

**గుణదల :** స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ - ట్రైనింగ్‌కు సంబంధించిన షార్ట్‌హ్యాండ్ టైప్ రైటింగ్ పరీక్షలు శని, ఆదివారాల్లో అలాగే 27, 28 తేదీల్లో జరుగుతాయి. మాచవరం, సూర్యారావుపేట పరిధిలో జరిగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవకతవకలు అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఈ సెక్షన్ అమలులో ఉ న్న సమయంలో 250 మీటర్ల పరిధిలో ఐదుగురు అంతకంటే ఎక్కువమంది గుమిగూడి ఉండరాదన్నారు. నెట్ సెంటర్స్, జిరాక్స్ సెంటర్స్ తెరచి ఉంచరాదని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



**పాఠకులకు సూచన:**
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
**బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.**
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
\- మేనేజర్



# ఆస్తుల తాకట్టు

**కార్పొరేషన్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న ఆస్తులను పీపీపీ పద్ధతిన కాంట్రాక్టర్లకు అప్పజెబితే ఆదాయ మార్గాలు పెంచుకోవచ్చన్నది వీఎంసీ ప్రతిపాదన. ఇందుకు బృందావన్ గార్డెన్స్, కబేళాల్లోని వీఎంసీ స్థలాలు, హనుమాన్‌పేటలోని మునిసిపల్ స్కూల్, వీఎంసీ గెస్ట్‌హౌస్ స్థలాలను అధికారులు వేదికగా మారుస్తున్నారు.**

- పీపీపీనే ముద్దు
- కాంట్రాక్టర్ల చేతికి కోట్ల విలువైన ఆస్తులు
- కరుగుతున్న వీఎంసీ ఆస్తులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ

బందరు రోడ్డుకు ఆనుకుని ఉన్న బృందావన్ గార్డెన్స్‌లోని 1880 చదరపు గజాలను ప్రభుత్వ విలువ ప్రకారం గజం రూ.44 వేలుగా అధికారులు చూపుతున్నారు. ఇందులో అపార్టుమెంట్లు నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. బృందావన్ గార్డెన్స్‌లో గజం స్థలం ప్రస్తుతం లక్షలు పలుకుతున్నాయి. ఈ లెక్కన ఆ స్థలం విలువ వంద కోట్ల పైమాటే అని చెప్పాలి. అలాగే కబేళా వద్ద ఉన్న 4453 చదరపు గజాల స్థలానికిగానూ గజం రూ. 22వేల చొప్పున గణిస్తూ లెక్కలు చూపారు. లెక్కలు చూపడంలో ముందున్న అధికారులు అక్కడ చేపట్టే నిర్మాణంపై ఎలాంటి నిర్ణయానికి రాలేదట. అలాగే నగర నడి బొడ్డున ఉన్న జంధ్యాల దక్షిణామూర్తి స్కూల్ స్థలాన్ని రూ. 38వేల 500గా చూపుతూ, అందులో కమర్షియల్ కాంప్లెక్సుల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్న అధికారులు ఇప్పటికే పలువురు కాంట్రాక్టర్లతో మంతనాలు జరిపినట్లు భోగట్టా. వీఎంసీ గెస్ట్ హౌస్‌ను తొలగించి ఆస్థానంలో త్రీ స్టార్ హోటల్ నిర్మాణం చేపట్టాలన్నది కూడా ప్రతిపాదనల్లో ఓ అంశమే. అయితే ఈ త్రీస్టార్ నిర్మాణం ద్వారా ఆదాయ మార్గాలు మెరుగుపరుచుకునే అవ కాశాలు ఉన్నాయనే చెప్పాలి. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు ఉపయోగపడే రీతిలో హోటళ్లకు అవకాశం కల్పిస్తే వీఎంసీకి ఆదాయ మార్గంగా మారుతుంది.


ఓవర్సీస్ డెవలప్‌మెంట్ అథారిటీ గదులు


జంధ్యాల దక్షిణామూర్తి స్కూల్

### పీపీపీ లాభమా? నష్టమా?

చేపట్టే నిర్మాణంపై లాభ నష్టాలు ఆధారపడే అవకాశాలు ఉంటాయి. అపార్ట్‌మెంట్లు నిర్మిస్తే మాత్రం ప్రస్తుత పరిస్థితిలో నష్టమేనని చెప్పాలి. ఇందుకు బృందావన్ కాలనీలో నిర్మించిన అపార్ట్‌మెంట్ ప్రత్యక్ష సాక్షిగా నిలుస్తోంది. పీపీపీ పద్ధతిన 1800 చదరపు గజాల్లో అప్పట్లో నిర్మించిన అపార్ట్‌మెంట్ కారణంగా సంవత్సరానికి సుమారు రూ.12లక్షల ఆదాయం వస్తుండగా, కోట్ల విలువ చేసే భూమి కాంట్రాక్టరు చేతుల్లో పెట్టింది కార్పొరేషన్. ఆ ప్రక్రియను అప్పట్లో వ్యతిరేకించిన పలువురు నేతలు ఇపుడు అదే పద్ధతికి ఓటు వేస్తున్నారు. ఇక కమర్షియల్ భవనాల విషయానికొస్తే గతంలో నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టరుకు సంవత్సరాల తరబడి లీజుకు అప్పగించేవారు. లీజు అనంతరం మాత్రమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ఈలోపు ఆ కమర్షియల్ భవనానికి చెందిన అద్దెలు, గుడ్‌విల్ అన్నీ కాంట్రాక్టరే అను భవిస్తాడు. ఒక్క మాటలో చెప్పాలంటే పీపీపీ పద్ధతిని అనివార్య కారణాల్లో తప్పించి అనుసరించడమనేది ఆచరణీయ పద్ధతి కాదని పలువురు వీఎంసీ పెద్దలే అంగీకరిస్తున్నారు.

### మేయర్ భవనానికి బ్యాంకు రుణం

కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ చాంబర్‌కు ఎదురుగా నిర్మిస్తున్న జి+9 అంతస్తుల భవనానికి వ్యయపు అంచనా రూ.32 కోట్లు కాగా, అందులో బ్యాంకు రుణం మంజూరైంది అక్షరాల రూ.25 కోట్లు. దీని నిర్మాణం పలుమార్లు వాయిదా పడ్డా.. మేయర్ కోనేరు శ్రీధర్ పట్టుబట్టి మరీ నిర్మింపజేస్తున్నారు. ఇదే పద్ధతిని ప్రస్తుత ప్రతిపాదిత ఆస్తుల వ్యవహారంలో ఎందుకు పాటిం చడం లేదనేది గండికోట రహస్యంలా మారింది. పైగా ఈ భవనం రేపోమాపో చేపట్టబోయే రివర్ ఫ్రంట్ పనుల్లో భాగంగా ఏ శాఖ కిందకు వెళ్లబోతుందో కూడా తెలియని పరిస్థితి.

### సమీర్ శర్మ హయాంలో ఇలా

సమీర్ శర్మ కమిషనర్‌గా ఉన్న సమయంలో వన్‌టౌన్‌లోని గాంధీ పార్కు వెనుక ఉన్న టూల్స్ వ్యాపారస్తులకు అప్పట్లో షాపులు నిర్మింపజేశారు. ఇందుకోసం అప్పట్లో ఆయన వ్యాపారస్తుల నుంచే డిపాజిట్లను సేకరించి కార్పొరేషన్‌కు పైసా ఖర్చు లేకుండా సుమారు 64 షాపులతో కూడిన షాపింగ్ కాంప్లెక్సు ద్వారా వీఎంసీకి ఆస్తిని సమకూర్చారు. సుమారు 6/5 సైజులో గాంధీ పార్కు చుట్టూ తూర్పు, ఉత్తరం దిశల్లో నిర్మాణాలు పూర్తి చేశారు. ఈ డిపాజిట్ల అంశానికి సహకరించడంతో అప్పట్లో మంత్రిగా పనిచేసిన బేగ్‌కు కూడా స్థానికుల్లో చక్కటి ప్రాధాన్యత లభించింది. ఇలా బ్యాంకు రుణాలు, డిపాజిట్ల సేకరణ పద్ధతిని పక్కన పెట్టి ఎవరి లాభాపేక్ష కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు తొందర పడుతున్నారో అంటూ కార్పొరేషన్లో గుసగుసలు వినవస్తున్నాయి.

## సుబ్బారాయుడిని దర్శించుకున్న సినీ ప్రముఖులు

**మోపిదేవి:** మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని జయజానకి నాయక సినిమా యూనిట్, ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌లు శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వారికి అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో సత్కరించారు. సినీ దర్శకుడు బోయపాటి శ్రీను, సినిమా హీరో జగపతిబాబు, గేయరచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావులకు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ స్వామి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.



## జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........................
2. SGNI ▸..........................
3. FTLI ▸..........................
4. CPYO ▸..........................

## జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........................
2. వేశంమాస ▸..........................
3. కాగారారం ▸..........................
4. వాదేయంల ▸..........................


## చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

## సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

## చుక్కలు కలపండి



World Photography Day

# స్మైల్ ప్లీజ్





ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

❖ 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.

❖ మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

## ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

## బొమ్మ గీయండి





## మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

## టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

## నవ్వుల్ నవ్వుల్

**టీచర్ :** ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

**రాణి :** మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


**టీచర్ :** !!!!!!!!!!

## రంగులు దిద్దండి



## క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



## జవాబులు

**జంబ్లింగ్ వర్డ్స్ :** 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY

**జంతర్‌మంతర్ :** 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

**చెప్పగలరా? :** ఆయువు

## సైకాలజీని వృత్తి విద్యా కోర్సుగా మార్పు చేయాలి

### జాతీయ అధ్యక్షుడు హిప్నో కమలాకర్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)



ప్రసంగిస్తున్న హిప్నో కమలాకర్

సైకాలజీని వృత్తి విద్యా కోర్సుగా మార్పు చేయాలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్టల అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు హిప్నో కమలాకర్ అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కళాశాలలో కూడా సైకాలజిస్ట్ ఒకరు ఉండాలని 2009లో రాఘవన్ కమిటీ నివేదిక ఇచ్చిందని తెలిపారు. ఈ మేరకు 2010లో కూడా ఒక జీవో వచ్చిందని తెలిపారు. మరోవైపు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం కూడా తన జాతీయ ముసాయిదాలో 6వ తరగతి నుంచే కౌన్సెలర్లను ఏర్పాటు చేయాలని పేర్కొన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అన్నిటికీ పరిష్కారం సైకాలజీని వృత్తి విద్యా కోర్సుగా ప్రవేశపెట్టడమేనని తెలిపారు. జిల్లా సంఘం ఉపాధ్యక్షురాలు కాపు శ్యామల, ప్రధాన కార్యదర్శి అనుమకొండ అనంతకుమార్ పాల్గొన్నారు.

## త్రోబాల్ బాలబాలికల జట్ల ఎంపిక రేపు

**లబ్బీపేట స్పోర్ట్స్ :** జిల్లా త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర బాలబాలికల జట్లను ఎంపిక చేయనున్నట్లు త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.సులోచన తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనేవారు 1-1-1999 తర్వాత పుట్టినవారై వుండాలని, ఆసక్తి గల క్రీడాకారులు తమ పుట్టిన, స్టడీ, ఆధార్ సర్టిఫికెట్లతో పాటు నాలుగు పాస్‌పోర్ట్ ఫొటోలతో 20వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని తెలిపారు.

### ఆలిండియా రైల్వే అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో

## మణికందరాజ్‌కు బంగారు పతకం

**లబ్బీపేట స్పోర్ట్స్:** తిరుచ్చిలో ఈ నెల 17 నుంచి 19 వరకు జరుగుతున్న ఆలిండియా రైల్వే అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో సౌత్‌సెంట్రల్ రైల్వే డివిజన్ క్రీడాకారుడు ఎం.మణికందరాజ్ వంద మీటర్ల విభాగంలో పసిడి పతకం సాధించినట్లు సౌత్ సెంట్రల్ విజయవాడ డివిజన్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు తెలిపారు. 400 మీటర్ల రిలే విభాగంలో రజత పతకం సాధించిన జట్టులో కూడా మణికందరాజ్ సభ్యుడని, వరుసగా ఐదవ సారి మణికందరాజు ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్.ధనుంజయ్, అడిషనల్ రైల్వే మేనేజర్ కె.వేణగోపాలరావు, డివిజన్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్.ఆర్.గాంధీ తదితరులు మణికందరాజును అభినందించారు.

## దుర్గగుడి ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు జీఎస్‌టీపై అవగాహన

**వన్‌టౌన్:** పాతబస్తీ బ్రాహ్మణవీధిలోని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం పరిపాలన కార్యాలయంలో శుక్రవారం దుర్గగుడి ఉద్యోగులు, కాంట్రాక్టర్లుకు జీఎస్‌టీపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు విజయవాడ-1 డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై.కిరణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న జీఎస్‌టీపై ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టర్లందరూ అవగాహన ఉండాలన్నారు. కాంట్రాక్టర్లు నుంచి టీడీఎస్ ఎంత, ఏ విధంగా వసూలు చేయాలని, రిటర్న్ ఏ విధంగా వేయాలి, ఇతర అంశాల గురించి ఆయన ఆలయ ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు వివరించారు. ఈ సదస్సులో విజయవాడ-1 డివిజన్ డిప్యూటీ కమిషనర్లు జి.ప్రభాకర్‌మూర్తి, సిహెచ్.రవికాంత్, ఇంద్రకీలాద్రి ఏరియా అసిస్టెంట్ కమిషనర్ శైలజారాణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వర్క్‌షాపునకు ఇద్దరు మహిళా ఎంఈవోలు

**మచిలీపట్నం-టౌన్:** విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో సామర్థ్యాల పెంపుదల కోసం నిర్వహించే కార్యక్రమంపై జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వర్క్‌షాపునకు జిల్లా నుంచి ఇద్దరు మహిళా ఎంఈవోలు వెళుతున్నట్టు డీఈవో దేవానందరెడ్డి తెలిపారు. ఈనెల 21 నుంచి 25 వరకు ఢిల్లీలో న్యూపా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వర్క్‌షాపునకు పామర్రు ఎంఈవో విజయలక్ష్మి, ఇబ్రహీంపట్నం ఎంఈవో పుష్పలత హాజరవుతారన్నారు.

### బర్మాకాలనీ ఇళ్ల క్రమబద్ధీకరణకు

# గ్రీన్ సిగ్నల్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

బర్మా కాందిశీకుల నివాసాలు ఇక రెగ్యులరైజ్ కానున్నాయి. ఏళ్ల తరబడి ఈ సమస్యకు పరిష్కారం లభించలేదు. తాజాగా ప్రభుత్వం 372 జీవో ద్వారా క్రమబద్ధీకరణకు విధి విధానాలను జారీ చేసింది. చదరపు గజానికి రూ. 350 చొప్పున చెల్లించి బర్మాకాలనీ ఇళ్ల యజమానులు తమ నివాసాలను క్రమబద్ధీకరణ చేసుకునే వెసులుబాటు కలుగుతోంది. పాయకాపురంలో బర్మా కాందిశీకులకు పునరావాసం కల్పించడం కోసం 1979లో 5.36 ఎకరాలలో ఒక్కో బ్లాకుకు నాలుగు ఇళ్ల చొప్పున 132 నివాసాలను నిర్మించారు. ప్రతి కుటుంబం నుంచి బాండ్లు తీసుకుని ఇళ్లు కేటాయించారు. నామ మాత్రపు వడ్డీతో పదేళ్ల పాటు వాయిదాలలో ఇంటికి అయిన వ్యయం చెల్లించేలా ఒప్పంద బాండ్లు ఇచ్చారు. పదేళ్లలో యజమానులు తమ నివాసాలను ఇతరులకు తాకట్టు పెట్టకూడదని నిబంధన కూడా విధించారు. 1989లో డి ఫారం పట్టాలు ఇచ్చారు. 2012లో బర్మాకాలనీలోని ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు సర్వే చేసినపుడు 41 నివాసాలలో మాత్రమే అసలు యజమానులు ఉంటున్నట్లుగా, మిగతా 91 నివాసాల వారు వేరే వారికి విక్రయించినట్లుగా తేలింది. ఇళ్లను కొనుగోలు చేసిన యజమానులు తాము బర్మా కాందిశీకులకు తొలుత విధించిన పదేళ్ల గడువు నిబంధనలను ఉల్లంఘించలేదని, పదేళ్ల గడువు తరువాతనే తాము కొనుగోలు చేశామని తెలిపారు. ఇదే సమయంలో ఇళ్లను కొనుగోలు చేసిన వారిలో కేవలం ఐదుగురు మాత్రమే అర్హులున్నట్లుగా అధికారులు గుర్తించారు. ఆ తరువాత 2003లో జీవో 166 మేరకు 48 నివాసాలకు చెందిన యజమానులు చదరపు గజానికి రూ.350 చొప్పున చెల్లించి క్రమబద్ధీకరించుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మిగతా నివాసాలు క్రమబద్ధీకరణ కాలేదు. దీంతో ప్రభుత్వం మొత్తం రికార్డులను పరిశీలించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపింది. చదరపు గజానికి రూ.350 చొప్పున చెల్లించి క్రమబద్ధీకరించుకునేలా యజమానులకు వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం జీవో 372ను జారీ చేసింది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా 'కళ్లే' ?

### ఎమ్మెల్సీ బుద్దాతో పాటు సెంట్రల్, తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేల మద్దతు

**అజిత్‌సింగ్‌నగర్:** టీడీపీ అర్బన్ కార్యాలయ కార్యదర్శి కళ్లే నాగేశ్వరరావుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దాదాపుగా నియామకం ఖరారయింది. పాత కమిటీ పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో కొత్త కమిటీ చైర్మన్‌గా అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన కళ్లే నాగేశ్వరరావు నియామకానికి అర్బన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నతో పాటు సెంట్రల్, తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, జలీల్‌ఖాన్ సుముఖత వ్యక్తం చేస్తూ తమ లేఖలను అందజేశారు. చేనేత అనుబంధ సంస్థ తొగటవీరా క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కళ్లే నాగేశ్వరరావు రాష్ట్ర వ్యాప్తంగా సంఘం సభ్యులను టీడీపీలో చేర్పించడంతో పాటు నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి అక్కడి సంఘం మద్దతు ప్రకటించడంలో కీలకపాత్ర పోషించారు. ఎమ్మెల్సీ వెంకన్న, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమాకు అత్యంత సన్నిహితుడైన కళ్లేను వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా నియమించేందుకు



ఆ ఇద్దరు నేతలు కీలకపాత్ర పోషిస్తున్నారు.

విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ముగ్గురు ఎమ్మెల్యేల మద్దతు తెలిపిన నేపథ్యంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ మద్దతు తనకే ఉంటుందని నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల అనంతరం ఎమ్మెల్సీతో పాటు ముగ్గురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబును ఈ విషయమై కలవనున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలోను సెంట్రల్ నియోజకర్గానికే చెందిన అర్జా పాండురంగారావుకు చైర్మన్ పదవి వరించింది. ఈ నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన కళ్లే నాగేశ్వరరావుకు గత పరిణామాలను దృష్టిలో పెట్టుకుని అవకాశం కల్పించాలని నేతలు పట్టుబడుతున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

## రోజుకు కిలో మీటరు చొప్పున స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పనులు జరగాలి

### కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

**విద్యాధరపురం:** నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పనులు రోజుకు కిలో మీటరు చొప్పున జరగాలని ఎల్ అండ్ బి ప్రతినిధులకు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ నగర పాలక సంస్థ, పబ్లిక్ హెల్త్, ఎల్ అండ్ టి ఇంజనీర్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయినేజీ పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో నిర్మిస్తున్న 443 కిలో మీటర్ల ఈ ప్రాజెక్టును నిర్ధేశించిన సమయానికి పూర్తి చేసేలా పనులు జరగాలన్నారు. నగరంలో మేజరు, మైనరు డ్రెయిన్లు మొత్తం 443 కిలోమీటర్లు నిర్మించవలసి ఉందన్నారు. ఈ పనులకు రూ.461 కోట్లు వెచ్చిస్తున్నారన్నారు. ప్రస్తుతం 8.5 కిలోమీటర్లు మాత్రమే పనులు జరిగాయని, నిరంతరం పనులు జరిపించి రోజువారీ నివేదికలు పంపాలని ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వీఎంసీ ఈఈ అంకయ్య, పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు ఆదిశేషు, శ్రీనివాస్, ఈఈ ఎస్.ప్రసాదరావు, ఎల్ అండ్ టి ప్రాజెక్టు మేనేజర్ శరవకులు పాల్గొన్నారు.



మేయర్ కోనేరు శ్రీధర్‌ను కలిసిన ఎన్ఆర్ఐ బృందం

## శ్మశాన వాటికల అభివృద్ధిలో భాగస్వాములుకండి

### ఎన్ఆర్ఐల బృందాన్ని కోరిన మేయర్

**విద్యాధరపురం:** ఎన్ఆర్ఐలు తమ సొంత ఊరుల్లో నగరపాలక సంస్థ పాఠశాలలకు కావలసిన సామాగ్రిని అందించటం, విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించటానికి కావలసిన పరికరాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని నగర మేయర్ కోనేరు శ్రీధర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నార్త్ అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐల బృందం శుక్రవారం నగర మేయర్ కోనేరు శ్రీధర్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో శ్మశాన వాటికల అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలని కోరారు. కోమటి జయరామ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పాఠశాలలకు కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు, అంగన్‌వాడీ భవనాలను నిర్మించేందుకు, అభివృద్ధి పరిచేందుకు సహాయాన్ని అందిస్తామని తెలిపారు. శ్మశాన వాటికల అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు తరపున పూర్తి సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్‌లీడర్ జి.హరిబాబు, కార్పొరేషన్ డీఈవో కె.దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



డ్రైవర్లు లేనందున కనకదుర్గనగర్‌లో నిలిపిన దేవస్థానం బస్సులు, మహామండపం వద్ద నిలిపిన బ్యాటరీ వాహనాలు

## దుర్గగుడిలో డ్రైవర్ల కొరత

### బస్సులు, బ్యాటరీ కార్లు నిలుపుదల

**వన్‌టౌన్:** దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో డ్రైవర్లు కొరత వలన దేవస్థానం బస్సులు, ఉచిత బ్యాటరీ కార్లు నిలిపివేశారు. దీంతో భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. డ్రైవర్లకు జీతాలు తక్కువగా ఇవ్వటం, సకాలంలో ఇవ్వకపోవడం వలన పలువురు డ్రైవర్లు మానేశారు. దీంతో సంబంధిత విభాగ అధికారులు మూడు బస్సులు, మూడు బ్యాటరీ కార్లను దేవస్థానం ప్రాంగణంలో నిలిపివేశారు. దేవస్థానంలో తొమ్మిది బస్సులతో పాటు, ఈవోకు ప్రసాదాలు తరలించటానికి, అంబులెన్స్‌కు ఇతర అవసరాల నిమిత్తం ఐదు వాహనాలు ఉన్నాయి. కాగా దేవస్థానానికి వచ్చే వృద్ధులు, వికలాంగులను తరలించటానికి పలువురు భక్తులు నాలుగు బ్యాటరీ వాహనాలను అందజేశారు. మొత్తం 18 వాహనాలకు పర్మినెంట్ డ్రైవర్లు ఏడుగురు, మిగిలిన వారంతా అవుట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్‌లు. దేవస్థానం అధికారులు మూడు నెలలు క్రితం ఓ ప్రైవేట్ సంస్థ ద్వారా డ్రైవర్లు నిర్వహణా బాధ్యతలను అప్పగించి ఆ సంస్థ ప్రతినెల పీఎఫ్, ఇతర ఖర్చుల నిమిత్తం కొంత డబ్బులను మినహాయించి మిగిలిన రూ.7000లను ఒక్కొక్క డ్రైవర్‌కు చెల్లిస్తోంది. ఈ డబ్బులు కూడా సకాలంలో చెల్లించకపోవటంతో పలువురు డ్రైవర్లు మానేశారు. కాగా దేవస్థానం పర్మినెంట్ డ్రైవర్లకు వివిధ పనులను అప్పగిస్తున్నారని తెలుస్తోంది. కాగా రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ వద్ద బస్సులు అందుబాటులో లేనందున ఆలయానికి వచ్చే భక్తులు గంటలు తరబడి దేవస్థానం బస్సులు కోసం పడిగాపులు పడుతున్నారు.

# అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

## మెంటల్ ఎబిలిటి

**(1 - 5):** ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

**1. 'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

**2. 'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

**3. 'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

**4. 'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

**5. MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

**6. 4, 22, 108, 430, 1288, ------------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


**7. 8, 3, 2, 3, 10, --------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

**8. 10, 9, 20, 57, 232, ----------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

**9. 85, 40, 69, 54, 72, 14, 56, ----------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

**10. 13, 18, 31, 49, 80, --------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

**11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

**12. a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

**13. a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

**14. UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE

**15. AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

**16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

**17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

**(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి**

**18.** ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

**19.** ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

**20.** ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

**21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

**22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు



Panditi Meenakshi Pavan
Senior Faculty

## Competitive Exams Special

**(23 - 25):** A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

**23. A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

**24. Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

**25. M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

**26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

**27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


**28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

**29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**

| | | |
|---|---|---|
| 5 | 9 | 17 |
| 32 | 63 | 125 |
| 86 | 171 | ? |


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

**30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)




పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

**31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B

**32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E

**33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K


**34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J

**35. కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A

**36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

**37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

**38.**




**పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?**
ఎ) C బి) A సి) E డి) F

**39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F

**40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45

**41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై

**42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు

**43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
**8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9**
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు

**44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 13) బి | 21) సి | 29) సి | 37) ఎ |
| 1) బి | 7) సి | 14) ఎ | 22) ఎ | 30) ఎ | 38) డి |
| 2) ఎ | 8) ఎ | 15) సి | 23) సి | 31) బి | 39) ఎ |
| 3) సి | 9) డి | 16) బి | 24) డి | 32) డి | 40) ఎ |
| 4) ఎ | 10) బి | 17) సి | 25) బి | 33) ఎ | 41) సి |
| 5) ఎ | 11) బి | 18) డి | 26) ఎ | 34) సి | 42) ఎ |
| 6) బి | 12) ఎ | 19) సి | 27) సి | 35) డి | 43) సి |
| | | 20) బి | 28) ఎ | 36) బి | 44) బి |

## ఉద్యోగాలు

### ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 30
**విభాగాలవారీ ఖాళీలు:** ఆక్చ్యూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
**అర్హత:** 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్‌ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
**ఎంపిక:** ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
**ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** అక్టోబరు 4న
**ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు:** విజయవాడ, హైదరాబాద్
**ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు:** హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
**దరఖాస్తు ఫీజు:** రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 5
**వెబ్‌సైట్:** www.irdai.gov.in

### ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 80
**ట్రేడ్స్ వారీ ఖాళీలు:** ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**వయసు:** జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
**అర్హత:** అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
**ఎంపిక:** అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 24
**చిరునామా:** Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
**వెబ్‌సైట్:** www.npcil.nic.in

## అడ్మిషన్స్

### యుసిఇఒయు


ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
**ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ:** ఆగస్టు 30
**వెబ్‌సైట్:** www.uceou.edu

### ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
**కోర్సు వ్యవధి:** రెండేళ్లు
**అర్హత:** డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
**ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** అక్టోబరు 31
**వెబ్‌సైట్:** www.efluniversity.ac.in

# చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. **తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?**
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. **ఈల్ అనేది ఒక ..............**
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. **కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?**
ఎ) ఎల్ఫిడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. **కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?**
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. **వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?**
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. **కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?**
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. **కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.**
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. **పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?**
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. **ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?**
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. **'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?**
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. **'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?**
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. **కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?**
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. **'కానిబాల్స్' అంటే?**
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. **కింది వాటిలో జలచర క్షీరదం?**
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. **వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?**
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. **కింది వాటిలో అవశేష అవయవం?**
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. **'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. **చేప ప్రధాన విసర్జక పదార్థం?**
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. **కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?**
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

## జనరల్ స్టడీస్ - బయాలజీ

20. **కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?**
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. **చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?**
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. **ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?**
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. **కింది వాటిలో చేపల లక్షణం కానిది?**
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. **మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?**
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. **'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?**
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. **ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?**
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. **అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?**
ఎ) 18.5 కంటే తక్కువ బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. **కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?**
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్థిష్క మేరు ద్రవం
29. **చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?**
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. **కింది వాటిలో ఎగిరే చేప ఏది?**
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. **పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?**
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. **మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?**
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. **సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?**
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. **టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?**
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. **'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. **చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?**
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. **పాలలో ఉండే ప్రోటీన్ ఏది?**
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. **కింది వాటిని జతపరచండి.**
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. **మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?**
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. **'పెప్సిన్' అనేది ఒక ......**
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. **కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. **ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. **పాలలో లభించని పోషక పదార్థం?**
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. **హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?**
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. **వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ................**
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. **ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?**
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. **మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?**
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. **బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?**
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. **కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?**
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. **పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?**
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) సి | 9) డి | 17) డి | 25) ఎ | 34) బి | 43) సి |
| 2) ఎ | 10) బి | 18) ఎ | 26) ఎ | 35) డి | 44) డి |
| 3) ఎ | 11) డి | 19) బి | 27) సి | 36) ఎ | 45) బి |
| 4) ఎ | 12) డి | 20) డి | 28) సి | 37) డి | 46) ఎ |
| 5) డి | 13) డి | 21) ఎ | 29) డి | 38) బి | 47) బి |
| 6) బి | 14) డి | 22) బి | 30) బి | 39) డి | 48) ఎ |
| 7) సి | 15) సి | 23) ఎ | 31) ఎ | 40) బి | 49) బి |
| 8) ఎ | 16) ఎ | 24) సి | 32) ఎ | 41) సి | 50) డి |
| | | | 33) సి | 42) సి | |

## ఉద్యోగాలు

### షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్‌**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
**మొత్తం ఖాళీలు:** 40
**కోర్సు ఫీజు:** రూ.4,50,000
**క్యాంపస్:** ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
**కోర్స్ ప్రారంభం:** అక్టోబరు 1 నుంచి
**అర్హత:** ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
**ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ టెస్ట్:** సెప్టెంబరు 9న
**పరీక్ష కేంద్రాలు:** ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
**దరఖాస్తు ఫీజు:** రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 23
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 25
**వెబ్‌సైట్:** www.shipindia.com

### ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 23
**పోస్టుల వారీ ఖాళీలు:** ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
**విభాగాలు:** అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
**వయసు:** ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
**ఇంటర్వ్యూలు:** సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
**వేదిక:** ESIC - PGIMSR & MC, Joka, Kolkata
**వెబ్‌సైట్:** www.esic.nic.in

### జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

**ఖాళీలు:** 90
**అర్హత:** బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**స్టయిపెండ్:** నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

**ఖాళీలు:** 30
**అర్హత:** డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**స్టయిపెండ్:** నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32

**అర్హత:** రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**స్టయిపెండ్:** ప్రభుత్వ నిబంధనల మేరకు
**ఎంపిక:** అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 5
**చిరునామా:** The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

### ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
**పోస్టులు:** మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
**అర్హత:** పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
**దరఖాస్తు ఫీజు:** రూ.100
**ఇంటర్వ్యూలు:** మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
**వేదిక:** Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
**వెబ్‌సైట్:** www.moil.nic.in

# ఆక్వా సాగుకు కళ్లెం



- జోన్ల గుర్తింపునకు కార్యాచరణ ప్రణాళిక
- నెలాఖరులోగా గుర్తింపు పూర్తి
- సెప్టెంబర్ 1 నుంచి అవగాహన కార్యక్రమాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

జిల్లాలో అక్వా సాగును కట్టుదిట్టం చేస్తున్నారు. వ్యవసాయ భూముల మధ్యలో అక్వాసాగుకు అనుమతించరు. మొత్తం భూమిలో 60 నుంచి 70 శాతం మేరకు ఆక్వాసాగు ఉంటేనే వాటిని జోన్‌గా గుర్తిస్తారు. ఆక్వా జోన్ల గుర్తింపు ఆగస్టునెలాఖరుకు పూర్తికానున్నది. సెప్టెంబర్ ఒకటి నుంచి రైతులు, తదితరుల అభిప్రాయాలు సేకరిస్తారు. అక్వా జోన్ల పరిధిలో ఉండే వారికి సబ్సిడీలు, రుణాలు, బీమా మరెన్నో సదుపాయాలను కల్పించనున్నారు.

### వ్యవసాయనికి పనికిరాని భూముల్లోనే

ఉత్పత్తి తక్కువగా వచ్చే భూములు, పంటలు వేస్తే ఉత్పత్తికి అవకాశం లేని భూములను ఆక్వా జోన్‌లుగా పరిగణిస్తారు.

### 60 నుంచి 70 శాతం మేరకే

60 నుంచి 70 శాతం భూముల్లో ఇప్పటికే అక్వా సాగుబడి వున్న వాటిని మాత్రమే అక్వా చెరువులుగా మార్చాలి, నీటి ముంపు భూములు, లోతట్టు ప్రాంతాలతో పాటు కాలువలు, డ్రెయిన్లు తదితరాల పక్కన ఉన్న భూములను గుర్తించి, వాటిలోనే అక్వాసాగుకు అనుమతిస్తారు. సార వంతమైన వ్యవసాయ భూములను ఆక్వాసాగులోకి తీసుకు రాకూడదు. ఇందుకు సంబంధించిన కమిటీలో నిష్ణాతులు, సైంటిస్టులు చేసే సూచనల కనుగుణంగా అక్వా సాగు సాగాలి.

### జిల్లాలో ఏయే మండలాల్లో ..

కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, మండవల్లి మండలాల పరిధిలో 49,645 హెక్టార్ల భూమి ఉంది, ఇందులో వ్యవసాయం కింద 19,695 హెక్టార్లు, అక్వా 30,063 హెక్టార్లు ఉంది. అంటే 60.55 శాతం ఆక్వా సాగు కింద ఉంది. నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాల పరిధిలో 51044 హెక్టార్ల భూమి వుంది. అందులో వ్యవసాయం, 25,232, ఆక్వా సాగు కింద 5393 హెక్టార్లు మాత్రమే ఉంది. మొత్తం భూమిలో 10.56 శాతం అక్వా సాగు ఉంది. మచిలీపట్నం, బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన మండలాల పరిధిలో 1,26,175 హెక్టార్ల భూమిలో 55,504 హెక్టార్లు వ్యవసాయం, 15,597 హెకార్లు అక్వా ఉంది. 12.30 శాతం ఆక్వా సాగు వుంది. గుడివాడ(రూరల్), నందివాడ, పెదపారుపూడి, బాపులపాడు మండలాల పరిధిలో 31,815 హెక్టార్ల భూమిలో 13,783 హెక్టార్లు వ్యవసాయం, అంతే విస్తీర్ణం ఆక్వా ఉంది.

మొత్తం 43.32 శాతం భూమి ఆక్వా సాగు కింద ఉంది. ఈ గణాంకాల మేరకు నెలాఖరులోగా ఆక్వా జోన్ల గుర్తింపును పూర్తి చేస్తారు.

### అనుమతులు సులభం

ఆక్వా జోన్లుగా గుర్తించిన ప్రాంతాలలో మీ సేవా ద్వారా ముందుగానే అనుమతి పొందవచ్చు. దరఖాస్తు రోజునే విద్యుత్ కనెక్షన్ ఇస్తారు. ప్రభుత్వ ఫిషరీస్ విధివిధానాల మేరకు సబ్సిడీ ఇస్తారు. అక్వా జోన్లకు సరైన రోడ్లు వేస్తారు. విద్యుత్ సరఫరా లైన్లు, నీటి సరఫరా, శుభ్రమైన నీటి సరఫరా, డ్రెయిన్ సౌకర్యం, ఆక్వా క్లినిక్ క్లస్టర్ యూనిట్ల మంజూరు మొబైల్ ల్యాబ్‌లు, ప్యాకింగ్ షెడ్లు, చిల్లింగ్ ప్లాంట్లు, ఐస్ ప్లాంట్లు, మార్కెటింగ్, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. మొదటి పంటకు సబ్సిడీతో కూడిన ఫీడ్, సీడ్, ఇన్‌పుట్స్ ఇస్తారు. వారంలో బ్యాంకు రుణం కల్పిస్తారు.

### సెప్టెంబరు 1 నుంచి అవగాహన కార్యక్రమాలు

సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 15 వ తేదీ వరకు వ్యవసాయదారులు, ఆక్వాసాగుదారులు, తదితరులతో సమావేశాలు నిర్వహిస్తారు. సమావేశాల మినిట్స్‌ను నమోదు చేస్తారు. మొత్తం సమావేశాలను వీడియో తీస్తారు. రైతులు చెప్పిన అభిప్రాయాలను ఫొటోలు కూడా తీస్తారు. 16 నుంచి 18 వ తేదీ వరకు మ్యాప్‌లను పరిశీలించి, సర్వే చేస్తారు. 19వ తేదీ నుంచి 22 వరకు నిపుణుల కమిటీలు, జిల్లాస్థాయి కమిటీలు సమావేశమై అక్వా జోన్లను ఖరారు చేస్తాయి. సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు పది రోజుల పాటు జోన్ల డ్రాఫ్ట్ నివేదికను ప్రకటిస్తారు. అక్టోబర్ 24 నుంచి 26 వ తేదీ వరకు జిల్లాలో గుర్తించిన అక్వాజోన్లపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు.

# కాయ్ రాజా కాయ్

## పశ్చిమాన నంద్యాల ఉప ఎన్నికపై పందేల జోరు



**కంచికచర్ల:** కాయ్ రాజా కాయ్ అంటూ నంద్యాల ఉప ఎన్నికపై జిల్లాలో పశ్చిమాన బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి. ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు బెట్టింగురాయళ్లు ఫోన్ల ద్వారా పందేలు కాయిస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నికను తెలుగుదేశం, వైపీసీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ నంద్యాలలోనే మకాం వేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నిక ఉత్కంఠభరితంగా మారడంతో బెట్టింగు రాయుళ్ల హుషారు అంతా ఇంతా కాదు. తెలుగు దేశం అభ్యర్థి విజయం సాధిస్తే రూపాయికి రూపాయి, వైసీపీ గెలిస్తే రూపాయికి రూపాయిన్నర ఇచ్చేటట్టుగా పందాలు జరుగుతున్నాయి. లక్షల్లో పందేలు కాస్తున్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడి బెట్టింగు రాయళ్ల కొందరు, మంగళగిరి మండలం తాడేపల్లి వెళ్లి పందేలు కాశారు. నమ్మకస్తుడైన, బలమైన మధ్యవర్తి దగ్గర సొమ్ములు ఉంచుతున్నారు. తమ అభ్యర్థి తప్పక విజయం సాధిస్తాడన్న గట్టి నమ్మకంతో టీడీపీ అనుకూల వర్గాలు ఉన్నాయి.

గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ వైసీపీ తరపున పందేలు కాసేవారు కొద్దిగా జంకుతున్నారు. 2009 ఎన్నికల్లో వల్లభనేని వంశీమోహన్, లగడపాటి రాజగోపాల్‌లపై భారీగా పందేలు జరిగాయి. అప్పట్లో టీడీపీ అనుకూలంగా పందెం కాసిన వారందరూ తీవ్రంగా నష్టపోయారు.

2014 ఎన్నికల్లో కూడా ఒక మాదిరిగా పందేలు జరిగాయి. అభ్యర్థుల గెలుపు ఓటములపై, ప్రభుత్వం ఏర్పాటుపై పందాలు జరగ్గా, వైసీపీ తరుపు వారు ఓడిపోయారు. ఈ పందేలు రెండు పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది.

### తెలుగు మాధ్యమం

# కొనసాగింపునకు చర్యలు

## మునిసిపల్ డైరెక్టర్ కన్నబాబు హామీ : ఫ్యాప్టో

**విజయవాడ సెంట్రల్ :** తెలుగు మాధ్యమాన్ని మున్సిపల్ స్కూల్స్‌లో కొనసాగింపునకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ డైరెక్టర్ కె. కన్నబాబు హామీ ఇచ్చారని ఫ్యాప్టో చైర్మన్ పి. బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి. హృదయరాజులు తెలిపారు. కార్పొరేషన్, మున్సిపల్ పాఠశాలలు, టీచర్ల సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం ఫ్యాప్టో నేతలు మున్సిపల్ డైరెక్టర్ కె. కన్నబాబును డీఎంఏ కార్యాలయంలో కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంగ్లీషు మీడియం మాత్రమే కొనసాగించాలనే జీవో నెంబరు 14ను రద్దు చేయాలని ఫ్యాప్టో కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామని డైరెక్టర్ తెలిపారన్నారు. 872 పండిట్, పీఈటీ అప్‌గ్రేడ్ పోస్టుల పదోన్నతులను, ఇతర స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు, అంతర్ జిల్లా మున్సిపల్ టీచర్ల బదలీలను ఆగస్టు నెలాఖరులోపు షెడ్యూల్‌ను జారీ చేసి పూర్తి చేస్తామన్నారని తెలిపారు. ఈచ ర్చల్లో అడిషనల్ డైరెక్టర్ శివపార్వతి, కన్సల్‌టెంట్ చిట్టిబాబు, ఫ్యాప్టో నేతలు జోసఫ్ సుధీర్‌బాబు, ఐ.వెంకటేశ్వరరావు, ఎన్. రఘురామిరెడ్డి, ఈ. షణ్ముర్తి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు ఆఖరులో బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు

**లబ్బీపేట స్పోర్ట్స్ :** జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు చివరి వారంలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ సీనియర్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాక్సింగ్ సంఘం కార్యదర్శి కె.వి. చైతన్య కుమార్ తెలిపారు. విశాఖలో ఇటీవల జరిగిన రాష్ట్ర బాక్సింగ్ సంఘ సర్వసభ్య సమావేశంలో జిల్లాకు సీనియర్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్ నిర్వహించే బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కోచ్ కేవీఎస్ కృష్ణ మరణాంతరం కోచ్‌గా ఇస్సాక్ ను అసోసియేషన్ తరపున నియమించినట్లు తెలిపారు. ఇప్పుడు ఎవరో వచ్చి బాక్సింగ్ సంఘం తమదేనని ప్రకటించడం అవాస్తవ మని, శాప్‌కు, ఒలంపిక్ సంఘానికి తమ సంఘ పత్రాలను అందజేశామని తెలిపారు.

## ఎస్ఆర్ఆర్‌లో బీఏ ఉర్దూ మీడియం

**గుణదల :** ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం నుంచి బీఏ ఉర్దూ మీడియం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెలగా జోషి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏలో ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్ గ్రూప్ విభాగంలో చేరగోరు అభ్యర్థులు ఇంటర్ ఉర్దూ మీడియంలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. లేదా కనీసం ఇంటర్మీడియట్ సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూలో ఇంటర్ పాసై ఉన్న వారు బీఏ ఉర్దూ మీడియంలో చేరేందుకు అర్హులని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9603227727 సెల్‌కు ఫోన్‌చేసి పి.శ్రీనివాస్‌ను వివరాలు అడిగి తెలుసుకోవాలని సూచించారు.

# దర్శనీయ ప్రదేశం చల్లపల్లి

- కార్యకర్తల శ్రమ వెలకట్టలేనిది
- స్వచ్ఛ ఆంధ్ర మిషన్ సభ్యుడు డీఆర్కే ప్రసాద్

**చల్లపల్లి :** స్వచ్ఛ కార్యకర్తలు వెలకట్టలేని శ్రమతో దేశవ్యాప్త గుర్తింపునొందిన స్వచ్ఛ చల్లపల్లి దర్శనీయ ప్రదేశంగా మారుతోందని స్వచ్ఛ చల్లపల్లి రథసారధి, స్వచ్ఛ ఆంధ్రమిషన్ రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యుడు డాక్టర్ డీఆర్కే ప్రసాద్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రమిషన్ బృంద సభ్యులతో ఆయన పద్మావతి హాస్పటల్‌లోని ఆడిటోరియంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వెయ్యి రోజులు పైబడిన స్వచ్ఛ ఉద్యమాన్ని సవివరంగా తెలియజేశారు. ఒకనాటి అధ్వాన రహదారులు, బహిరంగ మలవిసర్జన వేదికలు నేడు సుందర ప్రాంతాలుగా రూపాంతరం చెందిన విధానాన్ని, కార్యకర్తల శ్రమను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చూపించారు. డీఆర్కే మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ సహకారంతో స్వచ్ఛ కార్యకర్తల అమూల్య సేవలతో చల్లపల్లి అద్భుతమైన గ్రామంగా మారుతోందనీ, ఎందరో దాతల సహకారం లభిస్తోందని తెలిపారు. చేతిసంచుల వాడకంపై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు. చల్లపల్లిలోని మండలి బుద్ధప్రసాద్ ప్రోత్సాహం, డాక్టర్ గురవారెడ్డితోపాటు ఎందరో ప్రము ఖులు, దాతలు స్వచ్ఛ చల్లపల్లికి తమవంతు చేయూత అందించారనీ, మన కోసం మనం ట్రస్ట్ ద్వారా అభివృద్ధి, సందరీకరణ పనులు చేపట్టినట్లు డీఆర్కే వివరించారు. బృంద సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు. పవర్‌పాయింట్ ప్రజం టేషన్ తర్వాత పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు పైడిపాముల కృష్ణకుమారి, సర్పంచ్ కట్టా పద్మావతి, ప్రాతూరి విద్యాసాగర్, కార్యదర్శి బి.ప్రసాద్, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.



సభ్యులతో మాట్లాడుతున్న స్వచ్ఛ చల్లపల్లి రథసారథి డీఆర్‌కే ప్రసాద్

### స్ఫూర్తిదాయకం



చల్లపల్లి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. ఈ చైతన్యం జిల్లా అంతటా వ్యాప్తి చెందాలి. స్వచ్ఛ చల్లపల్లి ఆలోచనే ఎంతో గొప్పది. స్వచ్ఛ చల్లపల్లి ద్వారా తాము తెలుసుకున్న అనుభవాన్ని గ్రామాల అభ్యున్నతికి ఉపయోగించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషిచేస్తాం.

ఎల్. వెంకటేశ్వరరావు, ( స్వచ్ఛాంధ్ర మిషన్ ప్రతినిధి)

## స్వచ్ఛ ఆంధ్ర మిషన్ బృందం సందర్శన

**చల్లపల్లి :** స్వచ్ఛ చల్లపల్లిని స్వచ్ఛ ఆంధ్రమిషన్ బృంద సభ్యులు శుక్రవారం సందర్శించారు. విజయవాడలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కన్సల్టెంట్లు ప్రత్యేక బస్సులో చల్లపల్లి వచ్చారు. స్వచ్ఛ ఆంధ్రమిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, కార్యదర్శి పాతూరి బృంద సభ్యులను చల్లపల్లి తీసుకు వచ్చారు. వీరు తొలుత స్థానిక ఎన్టీఆర్ పార్కును సంద ర్శించారు. అక్కడి నుంచి డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలను, ప్రధాన రహదారుల మీదుగా బైపాస్ రోడ్డు, దళితవాడ, అక్కడి నుంచి నాగాయలంక రోడ్డు, బస్టాండ్, బందరు రోడ్డుల మీదుగా పద్మావతి హాస్పటల్ రోడ్డుకు చేరుకున్నారు. రహదారి పక్కన నాటిన మొక్కలు, నాటిన మొక్కలు, స్వచ్ఛ కార్యకర్తలు శుభ్రపరచిన ప్రాంతాలను పరిశీలించారు. పద్మావతి హాస్పటల్ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా నిర్మించిన భూగర్భ డ్రెయినేజీని పరిశీలించారు. చల్లపల్లి జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, సర్పంచ్ పద్మావతి, కార్యదర్శి ప్రసాద్, ఉపసర్పంచ్ నాని, డాక్టర్ గోపాలకృష్ణయ్య, ధనలక్ష్మి, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ బృంద ప్రముఖుడు వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.



గంగులవారిపాలెం రోడ్డులో భూగర్భ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర మిషన్ బృంద సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు

# దినఫలాలు

## అదృష్టసంఖ్యలు : 1,8

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

**మిథునరాశి: (మే21-జూన్21):** ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

**సింహరాశి: (జూలై24-ఆగస్టు23):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

**కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబరు23):** ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

**తులారాశి: (సెప్టెంబరు24-అక్టోబరు23):** పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

**వృశ్చికరాశి: (అక్టోబరు24-నవంబరు22):** వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

**ధనూరాశి: (నవంబరు23-డిసెంబరు21):** రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

**మకరరాశి(డిసెంబరు22-జనవరి21):** పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తిచేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

**మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20):** చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# సినిమా గైడ్

| | |
|---|---|
| అలంకార్ | ఆన్‌బెలి |
| అన్నపూర్ణ | నేనేరాజు నేనేమంత్రి |
| అప్సర | జయ జానకి నాయక |
| శ్రీదుర్గాకళామందిర్ | రౌడీఇన్‌స్పెక్టర్ |
| జయరామ్ | నక్షత్రం |
| కళ్యాణచక్రవర్తి | దండుపాళ్యం-2 |
| కపర్థి | ఫిదా |
| నవరంగ్ | ఆన్‌బెలి |
| నీలిమ | జయ జానకి నాయక |
| రాజ్ | ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి |
| రామ్‌గోపాల్ | ఆనందోబ్రహ్మ |
| రాజకుమారి | ఆనందోబ్రహ్మ |
| రాఘవేంద్ర | ఆనందోబ్రహ్మ |
| స్వర్ణప్యాలెస్ | ప్రతిక్షణం |
| శకుంతల | నిన్నుకోరి |
| శైలజ | లై |
| శ్రీనివాసమహల్ | నేనేరాజు నేనేమంత్రి |
| స్వాతి | ఆనందోబ్రహ్మ |
| సౌమ్య | జయ జానకి నాయక |
| వెంకటేశ్వరప్యాలెస్ | ఆనందోబ్రహ్మ |
| వెంకటస్వర్ణ ప్యాలెస్ | దర్శకుడు |
| యువరాజ్ | ఆనందోబ్రహ్మ, జయజానకి నాయక, నేనేరాజు నేనే మంత్రి |

**పాయకాపురం**

| | |
|---|---|
| రవీంద్ర సినిమాస్ | ఆనందోబ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక |
| స్వర్ణలక్ష్మి | జయ జానకి నాయక |
| శ్రీవెంకటేశ్వరడీలక్స్ | ప్రతిక్షణం |

**పటమట**

| | |
|---|---|
| దుర్గామహల్ | నేనేరాజు నేనేమంత్రి |
| రామకృష్ణ | లై |
| వినాయక్ | జయ జానకి నాయక |
| విజయలక్ష్మి (కానూరు) | జయ జానకి నాయక |

**పోరంకి**

| | |
|---|---|
| బాలాజీ సినీవిల్లా | ఆనందోబ్రహ్మ |
| వెంకటకృష్ణ | నేనేరాజు నేనేమంత్రి |
| శ్రీనివాస | జయ జానకి నాయక |

**కంకిపాడు**

| | |
|---|---|
| శ్రీవిజయలక్ష్మి | ఆనందోబ్రహ్మ |
| శ్రీచంద్ర | జయ జానకి నాయక |
| శ్రీరామచంద్ర | నేనేరాజు నేనేమంత్రి |

**గన్నవరం**

| | |
|---|---|
| శాంతి | జయ జానకి నాయక |
| శ్రీవెంకటేశ్వర | నేనేరాజు నేనేమంత్రి |

**ఇబ్రహీంపట్నం**

| | |
|---|---|
| బాలాజీ | జయ జానకి నాయక |
| శ్రీవెంకటేశ్వరడీలక్స్ | నేనేరాజునేనేమంత్రి |
| శివకృష్ణ(కొండపల్లి) | జయ జానకి నాయక |

**ఊర్వశీ ఐనాక్స్:** ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జయ జానకి నాయక, లై, ఆన్‌బెలి

**మిరజ్ సినిమాస్:** ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్ బెలి, జయ జానకి నాయక

**ప్రైస్ట్రిన్:** ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై

**పీవీఆర్ సినిమాస్:** ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెలి, ఫిదా

**క్యాపిటల్ సినిమాస్:** ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెలి, ఫిదా, టాయిలెట్, డన్‌కిర్క్, విక్టరీ హౌస్

**ఎల్‌ఈపీఎల్‌ఐనాక్స్:** ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెలి, ఫిదా

## బ్రాయిలర్ ధరలు

| అమరావతి (రూపాయల్లో) | | వెన్‌కాబ్ (రూపాయల్లో) | |
|---|---|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 91, 99, 110 | ఫారం ధర | 84 |
| చికెన్ విత్ స్కిన్ | 176 | రిటైల్ ధర | 99 |
| చికెన్ స్కిన్‌లెస్ | 186 | చికెన్ విత్ స్కిన్ | 139 |
| | | చికెన్ స్కిన్‌లెస్ | 163 |

## నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

## బులియన్

| | |
|---|---|
| బిస్కెట్ (100 గ్రా) | రూ.3,01,000 |
| బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా) | రూ.27,900 |
| వెండి (కిలో) | రూ.40,300 |
| వెండి (10 గ్రా) | రూ.403 |

# రాతి క్వారీల్లో నిబంధనల ఉల్లంఘన

**కంచికచర్ల:** రాతి క్వారీల్లో ఎక్కువ శాతం నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, బ్లాస్టింగ్ సమయంలో తగిన రక్షణ ఏర్పాట్లు లేవని జాతీయ గనుల శాఖ ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. పరిటాల పరిధిలోని రాతి క్వారీల్లో అక్రమంగా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ జరుగుతోందంటూ ఆ గ్రామానికి చెందిన వైసీపీ నేతలు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే! డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ విజయకుమార్, డిప్యూటీ డైరెక్టర్లు ముఖేష్‌కుమార్ సిన్హా, ఎ.రాంబాబు, శ్రీనివాసశర్మ శుక్రవారం ఇక్కడికి వచ్చారు. రాతి క్వారీలకు వెళ్లి నిశితంగా పరిశీలించారు. డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మొత్తం 97 రాతి క్వారీలున్నాయని, ఎక్కువ శాతం వాటిల్లో నిబంధనలు అమలుకావడం లేదని, లీజుదారులు ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. బ్లాస్టింగ్‌కు వినియోగించే పేలుడు పదార్థాలను లైసెన్సు కలిగిన ఆథరైజ్డ్ డీలర్ వద్దే తీసుకోవాలన్నారు. క్వారీల్లో బ్లాస్టింగ్‌కు 7.5 మీటర్ల లోతు మాత్రమే తవ్వాలని, ఇక్కడ మాత్రం 20 మీటర్ల లోతుకు పైగా తవ్వుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కొండపైకి ఎక్కేందుకు రోప్ (బలమైన తాడు) వినియోగించడం సరికాదని, ఎక్కి, దిగడానికి వీలుగా మెట్ల మాదిరి బెంచీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ జియాలజిస్టు ఎం.వెంకటరత్నం, సర్వేయర్ శ్రీధర్, ఆర్ఐ నాగుల్‌మీరా ఉన్నారు.

# సిటీ డైరీ

**పంపిణీ**
**విషయం:** విద్యార్థులకు పుస్తకాలు, బెల్టులు, టైలు పంపిణీ
**సమయం:** ఉదయం 9 గంటలకు
**వేదిక:** సంజయ్ గాంధీ స్కూల్, చెక్ పోస్ట్ సెంటర్

**ప్రారంభం**
**విషయం:** మొబైల్ షోరూమ్ ప్రారంభం
**సమయం:** ఉదయం 9 గంటలకు
**వేదిక:** ఏలూరు రోడ్డు, రామమందిరం వద్ద

**సెమినార్**
**విషయం:** ట్రీ ప్లాంటేషన్‌పై జాతీయ సెమినార్
**సమయం:** ఉదయం 10 గంటలకు
**వేదిక:** హోటల్ మురళీఫార్చ్యూన్

**పోటీలు**
**విషయం:** ఆటల పోటీలు
**సమయం:** ఉదయం 11 గంటలకు
**వేదిక:** చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, పటమట

**అవగాహన**
**విషయం:** హిమోఫిలియాపై అవగాహన
**సమయం:** మధ్యాహ్నం 12 గంటలకు
**వేదిక:** వాసవ్య నర్సింగ్ హోమ్, బెంజ్ సర్కిల్

**వార్షికోత్సవం**
**విషయం:** సమతా సేవా సమితి 6వ వార్షికోత్సవం
**సమయం:** సాయంత్రం 6.15 గంటలకు
**వేదిక:** సంగీత కళాశాల



మహా మండపాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న జాయింట్ సీపీ బి.వి.రమణకుమార్, డీసీపీ క్రాంతి రాణా టాటా

# దుర్గగుడి అభివృద్ధి పనుల పరిశీలన

**వన్‌టౌన్:** దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో వచ్చే నెలలో జరగనున్న దసరా మహోత్సవాలను పురస్కరించుకొని జరుగుతున్న అభివృద్ధి పనులను నగర జాయింట్ పోలీస్ కమిషనర్ బి.వి.రమణకుమార్, డీసీపీ క్రాంతి రాణా టాటా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ, డీసీపీ కాలినడకన కనకదుర్గ నగర్ నుంచి కొండపైకి వెళ్లారు.

ఈ సందర్భంగా మహామండపం దిగువ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మహామండపంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన లిఫ్టుల పనుల గురించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్ల మార్గాన కొండపైకి వెళ్లి భక్తులకు కావలసిన ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు వారికి ఆశీర్వచన మండపంలో అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. తిరిగి కాలినడకన మహామండపంలో ఉన్న దుకాణాలు, క్యూలను పరిశీలించారు. ఏసీపీ, ఆలయ అధికారులు, వన్‌టౌన్ సీఐ, ఎస్సైలు ఉన్నారు.

# నిరుద్యోగులకు 'మెప్మా' ఉచిత శిక్షణ, ఉపాధి

**పటమట:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన, 18 నుంచి 35 సంవత్సరాలలోపు నిరుద్యోగ యువతకు అకౌంట్స్ కంప్యూటర్, టాలీ, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రాజెక్టు ఆఫీసర్ యు.వి.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రూట్స్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. స్వరాజ్య మైదానం పక్కన ఉన్న కృష్ణవేణి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో త్వరలో శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9849545117 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# పెన్షనర్ల జిల్లా విస్తృత సమావేశం రేపు

**విజయవాడ:** జిల్లా స్థాయి పెన్షనర్ల జనరల్ బాడీ సమావేశం ఈ నెల 20న నిర్వహించనున్నట్లు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఏపీఆర్‌పీఏ) కమిటీ అధ్యక్షుడు తెనాలి ప్రభుదాసు, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎస్.శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అసంఘటిత రంగాలకు సంబంధించి అతి తక్కువ పెన్షన్ పొందుతున్న పెన్షన్‌దారులు, ఆర్టీసీ, డెయిరీ, కొండపల్లి ఏపీహెచ్ఎంఈఎల్, బందరు బీఈఎల్, చక్కెర పరిశ్రమ, ఉయ్యూరు కేసీపీ తదితర రంగాలపై చర్చించనున్నట్లు చెప్పారు.

# భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**నందివాడ:** బుడమేరు ఆధునికీకరణ వల్ల భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణస్వామి డిమాండ్ చేశారు. పుట్టగుంటలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్లక్రితం రైతుల భూములు సేకరించి బుడమేరు ఆధునికీకరణ పనులు చేశారు. నిర్వాసిత రైతులకు పరిహారం ఇప్పటి వరకు ఇప్పించలేదన్నారు. రైతు సంఘం నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, మురాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఉత్పత్తుల ఆహారంతో ఆరోగ్యం

## మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

సేంద్రియ ఎరువులతో ఉత్పత్తి అయిన ఆహారమే ఆరోగ్యానికి మేలు అని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గో -సంజీవని, ఆవులు-ఎడ్లు-సుళ్ళు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం రామా ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలల్లో ఆరోగ్యంపై బాగా అవగాహన కలిగినప్పటికీ, ఇంకా మధుమేహం, ఇతర జబ్బులు వెంటాడుతున్నాయన్నారు. దీనికి కారణం ఆహారపు అలవాట్లలో లోపమేనన్నారు. ఆయుర్వేదం, హోమియో, నాటు వైద్యాలపై అనుమానాలు,. అపోహలు ఉండడం సరికాదని తెలిపారు. ముఖ్యంగా రైతులు గో సంజీవని పుస్తకం ద్వారా ఆరోగ్యపరమైన అనేక అంశాలు తెలుసుకోవచ్చునన్నారు. రచయిత ములగలేటి శివరామ్, ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, గొట్టిపాటి సత్యవాణి, జిల్లా డీఎల్‌డీఏ చైర్మన్ అనిల్, ఏపీఎల్‌డీఏ సీఈవో డాక్టర్ కొండలరావు, కిసాన్ సంఘ్ సభ్యుడు కుమారస్వామి, ప్రకాశం జిల్లా ఏపీఎల్‌డీఏ సభ్యుడు అవనీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పుస్తక రచయితలు రెండు పుస్తకాలలోని అంశాలను విశ్లేషించారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మంత్రి మాణిక్యాలరావు తదితరులు

### అభినందన



చలనచిత్ర వాణిజ్య మండలి సంయుక్త కార్యదర్శిగా మిక్కిలినేని సుధాకర్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనను మాజీ కార్యదర్శి బేకరి ప్రసాద్ అభినందించారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

### రైల్వే మేజిస్ట్రేట్ రామచంద్రరావు

**రైల్వేస్టేషన్:** చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రైల్వే కోర్టు మేజిస్ట్రేట్ ఎ.రామచంద్రరావు పేర్కొన్నారు. రైల్వే కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. చట్టాలపై అవగాహన ఉంటే నేరాలు కూడా తగ్గుతాయని తెలిపారు. రైల్వేస్టేషన్‌లో అనధికారికంగా ఆహార పదార్థాల విక్రయం, టికెట్‌లేని ప్రయాణం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం నేరం అన్నారు. సదస్సులో పీటీసీ సువర్ణరాజు, న్యాయవాదులు, హాకర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## టెన్నిస్‌లో జయంత్‌కు బాలుర చాంపియన్ షిప్

**లబ్బీపేటస్పోర్ట్స్:** గుంటూరులో జరిగిన ఇండిపెండెన్స్ కప్ స్టేట్ లెవల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో నగరానికి చెందిన జయంత్ బాలుర చాంపియన్ షిప్‌ను సాధించాడు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో డీఎస్‌ఏ కోచ్ వై.శివరామకృష్ణ వద్ద శిక్షణ పొందుతున్న జయంత్ అండర్- 14 బాలుర విభాగంలో ఈ చాంపియన్ షిప్‌ను గెలుపొందాడు. ఈ సందర్భంగా జయంత్‌ను డీఎస్‌డీవో బి.శ్రీనివాస్ అభినందించారు.



జయంత్‌ని అభినందిస్తున్న డీఎస్‌డీవో , కోచ్

## త్వరలో ఎంజీ రోడ్డులో క్రాక్స్ నూతన స్టోర్

**లబ్బీపేట:** అంతర్జాతీయ ఫుట్‌వేర్ బ్రాండ్ క్రాక్స్ తమ నూతన స్టోర్‌ను నగరంలోని ఎంజీ రోడ్డులో ప్రారంభిస్తున్నట్లు సంస్థ సీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్టోర్‌లో విస్తృత శ్రేణిలో ఫ్లాట్స్, లోఫర్, స్నీకర్లు, ఫ్లిప్‌ఫ్లాప్స్‌తో పాటుగా క్రాక్స్ సిగ్నేచర్ ట్రేడ్‌మార్క్ క్లాగ్స్ ప్రదర్శిస్తామని, అంతర్జాతీయంగా ఫుట్‌వేర్‌లో క్రాక్ పేరుపొందిందని తెలిపారు. మహిళలు, పురుషులతో పాటు చిన్నారులకు ఫుట్‌వేర్ లభిస్తుందని తెలిపారు. మౌల్డెడ్ ఫుట్‌వేర్, క్రాక్ షూస్‌లో క్రాస్‌లైట్ మెటీరియల్ ఉంటుందని తెలిపారు.

## వృక్ష రక్షణ





బెంజ్‌సర్కిల్ వద్ద ఫ్లైవోవర్‌నిర్మాణం కోసం ఎన్నో వృక్షాలను నరికేశారు. వీటిని తరలించే సాంకేతిక పరిజ్ఞానం ఉండి కూడా ఇలా నరికివేయడంపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన అనంతరం మిగిలి ఉన్న చెట్లను తరలించేందుకు చర్యలను చేపట్టారిలా.

## వృక్ష భక్షణ





మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు వెంబడి ఉన్న గృహాలతో పాటు పెద్ద వృక్షాలను కూడా నిలువునా కూల్చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఒకనాడు పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు వృక్షాలను తరలించిన అనుభవం ఉండి కూడా ఇలా నరికివేస్తుంటే ఎలా మిన్నకుండిపోతున్నారు?

# ఫొటోగ్రఫీ అకాడమీకి తోడ్పాటు

● ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్



సభలో పాల్గొన్న మండలి బుద్ధప్రసాద్, గోకరాజు గంగరాజు, విజయభాస్కర్, హరిశ్చంద్రప్రసాద్ తదితరులు

**విజయవాడ :** ఏపీ ఫొటోగ్రఫీ అకాడమికీ ప్రభుత్వం తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని అసెంబ్లీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. ఫొటోగ్రఫీ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అకాడమీ స్థాపకులైన భగవాన్‌దాస్‌కు నివాళులర్పిస్తూ, తన ప్రసంగాన్ని కొనసాగించారు. 1969లో తుపాను వచ్చినప్పుడు పత్రికలలో ఫొటోలు ప్రచురించిన తరువాతే ఆ ప్రాంతానికి ముఖ్యమంత్రులు, అధికారులు వచ్చి విపత్తు గురించి తెలుసుకున్నారన్నారు. ఛాయాచిత్రాలే భవిష్యత్ తరాలకు శాసనాలుగా నిలుస్తాయన్నారు. భవిష్యత్తులో అకాడమికి ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా సాయం అందించడానికి తాను ముందుంటానని ఆయన తెలిపారు. ప్రతిభావంతులైన ఛాయాచిత్రకారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం ఎప్పుడూ లభిస్తుందన్నారు. నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు, రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి సిఈవో విజయభాస్కర్, అకాడమి ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాసరెడ్డి తదితరులు సభలో ప్రసంగించారు. అనంతరం అకాడమి కోశాధికారి రావూరి విజ్ఞాన శర్మకు, హానరరీ ఫెలో ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమి అవార్డు 2017ను అందజేశారు. మాలక్ష్మి గ్రూప్ ఛైర్మన్ వై.హరిశ్చంద్రప్రసాద్, కల్చరల్ సెంటర్ సిఈవో ఇ.శివనాగిరెడ్డి, అకాడమి అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమి కార్యదర్శి గోళ్ల నారాయణరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మధురం.. హరికథాగానం



హరికథా గానం చేస్తున్న జయంతి సావిత్రి హరికథా భాగవతారిణి

**విజయవాడ కల్చరల్ :** కదిలి కదిలి చేసిన ఆధ్యాత్మిక ప్రక్రియలు కదలలేని ధ్యాన స్థితికి తీసుకువెళ్లడమే ఉపాసన అని హరికథా భాగవతారిణి జయంతి సావిత్రి అన్నారు. సత్యానారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ఆదిభట్ల నారాయణదాసు శిష్యప్రశిష్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదిభట్ల నారాయణదాసుని 154వ జయంతి ఉత్సవాలలో భాగంగా రెండవరోజు శుక్రవారం తిరుపతికి చెందిన జయంతి సావిత్రి భాగవతారిణి పాదుకా పట్టాభిషేకం హరికథను మధురంగా గానం చేసి శ్రోతలను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. పితృ వాఖ్య పాలకుడై రాజ్యాన్ని పాలిస్తున్నానని అహంకారం లేకుండా పాలన అంతా రామమయంగా భావించి ఫలమంతా రామునికి అర్పిస్తూ రామపాదుకలను సింహాసనంపై ఉంచి భరత ఖండాన్ని పాలించిన భరతుడు గొప్ప యోగి అని వర్ణిస్తూ పాదుకా పట్టాభిషేకంను గానం చేశారు. నగరానికి చెందిన వేపూరి శ్రీవాణి భాగవతారిణి - పార్వతీ కల్యాణం గానం చేశారు. వైజాగ్‌కు చెందిన 'కట్టాజేజి నారాయణ' భాగవతులు మహారథి కర్ణ కథను గానం చేశారు. కర్నూలుకు చెందిన పి.రవిప్రసాదు భాగవతులు శ్రీనివాస కల్యాణం కథను అత్యంత రమణీయంగా వినిపించి రంజింపజేశారు. అనంతరం హరికథా భాగవతారులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కోట సచ్చిదానంద శాస్త్రి భాగవతారులకు దివంగత నేత లక్ష్మీనారాయణ భాగవతుల స్మారక పురస్కారం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాశీకవి పాలపర్తి శ్యామలానందప్రసాద్, సంగీత విద్వాంసులు అన్నవరపు రామస్వామి, అక్కిరాజు సుందర రామకృష్ణశర్మ, మనమండ్ర వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

# సమస్యలపై స్పందించిన కవి జంధ్యాల

కరుణశ్రీ 106వ జయంతి సాహిత్య సభలో డాక్టర్ గుమ్మా సాంబశివరావు

**విజయవాడ కల్చరల్ :** సమకాలీన సంఘటనలన్నింటికీ విస్తృతంగా స్పందించిన ఏకైక కవి జంధ్యాల పాపయ్య శాస్త్రి అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, రసభారతి సాహితీ సంస్థ, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి కరుణశ్రీ 106వ జయంతి సాహిత్య సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కరుణశ్రీ సామాజిక స్పృహ అనే అంశంపై ఆయన మాట్లాడుతూ పాకీపిల్లమీద కవిత్వం రాసిన మొదటి కవి కరుణశ్రీ అన్నారు. సామాజిక ప్రబోధానికి తన సాహిత్యంతో దోహదం చేశారన్నారు. రక్తదానం, పరిమితి సంతానం లాంటి చిన్న చిన్న విషయాలు కూడా ఆయన కవిత్వంలో అనేక సమస్యలను స్పృశించారన్నారు. తాగటం తప్పు కాదని, పేదల రక్తం తాగటం కంటే ఈ మదువు తాగటం ఉత్తమమని చమత్కరిస్తూ అవినీతిపరులను ఉద్దేశించి విమర్శనాత్మకంగా చెప్పారని ఉదహరించారు.



మాట్లాడుతున్న సాహితీవేత్త పింగళి వెంకటకృష్ణారావు. సభలో గుమ్మా సాంబశివరావు, జి.వి.పూర్ణచంద్ తదితరులు

మరోక సాహితీవేత్త పింగళి వెంకట కృష్ణారావు కరుణశ్రీ - విజయశ్రీ రచనపై మాట్లాడుతూ భారతంలోని రాయబార ఘట్టాన్ని తీసుకొని ఆనాటి పాండవులను భారతీయులుగా, కౌరవులను బ్రిటీషువారిగా అంతర్లీనంగా పోల్చి స్వేచ్ఛ కోసం పోరాడే స్వాతంత్ర్య సంగ్రామాన్ని తన కవిత్వంలో చూపించారని తెలిపారు. గుంటూరు ప్రభుత్వ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి, జంధ్యాల మహతీశంకర్, కావూరి సత్యవతి, డాక్టర్ జి.వి.పూర్ణచంద్, పరదేశి బాబు పలు అంశాలపై ప్రసంగించారు. కొండపల్లి మాధవరావు జంధ్యాల పద్యాలు పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పొన్నలూరి లక్ష్మణరావు, గోళ్ల నారాయణరావులు కవులను సత్కరించి అభినందించారు.

## ఆర్టీసీకి మెగా ఊరట

● కృష్ణా పుష్కర ఖర్చు రూ. 29.50 కోట్లు విడుదల

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్‌టీసీ)కి మెగా ఊరట. కృష్ణా పుష్కరాలకు ఉచితంగా బస్సులు నడిపినందుకు, తాత్కాలిక బస్‌స్టేషన్ల నిర్మాణం తదితర నిర్వహణ ఖర్చు నిమిత్తం రూ. 20.50 కోట్ల విడుదలకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ప్రభుత్వానికి ఆర్టీసీ చెల్లించాల్సిన త్రైమాసిక పన్నుల నుంచి ఈ మొత్తాన్ని మినహాయించుకునే వెసులుబాటును కల్పించింది. గత ఏడాది ఇదే నెలలో జరిగిన కృష్ణా పుష్కరాలకు రోడ్డు రవాణా సంస్థ విస్తృత రవాణా ఏర్పాట్లు చేపట్టింది. విజయవాడ నగరంతో పాటు అమరావతి, గుంటూరు, శ్రీశైలం, కర్నూలు ప్రాంతాల నుంచి వచ్చిన పుష్కర యాత్రికులను పెద్ద ఎత్తున ఘాట్లకు చేరవేసింది. బస్సులను గుత్తంగా పుష్కరాలకు వినియోగించుకున్నందుకు గాను రూ. 17.62 కోట్లను హైర్ చార్జిలుగాను, తాత్కాలిక బస్‌స్టేషన్లు, ఇతర ఏర్పాట్లకు సంబంధించి రూ.11.88 కోట్లు మొత్తం కలిపి రూ.29.50 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది.

## లబ్ధిదారుల ఎంపిక 22, 23 తేదీల్లో

**ఉంగుటూరు :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికలు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ 22న ఎస్సీ అభ్యర్థులకు, 23న ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఎంపికలు నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రేషనన్ కార్డు నకలు తీసుకొని ఆ యా తేదీల్లో ఉదయం పది గంటలకు హాజరు కావాలని సూచించారు.



చీమల వాగు, నీరు ప్రవహించేందుకు ఏర్పాటు చేసిన తూములు, గన్నవరం-సూరంపల్లి రోడ్డు

# చీమలవాగుపై వంతెనకు మోక్షం

**పురుషోత్తపట్నం (గన్నవరం) :** మండల పరిధిలోని పురుషోత్తపట్నం చీమలవాగుపై వంతెన నిర్మాణానికి మోక్షం కలిగింది. 20ఏళ్లుగా మెట్ట గ్రామ ప్రజలు కోరుతున్నప్పటికీ ఫలించ లేదు. ఈ వాగులో ఒక ఉద్యోగి, విద్యార్థి కొట్టుకుపోయి మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. గన్నవరం-సూరంపల్లి వరకూ రూ.15 కోట్లతో రోడ్డు అభివృద్ధి చేసే క్రమంలో చీమలవాగుపై వంతెన నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇందుకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఎంతో కృషి చేశారు. మూడు ఖానాలతో వంతెన నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. తాత్కాలికంగా రెండు తూములు ఏర్పాటు చేసి రోడ్డును నిర్మిస్తున్నారు. అది పూర్తయితే ప్రస్తుతం వాగుపై ఉన్న చప్టా తొలగించి వంతెన పనులు చేపట్టనున్నారు. ఈ వాగుకు బ్రహ్మయ్యలింగం చెరువు నీరు వస్తుంది. అలాగే కొత్త గూడెం, చిక్కవరం, బీబీగూడెం గ్రామాల వరద నీరు కూడా దీని ద్వారానే బుడమేరులో కలుస్తుంది. వరదలు వచ్చినప్పుడల్లా రాకపోకలు నిలిచిపోయాయి. ఆ సమయంలో మెట్ట ప్రాంత ప్రజలు అవస్థలు పడేవారు. వంతెన నిర్మాణం చేపట్టడంతో పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పనులు వేగవంతం

గన్నవరం-సూరంపల్లి వరకూ జరిగే రోడ్డు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎనిమిది కల్వర్టులు, మూడు చోట్ల డ్రెయినేజీ నిర్మాణాలు, రెండు గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే కల్వర్టు, డ్రెయినేజీ పనులు ప్రారంభమయ్యాయి.



అంబాపురంలో 'మీ ఇంటికి-మీ భూమి' సదస్సులో పాల్గొన్న రెవెన్యూ సిబ్బంది

## భూ సమస్యల పరిష్కారానికే మీ ఇంటి-మీ భూమి

**అంబాపురం (విజయవాడ రూరల్) :** విజయవాడ రూరల్ మండలం అంబాపురంలో 'మీ ఇంటికి-మీ భూమి' గ్రామ సదస్సు శుక్రవారం జరిగింది. రూరల్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిశోర్, వీఆర్వోలు వెంకటరమణ, శ్రీనివాసరావుతోపాటు సర్పంచ్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరైనా సరే రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### మండల పరిధిలో...

**సావరగూడెం (గన్నవరం) :** మండల పరిధిలోని జక్కులనెక్కలం, సావరగూడెం, పురుషోత్తపట్నం గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ అధికారులు 'మీ ఇంటి-మీ భూమి' గ్రామసభ నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దారు శ్రీలత రైతుల సందేహాలు తీర్చారు. భూసమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీఆర్వోలు నవీన్‌రెడ్డి, మురళీ, ఎండోమెంట్ ఈవో తాతా వీరాస్వామి పాల్గొన్నారు.

## జియో ట్యాగింగ్ సర్వే వేగవంతం చేయాలి




సర్వేను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో బాలయోగి

**ఉంగుటూరు :** గ్రామాల్లో గృహాల పూర్తి వివరాలను జియో ట్యాగింగ్ సర్వే వేగవంతం చేయాలని నూజివీడు డీఎల్‌పీవో బాలయోగి అన్నారు. ముక్కపాడు, లంకపల్లి, మానికొండ గ్రామాల్లో జరుగుతున్న గృహ జియో ట్యాగింగ్ సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. గృహాలను జియోట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయడంతో తమ ఇంటికి శాస్వత గుర్తింపు లభించడంతోపాటు, సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకే అందుతాయన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ నరసింహారావు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**ఉంగుటూరు :** మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఉంగుటూరు ఎస్సై సుబ్రమణ్యం తెలిపారు. స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసే వారు మైక్ పెట్టేందుకు అనుమతి, ఎక్కడ పెడుతున్నారో ఆ కమిటీ వారి పేర్లు తదితర విషయాలు అర్జీలో నమోదు చేయాలన్నారు. విగ్రహాల వద్ద కమిటీ వారు రాత్రి సమయంలో తప్పనిసరిగా పడుకోవాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు, ఊరేగింపులకు కూడా ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాలు ఎక్కడ నిమజ్జనం చేస్తారో కూడా ముందుగానే తెలియజేయాలన్నారు.

## శ్రీసాయి శ్రీనివాస విద్యార్థినికి త్రిపుల్ ఐటీలో సీటు



మరీదు జ్యోతిరత్నం

**పెద్ద అవుటపల్లి (ఉంగుటూరు) :** పెద్ద అవుటపల్లి శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ విద్యార్థిని మరీదు జ్యోతిరత్నం నూజివీడు త్రిపుల్ ఐటీలో సీటు సాధించిందని ప్రిన్సిపాల్ కె.జి.ఎస్.సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో మండలంలో ప్రథమ స్థానం దక్కించుకోవడంతో పాటు ఆమె త్రిపుల్ ఐటీలో సీటు పొందిందన్నారు. ఈ సందర్భంగా జ్యోతిరత్నాన్ని అభినందించారు.

## ఎంఆర్ వాక్సిన్‌తో ఆరోగ్యవంతమైన జీవితం



వాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

**గోపవరపుగూడెం (గన్నవరం) :** ఎంఆర్ వాక్సిన్‌తో పిల్లలకు ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందని స్కూల్ కరస్పాండెంట్ ఎన్.పాల్‌రాజ్ అన్నారు. మండల పరిధిలోని గోపవరపుగూడెం లైప్ క్రిష్టియన్ యూపీ స్కూల్‌లో శుక్రవారం 55మంది చిన్నారులకు ఎంఆర్ వాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధిని గుర్తించి ముందస్తుగానే వాక్సిన్ వేయడం మంచి విషయమన్నారు. 15ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజ్యలక్ష్మీ, ఎన్.లిల్లి, తదితరులు పాల్గొన్నారు.

### వివిధ గ్రామాల్లో రుబెల్లా వాక్సిన్

**హనుమాన్‌జంక్షన్ రూరల్ :** బాపులపాడు మండలం కానుమోలు, కె.సీతారామపురం గ్రామాల్లో పిల్లలకు రుబెల్లా వాక్సిన్ వేశారు. రెండు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం చిన్న పిల్లలకు ఈ టీకా వేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీపీ కవిత

## ఆర్థిక సాయం అందజేత

**గన్నవరం :** మార్కెట్ యార్డు డైరెక్టర్ చిమట శ్రీనివాసరావు మలేరియాతో విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పరామర్శించారు. వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధిని తక్షణమే రూ.75 వేలు మంజూరు చేయించారు. ఆ చెక్కును శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఎంపీపీ పట్రా కవిత బాధితునికి అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పడమట సురేష్, జ్ఞానేంద్రనాయుడు, ఢిల్లీ పాములు, పి.వి.ఎస్.ఆర్.కృష్ణ, కె.వాసు పాల్గొన్నారు.



శివాలయంలో ముస్తాబైన రమా సహిత సత్యనారాయణస్వామి
అభిషేకాలందుకున్న ముక్కంటేశ్వరుడు

## పెరికీడులో సత్యదేవుని వ్రతం

**హనుమాన్‌జంక్షన్ రూరల్ :** శివునికి ప్రీతికరమైన ఆరుద్రనక్షత్రం సందర్భంగా శుక్రవారం బాపులపాడు మండలం పెరికీడు శివాలయంలో శుక్రవారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకుని ఆలయంలో రమా సహిత సత్యదేవునికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామికి పంచామృతాలు, వివిధ పళ్ల రసాలతో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. పురోహితులు కుందుర్తి సీతారామయ్య ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



హజ్ యాత్రకు వెళ్లేవారిని సత్కరిస్తున్న ముస్లిం పెద్దలు

## మక్కా సందర్శిస్తే సకల సౌభాగ్యాలు

**ముస్తాబాద (గన్నవరం) :** రంజాన్, బక్రీద్‌ల సమయంలో మక్కా మసీదును సందర్శించిన వారికి సకల సౌభాగ్యాలు చేకూరతాయని ఇమాం హఫీజ్ హసీన్ ఇక్బాల్ అన్నారు.

మండల పరిధిలోని ముస్తాబాద గ్రామానికి చెందిన షేక్ ఈసారుహుల్లా దంపతులు హాజ్‌యాత్రకు వెళుతుండగా శుక్రవారం కమిటీ ఆధ్వర్యంలో వారిని సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం మాట్లాడుతూ ఇస్లాం నియమం ప్రకారం ప్రతి ఒక్క ముస్లిం జీవితంలో ఒక్కసారైన హజ్ యాత్రకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఛాన్, కార్యదర్శి షేక్ ఇమాం, ఖసీమా, నిజాం, సర్దార్, సలాం, షరీప్ పాల్గొన్నారు.



అంబాపురంలో నిర్మించిన సిమెంటు రోడ్డు, కార్పొరేట్ స్కూల్ తరహాలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం వద్ద సర్పంచ్ విజయ్‌కుమార్, కార్యదర్శి జయలక్ష్మి

# స్వచ్ఛభారత్ దిశగా అంబాపురం అడుగులు

● పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్ర భవనాలకు కార్పొరేట్ లుక్ ● రూ.82.70 లక్షలతో అభివృద్ధి పనులు

**విజయవాడ రూరల్ :** విజయవాడ రూరల్ మండలం అంబాపురం స్వచ్ఛభారత్ దిశగా అడుగులు వేస్తోంది. గన్నవరం ఎమ్మెల్యే వంశీమోహన్ సహకారంతో సర్పంచ్ విజయ్‌కుమార్ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతూ, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు.

అందులో భాగంగానే ప్రధాన రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయడంతోపాటు గ్రీనరీ, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. రూ.8 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనం కార్పొరేట్ విద్యాసంస్థకు దీటుగా ఉంది. పంచాయతీ కార్యాలయాన్ని కూడా అందంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం నూరుశాతం ఓడీఎఫ్‌గా ప్రకటించింది.

నున్న - అంబాపురం రోడ్డుపక్కనే ఉన్న పంచాయతీ కార్యాలయం భవనం ఇతర పంచాయతీ భవనాలకు దీటుగా ఉండటమే కాకుండా అన్ని పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తోంది. సర్పంచ్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే వంశీ, పాలకవర్గం సహకారంతోనే ఈ అభివృద్ధి సాధించామన్నారు.

# జంక్షన్‌లో ట్రాఫిక్ కష్టాలు తీరవా!

**హనుమాన్‌జంక్షన్ :** రెండు జిల్లాల సరిహద్దు, నాలుగు పట్టణాలకు కూడలి అయిన హనుమాన్‌జంక్షన్ ట్రాఫిక్ కష్టాలతో కొట్టుమిట్టాడుతోంది. దాదాపు 25వేల జనాభా ఉన్న జంక్షన్, ఏలూరు-విజయవాడ, నూజివీడు-గుడివాడలకు కూడలి. 16వ నంబరు జాతీయ రహదారి జంక్షన్ మధ్యగా వెళుతుండడం వల్ల నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అలాగే రాష్ట్ర ప్రధాన రహదారి ఎంఎన్‌కే రోడ్డు కూడా ఇక్కడి నుంచే వెళ్లడంతో వందలాది వాహనాల రాకపోకలతో నిరంతరం జంక్షన్ పట్టణం రణగొణధ్వనులతో మార్మోగుతోంది. ఇక్కడి నాలుగురోడ్లూ నిత్యం



హనుమాన్‌జంక్షన్‌లో ట్రాఫిక్ సంక్షోభం

ట్రాఫిక్ సమస్య ప్రజలను వేధిస్తోంది. ఉదయం ఎనిమిది నుంచి మొదలయ్యే ట్రాఫిక్ రాత్రి తొమ్మిది గంటల వరకు కొనసాగుతూనే ఉంటుంది. రోడ్డుకు ఒకవైపు నుంచి మరోవైపునకు వెళ్లాలంటే కనీసం పది నిమిషాలు పడుతుందంటే అతిశయోక్తి కాదు. దీన్నిబట్టి ఇక్కడి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. సెలవు రోజుల్లో అయితే ఇక చెప్పాల్సిన పనే లేదు. ఎంతమంది పోలీస్ సిబ్బందిని నియమించినా ట్రాఫిక్ కష్టాలకు బ్రేక్‌పడే అవకాశాలే కన్పించడం లేదు. ఎన్నో ఏళ్లుగా పట్టణాన్ని పట్టిపీడిస్తున్న ఈ సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు శూన్యమని చెప్పాలి.

### బైపాస్‌కు మోక్షం లేనట్లే

జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్య తారాస్థాయికి చేరడంతో గత ప్రభుత్వ హయాంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. భూసేకరణ ప్రక్రియ కూడా పూర్తయింది. కొంతమంది రైతుల అభ్యంతరాల వల్ల కొద్దిమందికి మినహాయించి మిగిలిన అందరికీ పరిహారం కూడా అందింది. దాదాపు ఆరు కిలోమీటర్ల పొడవున విజయవాడ రోడ్డు నుంచి మొదలయ్యే బైపాస్‌రోడ్డు పెరికీడు, అప్పనవీడు మీదుగా రామిలేరు వంతెనవద్ద ఏలూరురోడ్డును కలుపుతూ నిర్మించాల్సి ఉంది. అయితే 16వ నంబరు జాతీయ రహదారి ఆరులైన్లకు విస్తరించేందుకు కాంట్రాక్ట్ పొందిన గామన్‌ఇండియా గుత్తేదారు జంక్షన్‌బైపాస్‌ను కూడా నిర్మించాల్సి ఉంది. ఆ సంస్థ పనులు ప్రారంభించి వివిధ కారణాలతో చేతులెత్తేసింది. దీంతో బైపాస్ నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది.

### అంతర్గత రహదారులు అభివృద్ధి చేయాలి

పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను తగ్గించాలంటే అంతర్గత రహదారులను అభివృద్ధి చేయడంపై పంచాయతీ పాలకులు దృష్టిసారించాలి. రెండురోడ్ల మధ్య లింక్ రోడ్డును అభివృద్ధి చేస్తే కొంతమేరకు ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

## రాజీవ్‌నగర్ జన్మభూమి రోడ్డుకు శంకుస్థాపన

● సీఆర్‌డీఏ నుంచి రూ.70 లక్షలు విడుదల

**విజయవాడ రూరల్ :** విజయవాడ రూరల్ మండలం పీ.నైనవరం-అంబాపురం మధ్య నుంచి రాజీవ్‌నగర్ వరకు ఉన్న జన్మభూమి రోడ్డుకు మహర్దశ పట్టనుంది. రెండున్నర కిలోమీటర్ల పొడవునా రూ.70 లక్షలతో ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చొరవ వల్ల సీఆర్డీఏ నుంచి నిధులు మంజూరయ్యాయి. జన్మభూమి పథకం లో రెండు దశాబ్దాల క్రితం ఈ రోడ్డు అభ్రుద్ధి చేశారు. తరువాత అభివృద్ధిని అధికారులు విస్మరించారు. స్థానికుల వినతి మేరకు ఎమ్మెల్యే సీఆర్డీఏ నుంచి నిధులు మంజూరు చేయించారు. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రతిభా అవార్డుల పంపిణీ నేడు

**విజయవాడ రూరల్ :** మండల స్థాయిలో శనివారం ప్రతిభా అవార్డులను పంపిణీ చేయనున్నట్లు మండల ఇన్‌చార్జ్ ఎంఈవో మార్గరెట్ తెలిపారు. ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు అధ్యక్షతన ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గూడవల్లిలో ఒకరికి, గొల్లపూడిలో ఇద్దరికి, నున్నలో ముగ్గురు విద్యార్థులు ప్రతిభా అవార్డులకు ఎంపికైనట్లు వివరించారు.

## నిత్యావసర సరకులు సక్రమంగా పంపిణీ చేయాలి

**విజయవాడ రూరల్ :** మండల స్థాయి ఆహారసలహా సంఘం సమావేశం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. తెల్లరేషన్ కార్డుదారులకు నిత్యావసర వస్తువులను సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు కోరారు. రానున్న కాలంలో రేషన్లడీలర్లకు గౌరవ వేతనాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో విజయవాడ డివిజన్ ఏఎస్‌వో కోమలి పద్మ, తహసిల్దార్ వి.మదన్‌మోహనరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిశోర్, వివిధ పార్టీల నేతలు, సలహా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా తల్లీకొడుకుల హత్య కేసు దర్యాప్తు

**గన్నవరం :** మండల పరిధిలోని తెంపల్లె గ్రామంలో సంచలనం కలిగించిన తల్లీకొడుకుల హత్య కేసులో నిందితుడి కోసం ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. ఏసీపీ విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఆరు బృందాలు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఫికెట్ కొనసాగుతోంది. నిందితుడు బసవేశ్వరరావు సన్నిహితులను, బంధువులను ఆరా తీస్తున్నారు. ఘటన జరిగిన రోజు ఆయన మాట్లాడిన ఫోన్ కాల్స్ ఆధారంగా విచారణ చేస్తున్నారు.

## సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కృషి

● ఎంపీపీ పట్రా కవిత



గృహాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నేతలు

**వీరపనేనిగూడెం (గన్నవరం) :** పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ పట్రా కవిత అన్నారు. మండల పరిధిలోని వీరపనేనిగూడెంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను శుక్రవారం ప్రారంభించి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ త్వరలో అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. ప్రభుత్వం ప్రతి ఇంటికీ రూ.1.50 లక్షలు ఇస్తోందని, గృహాలు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ముందుకు వచ్చి వేగంగా నిర్మించుకోవాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎక్కువ గృహాలను ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో సూరంపల్లి సర్పంచ్ కోటేశ్వరరావు, టీడీపీ నేతలు ఆరుమళ్ల కృష్ణారెడ్డి, జ్ఞానేంద్ర నాయుడు, కె.సురేంద్రబాబు, బి.సుబ్బారెడ్డి, చిరంజీవి, రామునాయక్ పాల్గొన్నారు.

## కోడూరుపాడులో ఘనంగా మహాలక్ష్మి వ్రతం

**హనుమాన్‌జంక్షన్ రూరల్ :** బాపులపాడు మండలం కోడూరుపాడులోని సత్యసాయి మందిరంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ గరికపాటి రామకృష్ణ నేతృత్వంలో మహిళలు అధిక సంఖ్యలో కుంకుమపూజలు నిర్వహించారు. అర్చకులు వంగల రాజాశాస్త్రి వరలక్ష్మివ్రతాన్ని చేయించారు. కార్యక్రమంలో ఉమారాణి, శ్రీదేవి, రమేష్, వెంకట్రావు పాల్గొన్నారు.

## బీబీగూడెంలో గ్రామోత్సవం

**బీబీగూడెం (గన్నవరం) :** మండల పరిధిలోని బీబీగూడెం గ్రామదేవతమద్దిరావమ్మపల్లి గ్రామోత్సవాన్ని శుక్రవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ టి.రఘుబాబు, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, పలువురు గ్రామస్థులు పాల్గొని విశేషంగా పూజలు జరిపారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై అమ్మవారి గ్రామోత్సవం జరిపారు. భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విత్తనోత్పత్తిలో శిక్షణా కార్యక్రమం

**హనుమాన్‌జంక్షన్ రూరల్ :** బాపులపాడు మండలం రంగన్నగూడెం పంచాయతీ పరిధిలోని సింగన్నగూడెంలో విత్తనోత్పత్తి పథకంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారిణి పద్మజ శుక్రవారం రైతు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో విత్తనోత్పత్తి మినుము పంటపై రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణ అధికారి ఆర్.దివ్య, రైతులు పాల్గొన్నారు.



కళారూపాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

## ఆకట్టుకున్న కళారూపాలు

**గన్నవరం :** పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందంటూ ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్, ఏటీఎం సెంటర్లలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బృందం నాయకుడు రాజు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలనే వాడాలన్నారు. వినాయక విగ్రహాలు, కాలుష్యంపై బురకథ చెప్పారు. కళాకారులు చిరంజీవి జయ శంకర్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



**ఉయ్యూరు రైతు బజార్ ధరలు**

టమాటా 39, వంకాయలు 25/24, బెండకాయలు 18, మిర్చి 26, కాకరకాయలు 12, బీరకాయలు 12, క్యాబేజి 18, క్యారెట్ 47, దొండకాయలు 17, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 18, దోసకాయలు 12, సొరకాయ 6/5, పొట్లకాయ 10/8, అరటికాయ 8/7, చిక్కుడు 40/22, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 6/5, కంద 24, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 19, బీన్స్ 59, క్యాప్సికమ్ 48, చిలగడ దుంప 25, కొత్తిమీర కట్ట 10/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 20, నిమ్మకాయలు డజను 14/12, కోడిగుడ్డు ఒకటి 3-75 (నిన్నటివి)

# ప్రాణాలతో చెలగాటం

**యనమలకుదురులో అస్తవ్యస్తంగా విద్యుత్ తీగలు**

**యనమలకుదురు (పెనమలూరు రూరల్):** అసలే వర్షాకాలం... విద్యుత్ తీగల వద్ద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. తడి ఉన్న ప్రాంతంలో విద్యుత్ అతి వేగంగా చేరుతుంది. ఇలాంటి సమయంలో ఎప్పటికపుడు విద్యుత్ సరఫరాను, తీగలను పరిశీలిం చాల్సిన అధికారులు వాటిని గాలికి వదిలేశారు. యనమలకుదురు శివపార్వతి నగర్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాల నుంచి నివాసాలకు సరఫరా అవుతున్న విధానాన్ని పరిశీలిస్తే ఇక్కడ అధికారులు ఎంత బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారో ఇట్టే అర్థమవుతోంది. ఈ ప్రాంతంలో అక్రమ కట్టడాల సంఖ్య అధికం. విద్యుత్ స్తంభాల వద్ద తీగలు అల్లుకుపోయి ఉన్నాయి. శివపార్వతీ నగర్ ప్రధాన రహదారిలోని ఓ విద్యుత్ స్తంభం పక్కన విద్యుత్ తీగలు కిందకు వేలా డుతూ వేరొకరికి కనెక్షన్ వెళ్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. చిన్నపిల్లలు అటు వెళ్తే ఊహించని ప్రమాదమే జరుగుతుంది. గతంలో ఇదే ప్రాంతంలో ఇంటి నిర్మాణ పనులు చేపడుతుండగా ఆ ఇంటికి ఆనుకుంటూ వెళ్లిన విద్యుత్ తీగ తగిలి భవన నిర్మాణ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోకుంటే ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.



విద్యుత్ స్తంభం వద్ద అస్తవ్యస్తంగా అల్లుకున్న తీగలు



విద్యుత్ స్తంభం పక్కన కిందకు వేలాడుతున్న తీగలు



మాట్లాడుతున్న ప్రముఖ ఎముకల, కీళ్ల వైద్య నిపుణుడు జాన్‌డేవిడ్

## కీళ్లు, ఎముకల వ్యాధులపై అవగాహన అవసరం

**ఉయ్యూరు:** కీళ్లు, ఎముకలకు సంబంధిచిన వాటితోపాటు సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణ వైద్యులు ప్రజలకు అవగాహన కలిగించాలని హోప్ హాస్పిటల్ అధినేత, కీళ్ల వైద్య నిపుణుడు డాక్టర్ జాన్ డేవిడ్ అన్నారు. స్థానిక నేషనల్ లాడ్జి ఆవరణలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ ఎడ్యుకేషన్, అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. కేల్షియం లోపం వల్ల ఎక్కువగా ఎముకలకు సంబంధించిన వ్యాధులు వస్తాయన్నారు. గ్రామీణ వైద్యులకు త్వరలో గుర్తింపు పత్రాలు అందుతాయని సంఘం జిల్లా కార్యదర్శి నాగిపోగు కోటేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కార్తికేయ, నరసింహరాజు, శివాజీ, డి.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు చేస్తున్న డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్

## యువత ఉపాధికి కార్పొరేషన్ రుణాలు

**కంకిపాడు:** వివిధ కార్పొరేషన్ల ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ కార్పొరేషన్ల రుణాల మంజూరుకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 259 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 68 మంది మాత్రమే హాజరయ్యారని చెప్పారు. కంకిపాడు ఆంధ్రా బ్యాంక్ పరిధిలో ఈ నెల 24వ తేదీన మళ్లీ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మరికొన్ని బ్యాంకులు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకటరామకృష్ణ, ఈవోఆర్డీ దివాకర్, బ్యాంకుల మేనేజర్లు, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## 24, 26 తేదీల్లో ఇంటర్వ్యూలు

**పెనమలూరు:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, క్రిస్టియన్ కార్పొరేషన్‌ల నుంచి వ్యక్తిగత రుణాల మంజూరుకు ఈ నెల 24, 26 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విమాదేవి తెలిపారు. ఈ నెల 24న చోడవరం, పెనమలూరు, గోసాల, వణుకూరు, గంగూరు గ్రామాల వారికి 26న పోరంకి, తాడిగడప, పెదపులిపాక, కానూరు, యనమలకుదురు గ్రామాల వారికి ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. 24న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు వివిధ కార్పొ రేషన్ అధికారులు, బ్యాంకర్లు, మండల సిబ్బంది ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. దరఖాస్తుదారులు సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ కాపీలను తీసుకురావాలన్నారు.

## రోకలిబండతో దాడికి పాల్పడ్డ భర్తపై కేసు

**పోరంకి (పెనమలూరు):** మద్యం మత్తులో భార్యపై దాడికి పాల్పడ్డ భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పోరంకి లక్ష్మీపురానికి చెందిన మల్లినేని దుర్గా మల్లేశ్వరి భర్త రంగారావు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. నిత్యం మద్యం తాగి భార్యతో గొడవపడుతుంటాడు. గురువారం రాత్రి మద్యం మత్తులో భార్య తలపై రోకలిబండతో దాడి చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## కానూరులో రెండు భవనాల తొలగింపు

**కానూరు (పెనమలూరు):** బందరు రోడ్డు విస్తరణలో భాగంగా కానూరు పరిధిలో రెండు భవనాలను శుక్రవారం తొలగించారు. తాడిగడప జంక్షన్ కానూరు పరిధిలోని ఇద్దరి స్థలాన్ని సేకరించిన అధికారులు మూడు నెలల క్రితమే నష్ట పరిహారం చెల్లించారు. వారు స్వచ్ఛందంగా తొలగించుకోకుండా వదిలి వేయడంతో రెవెన్యూ అధికారులు తొలగించారు. కానూరు, తాడిగడప, గోసాల, పెనమలూరు, గంగూరు గ్రామాల రైతులు భూ సేకరణలో అధికారులకు సహ కరించడంతో విస్తరణ పనులకు ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోలేదు. బందరు నుంచి కామయ్యతోపు పెట్రోల్ బంక్ వరకు ఒకటో ఫేజ్ కింద విస్తరణ పనులకు ఎలాంటి సమస్య లేదు. రెండో ఫేజ్‌లో కామయ్యతోపు నుంచి బెంజ్‌సర్కిల్ వరకు భూ సేకరణ ప్రారంభిస్తారని సమాచారం.

## చోడవరం రీచ్ నుంచి ఇసుక అక్రమ రవాణా

**చోడవరం (పెనమలూరు):** చోడవరంలో కృష్ణానది నుంచి అడ్డగోలుగా ఇసుకను తరలించేస్తున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టిన తరువాత ఏ రీచ్‌ల నుంచి ఇసుక తరలించాలో అధికారులు నిర్ణయించారు. చోడవరం రీచ్ నుంచి ఇసుక తరలించొద్దని గ్రామస్థులు, రైతులు తీవ్ర అభ్యంతరాలు తెలపడంతో అధికారులు రీచ్‌ను మూయించివేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ పనులకు, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు ఇసుక రవాణా చేసుకునేందుకు అధికారులు అనుమతులు ఇచ్చారు. దీన్ని ఆసరా చేసుకొని కొందరు అడ్డగోలుగా రాత్రి సమయాల్లో ఇసుకను తరలించేస్తున్నారు. ఇటీవల ఇసుక లోడింగ్, రవాణా చార్జీల వివరాలను కలెక్టర్ ప్రకటించారు. ప్రభుత్వం నిర్ణయిం చిన ధరలు ఎలా ఉన్నా అక్రమమార్కులు ఇసుకను ట్రాక్టర్ రూ.2 వేల నుంచి రూ.2500 వరకు లారీ రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు. క్వారీ నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ అధికారుల చర్యలు లేవని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఇసుక అక్రమ తరలింపుపై అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.



బెల్టులు, టైలు పంపిణీ చేస్తున్న దాత రాచూరి బాజి

## బెల్టులు, టైలు పంపిణీ

**కంకిపాడు:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని హెచ్‌ఎం సుభాకర్ అన్నారు. కంకిపాడు లాకు రోడ్డులోని ప్రాథమిక పాఠశాలలో 85 మంది విద్యార్థులకు దాత రాచూరి బాజి శుక్రవారం టైలు, బెల్టులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు కొండా నాగేశ్వరరావు, దార్ల కరుణ, వార్డు సభ్యురాలు రాచూరి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యూరులో పోస్టాఫీసు ఎదుట ధర్నా చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

## గ్రామీణ తపాలా ఉద్యోగుల ధర్నా

**ఉయ్యూరు:** సమస్యల పరిష్కారం కోరుతూ అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఉయ్యూరు పోస్టాఫీసు ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ విజయవాడ డివిజన్ కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధనతోపాటు సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మెలోకి వెళ్లి మూడు రోజులైనా ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం నియమించిన కమిలేష్ చంద్ర కమిటీ నివేదిక సమర్పించి పది నెలలు అయినా ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.

ఏడవ వేతన కమిటీని గ్రామీణ డాక్ సడక్‌లకు అమలు చేసి కమిలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. గ్రామీణ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. యూనియన్ మాజీ కార్యదర్శి కె.రాధాకృష్ణ, డివిజన్ ఉపాధ్యక్షుడు ఎన్.వి.ఎల్.నరసింహారావు, సర్కిల్ అధ్యక్షుడు డి.రఘుబాబు, ఎస్.కె. లాలావజీర్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల ఉప ఎన్నికను వాయిదా వేయాలి

**కంకిపాడు:** దేశంలోనే ఎక్కడా జరగని విధంగా నంద్యాల ఉప ఎన్నికల్లో డబ్బు పంపిణీ జరుగుతుందని పీసీసీ కార్యదర్శి, వక్ఫ్ బోర్డు జిల్లా వైస్ చైర్మన్ షేక్ చిన్నా అన్నారు.

స్థానిక విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార, ప్రతిపక్షాలు గెలుపే ధ్యేయంగా డబ్బులు ఖర్చు చేస్తున్నార న్నారు. అందుకు నిదర్శనమే డబ్బులు కట్టలను పోలీసులు స్వాధీనం చేసుకోవడమన్నారు. అటు పోలీసులు, ఇటు ఎన్నికల కమిషన్ ప్రేక్షక పాత్ర పోషిస్తుందని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికలను ఎన్నికల సంఘం వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

**చోడవరం (పెనమలూరు):** చోడవరంలో వంతెన పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం చోడవరం కరకట్టకు వెళ్లే మార్గంలో వంతెన పక్కన సుమారు 50 సంవత్సరాల వయస్సు కలిగి, మాసిన గడ్డంతో ఉన్న వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇళ్ల స్థలాల కోసం సచివాలయానికి..

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

యనమలకుదురుకు చెందిన సుమారు 50 మంది మహిళలు ఇళ్ల స్థలాల కోసం సీఎం చంద్రబాబును కలిసేందుకు శుక్రవారం వెలగపూడి సచివాలయానికి మూకుమ్మడిగా వచ్చారు. అయితే అనుమతి లేకుండా అందర్నీ సచివాలయంలోకి అనుమతించబోమని పోలీసు సిబ్బంది చెప్పడంతో తమ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని బాధిత మహిళలు ఉదయం నుంచి సాయంత్రం వరకు గేటు బయటే వేచి ఉన్నారు. 40 ఏళ్లుగా చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న తమకు నివేశన స్థలాలు లేవని, యనమలకుదురులోని వినాయక నగర్, కృష్ణవేణి కాలనీల్లో ప్రైవేట్ వ్యక్తుల భూమిని అద్దె తీసుకుని, గుడిసెలు వేసుకుని, జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సీఎం సచివాలయానికి సాయంత్రం వరకు రానందున సీఎం చాంబర్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌కు వెళ్లేందుకు వచ్చిన వారిలో కొంత మందిని పోలీసులు అనుమతించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గ్రీవెన్స్ అధికారులకు అందజేశారు.

మూకుమ్మడిగా వెళ్లిన యనమలకుదురు మహిళలు



సచివాలయం గేటు వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు



దళితులతో సీపీఎం నాయకులు

## దళిత వాడల్లో సమస్యలు పట్టించుకోని పాలకులు

**ఉయ్యూరు:** దళితవాడల్లో ప్రజా సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదని సీపీఎం పట్టణ కార్యదర్శి బి.రాజేష్ ఆరోపించారు. స్థానిక దళితవాడలో శుక్రవారం పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. నెలల తరబడి పూడిక తీయకపోవడంతో మురుగు నీరు ఇళ్ల ఆవరణలో నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. దోమలు పెరిగి అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటా సీజనల్ వ్యాధులు ప్రబలి ఆసుపత్రి పాలవుతున్నారన్నారు. దళితవాడలపై చిన్నచూపు తగదని హితవు పలికారు. సమస్యలు పరిష్కరించకపోతే స్థానికులతో కలసి ఉద్యమిస్తామని కేవీపీఎస్ నాయకుడు నెమ్మాది కొండలు హెచ్చరించారు.



డీఈ రవికాంత్‌తో మాట్లాడుతున్న నాయకులు

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**కంకిపాడు:** ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు తక్షణం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల టీడీపీ నాయకులు శుక్రవారం గృహ నిర్మాణ శాఖ డీఈ రవికాంత్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కోలవెన్ను నీటి సంఘం అధ్యక్షుడు తుమ్మల జగదీష్, ఎంపీటీసీ సభ్యుడు కొండా నాగేశ్వరరావు, తెన్నేరు టీడీపీ నాయకుడు యలమంద రవికాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ప్రభుత్వం వాటా రూ.92 వేలు త్వరిత గతిన మంజూరవుతున్నాయన్నారు. అయితే ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రావాల్సిన రూ.58 వేలు మాత్రం రావడం లేదని వాటిని కూడా త్వరితగతిన చెల్లించాలని కోరారు.

## జీఎస్టీపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న పాపారావు

**ఉయ్యూరు:** ఒకే దేశం ఒకే పన్ను విధానంతో మన దేశంలో ఇంతకుముందున్న 17 రకాల పన్నులు, 22 రకాల సెస్ రద్దయ్యాయని ప్రముఖ ఆర్థిక విశ్లేషకుడు డి.పాపారావు అన్నారు. ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల వాణిజ్య, ఆర్థిక విభాగాల ఆధ్వర్యంలో వస్తు సేవల పన్ను అంశంపై శనివారం అవగాన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సుమారు 1211 సరకులు, 500 సేవలపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ) గత నెల నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. రూ.20 లక్షల టర్నోవర్ మించి ఉన్న ప్రతి వర్తకుడు తప్పనిసరిగా రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సమావేశంలో వాణిజ్య శాఖ విభాగాధిపతి కె.వెంకటేశ్వర్లు, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి సింగ్ పాల్గొన్నారు.



సీఎంతో ఈడుపుగల్లు సర్పంచ్ సుభాని, మసీదు కమిటీ సభ్యులు

## ఈడుపుగల్లు మసీదుకు రూ.30 లక్షలు

**ఈడుపుగల్లు (కంకిపాడు):** ఈడుపుగల్లు మసీదు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.30 లక్షలు మంజూరు చేయటం హర్షణీయమని సర్పంచ్ షేక్ మాబు సుభాని అన్నారు. జాయింట్ పోలీస్ కమిషనర్ బి.వి. రమణకుమార్‌తో కలిసి శుక్రవారం సీఎంని కలిశారు. మసీదు తొలగింపు విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి, మసీదు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ సిద్ధయ్య, ముస్లిం మత పెద్దలు షేక్ బాషా, అల్లానబీ, హెచ్.ఎస్.బేగ్, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

**ప్రత్యేక ప్రార్థనలు**

హైదరాబాద్‌కు చెందిన పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తొలగించిన ప్రాంతంలోనే మిగిలిన రెండు సెంట్లలో మసీదు నిర్మించుకునేందుకు సీఎం రూ.30 లక్షలు కేటాయించటంతో మత పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రొద్దుటూరులో మీ ఇంటికి - మీ భూమి

**ప్రొద్దుటూరు (కంకిపాడు):** మీ ఇంటికి - మీ భూమిలో వస్తున్న అర్జీలను తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తహసీల్దార్ ఎల్లారావు తెలిపారు. ప్రొద్దుటూరులో శుక్రవారం మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభ జరిగింది. గ్రామ సర్పంచ్ కొండలరావు, ఎంపీటీసీ సభ్యులు గిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సమస్య పరిష్కారానికి చర్యలు

**కంకిపాడు:** గ్రామంలో పారిశుధ్య సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌చార్జి కార్యదర్శి ఐ.సుధాకర్‌బాబు చెప్పారు. స్థానిక బ్యాంక్ కాలనీలోని వాటర్ వాల్వ్ మురుగుతో పూడుకుపోవడంతో సిబ్బందితో శుక్రవారం పనులు చేయించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ప్రహరీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.



## ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ శనివారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



## ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న శనివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

## తులసీ వనమాల.. గోవిందా..



పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత వేంకటేశ్వర స్వామికి శ్రావణ మాసం పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు రత్నమాచార్యులు స్వామివారిని తులసీదళాలతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పర్యవేక్షించారు. -చిట్టినగర్

# శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు

ఆధ్యాత్మికం

**చిట్టినగర్ :** ప్రజలంతా సంతోషంగా జీవించాలని కోరుతూ చిట్టినగర్‌లో పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసంలో చివరి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు రత్నమాచార్యులు పద్మావతీ దేవిని పండ్లతో అలంకరించి విశేష పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు. కుంకుమార్చనలు చేశారు. కొత్తపేట గంగానమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకుడు వాండ్రాసి సాంబశివరావు పర్యవేక్షించారు. చనమోలు వెంకట్రావ్ ఫ్లైఓవర్ సమీపంలోని విజయదుర్గ రామలింగేశ్వరస్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో విజయదుర్గాదేవి మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మహాలక్ష్మి ఆలయంలో భక్తుల సందడి



పద్మావతికి పండ్లతో అలంకారం

## ఘనంగా మహాలక్ష్మి యాగ సహిత శివ కల్యాణ మహోత్సవం



అమ్మవారికి ప్రత్యేక పూజలు

చిట్టినగర్‌లో మహాలక్ష్మి దేవస్థానంలో ఆలయ అర్చకుడు సుదురుమాటి కృష్ణప్రసాద్ శర్మ, రెంటచింతల సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యాన శుక్రవారం మహాలక్ష్మి యాగ సహిత శివకల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఉదయం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, కంకణధారణ, అంకురార్పణ, నవగ్రహ మండపారాధన, కలశ ప్రతిష్ట తదితర పూజలు జరిగాయి. ఉత్సవమూర్తికి 108 సుగంధ ద్రవ్యాలతో అష్టోత్తర కలశాభిషేకం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అగ్నిప్రతిష్ఠాపన, సామూహిక కుంకుమార్చన, పంచహారతులు తదితర కార్యక్రమాలు జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. -చిట్టినగర్



కలశాల పూజ

## క్లిక్.. పోస్ట్

Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

## రోడ్లపై నిలుస్తున్న వర్షం నీరు



ఊర్మిళానగర్ రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

**కబేళా :** కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీళ్లు నిలుస్తున్నాయి. శుక్రవారం ఉదయం కురిసిన ఓ మోస్తరు వర్షానికి ఊర్మిళానగర్ మెయిన్ రోడ్డులో యండూరి రామలింగేశ్వరావు హైస్కూల్ ఎదురు రోడ్డు, హెచ్‌బీకాలనీలో ట్రయాంగిల్ పార్కు వెనుక రోడ్డులో, అప్నా బజార్ రోడ్డు, తోటకనకమ్మ వీధి, తదితర ప్రాంతాల్లో రోడ్లపై నీళ్లు నిలిచాయి. ఓ వైపు కచ్చా కాల్వ ఉంటే మరో వైపు సైడ్ డ్రెయిన్ ఉన్నా ఎత్తుగా ఉంది. దీంతో నీరు పోయే దారి కనిపించడం లేదు. రోడ్లపై నీళ్లు నిలవకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# నిధులున్నా.. పనులు సున్నా..

### రిటైనింగ్‌వాల్ నిర్మాణాన్ని పట్టించుకోని అధికారులు

**కబేళా :** రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదు. 33వ డివిజన్‌లో నాగేంద్రస్వామి గుడి కొండపై రిటైనింగ్ వాల్ కూలి ఏళ్ల గడుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో దీని నిర్మిస్తామన్న అది మాటలకే పరిమితమైంది. తర్వాత పట్టించుకున్న వారే లేరు. స్థానికుల పదేపదే విజ్ఞప్తిపై కార్పొరేటర్ స్పందించి రూ. 6.80 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఇది జరిగి మూడునెలలు గడిచినా అధికారులు పనులు మొదలుపెట్టలేదు. ఈ ప్రాంతంలో పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా కనిపిస్తోంది. దీనిపై కార్పొరేటర్ హరనాథ్‌ను వివరణ అడగ్గా నిధులు మంజూరయ్యాయని మొదలుపెట్టాలని అధికారులను కోరగా చేద్దాం.. చూద్దాం అంటున్నారని తెలిపారు.



నాగేంద్ర స్వామి గుడిపై రిటైనింగ్‌వాల్ నిర్మించాల్సిన ప్రాంతమిదే

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



భవానీపురం హజ్రత్‌గాలిబ్ షాహిద్ దర్గాలో వైసీపీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్‌గౌస్ మొహియుద్దీన్ ఆధ్వర్యాన సంధ్యాలో వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నేతలు రెహమాన్, షేక్ షనీఫ్, ఎండీ బాషా తదితరులు పాల్గొన్నారు. -విద్యాధరపురం

## జలధార కాదు.. పైప్‌లైన్ లీకేజీ

**చిట్టినగర్ :** వీరాంజనేయ మార్కెట్ సమీపంలోని కేటీరోడ్డులో మంచినీటి ప్రధాన పైపులైన్ శుక్రవారం లీకవడంతో వేలాది గ్యాలన్ల నీరు వృథాగా పోయింది. శానిటరీ అధికారులు యంత్రంతో కాల్వల్లో పూడికతీత పనులు చేస్తుండగా మంచినీటి ప్రధాన పైపులైన్ ఎయిర్ వాల్వ్‌కు ఆ యంత్రం పార తగిలింది. దీంతో ఒక్కసారిగా పైపులైన్ నుంచి మంచినీరు జలధారలా మారింది. ఈ విషయాన్ని స్థానికులు నీటి సరఫరా విభాగం అధికారులకు తెలియజేశారు. వారు పంపింగ్ ఆపి మరమ్మతులు చేస్తే వాటర్ ట్యాంక్ నిండదని, 3గంటలకు ఆపి బాగు చేస్తామన్నారు. సుమారు 4గంటల పాటు మంచినీరు రోడ్డు పాలైంది. పలువురు స్థానికులు ఆ జలధార నుంచి నీటిని పట్టుకున్నారు. రోడ్డంతా జలమయమైంది.



కేటీ రోడ్డుపై పైప్‌లైన్ లీకేజీ

ఆంధ్రజ్యోతి
విజయవాడ పశ్చిమ
5
శనివారం 19 ఆగస్టు 2017



## ఎమ్మెల్యేకు సత్కారం

**వన్‌టౌన్ :** తారాపేటలో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌ను శుక్రవారం ఆయన కార్యాలయంలో విజయవాడ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను శాలువా కప్పి సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘ సభ్యుల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



### 'ప్రయివేట్' వేగవంతం

# ఉచిత మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం



భావనారాయణ వీధిలో చకచకా ప్రయివేట్ మరుగుదొడ్ల నిర్మాణం

**వన్‌టౌన్ :** పాతబస్తీలోని ముఖ్య ప్రాంతాల్లో ఉచిత మరుగుదొడ్ల నిర్మాణాన్ని అధికారులు జాప్యం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రైవేటు మరుగుదొడ్ల(డబ్బులు వసూలు) నిర్మాణానికి సదరు కాంట్రాక్టర్లకు, వీఎంసీ అధికారులు అనుమతి ఇచ్చి నిర్మాణ పనులు వేగంగా చేస్తున్నట్లు తెలుస్తోంది. వ్యాపారకూడలైన పాతబస్తీకి నిత్యం వేలాది మంది వస్తుంటారు. వీరితోపాటు ఇక్కడ దుకాణాల్లో సిబ్బంది అత్యవసర ఇబ్బందులు తీర్చడానికి 15 ఏళ్ల క్రితం పలుచోట్ల మరుగుదొడ్లను నిర్మించారు. ప్రారంభంలో బాగానే ఉన్నా తర్వాత పర్యవేక్షణ కొరవడింది. దీంతో ఇవి అధ్వానంగా మారాయి. ఈ సమస్యపై 39వ డివిజన్ కార్పొరేటర్ ఉత్తమ్‌చంద్ భండారీ అధికారులకు పలుసార్లు వినతిపత్రాలు అందజేశారు. వీటిని నిర్మించాలని ఉన్నతాధికారులు కిందస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంత వరకు చర్యలు తీసుకోలేదు. భావనారాయణ వీధిలోని పాత మరుగుదొడ్లను తొలగించిన వీఎంసీ అధికారులు ఆ ప్రాంతంలోనే ఓ ప్రైవేటు సంస్థకు హడావుడిగా అనుమతి ఇచ్చి నిర్మాణ పనులు చేస్తున్నారు. మరుగుదొడ్లకు వెళ్లే వారి వద్ద ఒక్కొక్కరి నుంచి రూ.5 చొప్పున వసూలు చేయనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ప్రైవేటు సంస్థకు అప్పగించిన వ్యవహారంలో సంబంధిత అధికారులకు అధికార పార్టీ డివిజన్ స్థాయి నేతలకు మామూళ్లు అందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉచిత మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఆలస్యం చేస్తున్న వీఎంసీ అధికారులు ప్రైవేటు సంస్థకు అనుమతి ఇచ్చి పనులు చేపట్టడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

## సీటు బెల్ట్ తప్పనిసరి

**పటమట :** వాహనాలను నడిపేటపుడు సీట్ బెల్ట్ తప్పనిసరి అని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. శుక్రవారం రమేష్ హాస్పిటల్ కూడలి వద్ద ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు నేతృత్వంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీటు బెల్డు ధరించకుండా వాహనాలను నడుపుతున్న వారిని గుర్తించి వారికి పలు సూచనలు చేశారు. కార్లు నడిపే వారితో పాటు ప్రయాణికులు బెల్టులు పెట్టుకోవాలని తెలిపారు. దీన్ని వినియోగిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రాణాపాయం జరగకుండా కాపాడుకోవచ్చని సీఐ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయండి

### అధికారులకు మేయర్ శ్రీధర్ ఆదేశం

**విద్యాధరపురం :** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మేయర్ కోనేరు శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మేయర్ కోనేరు శ్రీధర్ శుక్రవారం తన ఛాంబర్‌లో నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతివార్డులో ప్రారంభించే కార్యక్రమాలు మేయర్ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. వర్షకాలం కావడంతో పలు డివిజన్లలో డ్రెయిన్లు పొంగి మురుగునీరు రోడ్లపై పారుతుండటంతో ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. కార్పొరేషన్ పాఠశాలల్లో కావల్సిన డ్యూయల్ డెస్క్‌లు, చైర్లు, టేబుళ్లు, ఫ్యాన్లు, లైట్లు, టాయిలెట్ల రిపేర్లు చేపట్టడం, మంచినీటి సౌకర్యం కల్పించడం తదితర చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేటర్లు డివిజన్ బడ్జెట్, చేయాల్సిన పనులకు కమిషనర్ అనుమతి తీసుకుని పూర్తి చేయాలని సూచించారు. ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న పనులు ఏ మేరకు పూర్తయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాధరపురంలోని క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌కు ప్రహరీ నిర్మాణ పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఈ ఆర్.అంకయ్య, ఎస్ఈలు పి.ఆదిశేషు, ఈఈ కె.కోటేశ్వరరావు, జె.శ్రీనివాస్, ఐజాక్ ప్రభాకర్, కె.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో.. అట్టలా చెత్తాచెదారం

అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో పూడికలు తీయకపోవడంతో చెత్తాచెదారం అట్టలా పేరుకుపోయింది. కొన్ని రోజుల నుంచి చనమోలు వెంకట్రావ్ ఫ్లైఓవర్ కింద ప్రధాన అవుట్ ఫాల్ డ్రెయిన్, నైజాంగేటు అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో పూడికతీత పనులు చేయడం లేదు. మురుగు ముందుకు కదలకపోవడంతో దోమల ఉధృతి ఎక్కువవుతోంది. అధికారులు స్పందించి చెత్తాచెదారం తీయించాల్సి ఉంది.

-చిట్టినగర్



నైజాంగేట్ ప్రధాన అవుట్‌ఫాల్ డ్రెయిన్‌లో పేరుకున్న చెత్తాచెదారం



చనమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ కింద..



ఫ్లైఓవర్ పరిసరాల్లో కాల్వల్లో ఇలా

## చంద్రన్న బీమా అందజేత

**కబేళా :** అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని 33వ డివిజన్ కార్పొరేటర్ హరనాథ్ తెలిపారు. రామరాజ్యనగర్ పిడుగు బంగారు వీధిలో ఇటీవల బెల్లూరి సుబ్బారావు అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబసభ్యులకు శుక్రవారం చంద్రన్న బీమాను అందజేశారు. క్యార్యక్రమంలో ఆరోగ్యమిత్ర నాగలక్ష్మి, సీవో బాషా, స్థానికుడు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కబేళా సెంటర్‌లో ట్రాఫిక్ ఇక్కట్లు



కబేళా సెంటర్‌లో బారులు తీరిన వాహనాలు

**కబేళా :** ట్రాఫిక్ నిలిచిపోవడంతో కబేళా సెంటర్‌లో ఇక్కట్లు ఎదురయ్యాయి. దుర్గగుడి వద్ద ఫ్లైఓవర్ పనులతో కొంతకాలం నుంచి ట్రాఫిక్‌ను ఇటు మళ్లిస్తున్నారు. బస్సులు, లారీలు, కార్లు ఈ సెంటర్ మీదుగా ప్రయాణిస్తుంటాయి. శుక్రవారం ఒక్కసారిగా భారీ వాహనాలు రావడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. వెళ్లాలనే తొందరలో కొందరు వాహనచోదకులు అడ్డదిడ్డంగా ముందుకెళ్లడంతో అరగంటసేపు వాహనాలు నిలవడంతో అవస్థలు పడ్డారు.



నిలిచిన వాహనాలు

## దాడి ఘటనలో ఏడుగురి అరెస్టు

**చిట్టినగర్ :** దాడి ఘటనలో ఏడుగురిని శుక్రవారం కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. జక్కంపూడి హౌసింగ్ కాలనీలో కట్ట కృష్ణ కుటుంబం నివసిస్తోంది అతను చేపల వ్యాపారి. ఈనెల 16వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో స్నేహితుడు రత్తయ్య ఫోన్ చేసి 14 బ్లాక్ ఎదురుగా సురేష్, నాగలక్ష్మయ్య మరికొందరు తనను కొడుతున్నారని చెప్పాడు. 10.45 గంటల సమయంలో కృష్ణ ఆ ప్రాంతానికి వెళ్లగా రత్తయ్య కనిపించలేదు. ఎదురుగా దేవరకొండ సురేష్, దేవరకొండ నాగలక్ష్మయ్య, మాడుగుల ఫణేంద్ర, నక్కా గోపి, నగరి అజయ్, ఎం.దుర్గారావు, సీహెచ్.నాగరాజు నడుచుకుంటూ వస్తుండగా కృష్ణ కనిపించాడు. వాళ్లు అతన్ని ఆపి 'నువ్వు రత్తయ్య స్నేహితుడివేగా' అంటూ తనపై కర్రలతో దాడి చేసి గాయపర్చారని బాధితుడు పోలీసులు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు వారిని అరెస్టు చేశారు.

## పేదలకు బియ్యం పంపిణీ

**పాయకాపురం :** స్థానిక 59వ డివిజన్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో శుక్రవారం పేదలకు బియ్యం పంపిణీ చేశారు. కార్పొరేటర్ అవుతు శైలజ 30మంది పేదలకు ఒక్కొక్కరికి ఐదుకిలోల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు లోకనాథం, గోపి, సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్నదానం

**పాయకాపురం :** ఫైర్‌స్టేషన్‌రోడ్డులోని నిదానంపాటి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అన్నదానం జరిగింది. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు కుప్పం బాలాజీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శనివారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడ ఉన్నారు.



## ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శనివారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

## క్లిక్.. పోస్ట్ Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

# పచ్చదనమే కానీ..

- 'వాంబే' అభివృద్ధిపై దృష్టి సారించని అధికారులు
- అసాంఘిక శక్తుల తిష్ట
- పార్కుగా మార్చాలి

**పాయకాపురం :** అక్కడ పచ్చని చెట్లకు కొదువలేదు... మండు వేసవిలో సైతం చల్లని వాతావరణం ఆ ప్రాంతం సొంతం... అక్కడ కాసేపు నిలబడితే చాలు మనస్సుకు కొంత ప్రశాంతత దొరికినట్టే. ఇలాంటి ప్రాంతాన్ని మన నగరపాలకసంస్థ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. వాంబేకాలనీ రిజర్వాయర్ మలుపు నుంచి కాలనీ వరకు ప్రహరీని ఆనుకుని రోడ్డుపక్కన సుమారు అరకిలో మీటర్ పొడవునా నగరపాలకసంస్థకు చెందిన ఖాళీస్థలం ఉంది. గతంలో ఇక్కడ నాటిన వందలాది మొక్కలు నేడు వృక్షాలుగా ఎదిగాయి. దీంతో దారిపొడవునా ఈ ప్రాంతంలో పచ్చదనం కనిపిస్తుంది.



పెరిగిన పిచ్చిమొక్కలు



వాంబేకాలనీ రిజర్వాయర్ రోడ్డుపై పచ్చదనం

### పెరిగిన పిచ్చి మొక్కలు

చెట్లతో పాటు ఇక్కడ పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో ఈ ప్రాంతం చిట్టడవిని తలపిస్తోంది. చూడటానికి అన్ని చెట్లు ఉన్నా సేదతీరాలంటే లోపలికి ఒక్క అడుగుకూడా వేయలేని పరిస్థితి. చెత్త, చెదారం, బురద, పిచ్చి మొక్కలతో అస్తవ్యస్తంగా మారింది.

### అసాంఘిక కార్యకలాపాలు

చిట్టడవిని తలపిస్తున్న ఈ ప్రాంతం మరుగుగా ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారింది. మద్యం తాగుతూ, పేకాటరాయుళ్లు ఇక్కడ దర్శనమిస్తుంటారు.

### పార్కుగా అభివృద్ధి చేస్తే..

పచ్చదనానికి కేరాఫ్‌గా కనిపిస్తున్న ఈ ప్రాంతాన్ని పార్కుగా అభివృద్ధి చేస్తే బాగుటుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. పిచ్చి మొక్కలను తొలగించి మట్టిని చదును చేసి నాలుగు బల్లలు వేస్తే ఈ ప్రాంతం ఎందరికో ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఇలాంటి ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం తగదని పలువురు అంటున్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి పార్కులు లేక పోవడంతో ఇక్కడ అభివృద్ధి చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, అధికారులు దీనిపై స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.



చెట్ల మధ్య పేక ముక్కలు

# 'వాంబే' రోడ్డుపై చెత్త తొలగింపు



**అజిత్‌సింగ్‌నగర్ :** వాంబేకాలనీ ప్రధాన రోడ్డు వెంట ఉన్న ఖాళీ స్థలాలకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. డంపింగ్‌యార్డుగా మారిన వాంబేకాలనీ ప్రధా రోడ్డును దుస్థితిని వివరిస్తూ 'ఇలా వేయడం తగునా' శీర్షికతో ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. దీనిపై 56వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ స్పందించారు. డిస్నీల్యాండ్ రోడ్డు నుంచి రైల్వేట్రాక్ వరకు ఉన్న ప్రధాన రహదారి వెంట పేరుకుపోయిన చెత్త నిల్వలు, పిచ్చి మొక్కల తొలగింపు పనులను శుక్రవారం మొదలుపెట్టారు. తర్వాత ఇక్కడ వనం-మనం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడానికి చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

# పేదలకు బియ్యం పంపిణీ

**పాయకాపురం :** స్థానిక 59వ డివిజన్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో శుక్రవారం పేదలకు బియ్యం పంపిణీ చేశారు. కార్పొరేటర్ అవుతు శైలజ 30మంది పేదలకు ఒక్కొక్కరికి ఐదుకిలోల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు లోకనాథం, గోపి, సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుబయటే మధ్యాహ్న భోజనం

- బీవీ సుబ్బారెడ్డి స్కూల్లో వసతులు కరువు



బీవీ సుబ్బారెడ్డి స్కూల్లో బయటే భోజనం చేస్తున్న విద్యార్థులు

**పాయకాపురం :** బీవీ సుబ్బారెడ్డి నగరపాలక సంస్థ పాఠశాలలో ఆరుబయటే విద్యార్థులు భోజనం చేస్తున్నారు. భోజనం మాట ఎలాగున్నా తినడానికి సరైన వసతులూ లేవు. సాధారణ రోజుల్లో చెట్లకింద చల్లగానే ఉన్నా వర్షాలు కురిసినప్పుడు విద్యార్థులు భోజనం చేయటానికి నానాపాట్లు పడుతున్నారు. బురదనీళ్ల మధ్య నిలబడి తినాల్సి రావడంతో గుంపులుగా తలోదిక్కుకు వెళ్లి పిట్టగోడలపై పళ్లాలు పెట్టుకుని భోజనం చేస్తున్నారు. చాలా సంవత్సరాలుగా ఇక్కడ ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు ఎవరూ పట్టించుకున్న సందర్భమే లేదు. ఉపాధ్యాయులు కూడా స్కూల్‌కే పరిమితమవుతున్నారు కానీ వసతులను పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేరుకు ఇక్కడ భోజనశాల ఉన్నా అది పూర్తి చీకటిగా అపరిశుభ్రంగా ఉండటంతో విద్యార్థులు ఈ షెడ్డును వినియోగించడం లేదు. అధికారులు స్పందించి వసతులు కల్పించాల్సి ఉంది.

# స్ట్రాం వాటర్ డ్రెయిన్లు ఎక్కడ..

### 44వ డివిజన్‌లో ఇబ్బందులు

**మధురానగర్ :** అభివృద్ధి చేశాం.. చేస్తున్నాం అని చెబుతున్న పాలకులు.. వాన కురిస్తే 44వ డివిజన్ రోడ్లపై వర్షం నీరు ఎలా ఎటు వైపు వెళుతుందో మాత్రం గమనించలేకపోతున్నారు. సత్యనారాయణపురం రైల్వే క్వార్టర్స్ వెనుక లక్ష్మీనగర్, వాటర్‌ట్యాంకు రోడ్డుతో పాటు ఎస్ఎన్‌పురంలో కొంత భాగంలో సిమెంట్ రోడ్లు వేశారు. యూజీడీ కూడా ఉంది. అంత వరకు బాగానే ఉన్నా వర్షం నీరు పోవడానికి ఎక్కడా సైడు కాల్వలు లేవు.

వర్షం నీరు పల్లంగా ఉన్న వైపు పోతుంది. దీంతో శ్రీనగర్ కాలనీలో రోడ్లు చెరువుల్లా మారుతున్నాయి. అయితే యూజీడీ ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో రోడ్డుకు రెండువైపులా తక్కువ లోతులో స్ట్రాం వాటర్ డ్రెయిన్లు నగరంలో పలు చోట్ల కట్టారు. ఇక్కడ మాత్రం లేవు. ఇటీవల వరుసగా మూడు రోజులపాటు కురిసిన వర్షాలకు రోడ్లు చెరువులను మరిపిస్తున్నాయి. ఎక్కడ యూజీడీ మూతలు తెరచి ఉన్నాయో తెలియక పాదచారులు, వాహనచోదకులు భయపడుతున్నారు. కాల్వలు కట్టకుండా వదిలేసిన స్థలంలో చెత్త కుప్పలు, గడ్డి పెరుగుతోంది.



లక్ష్మీనగర్‌లో రోడ్డుపై వర్షం నీరు



సిమెంట్ రోడ్డుపై నిలిచిన నీరు

### ప్రజలు అడిగితే కట్టిస్తాం

యూజీడీ ఉండగా సైడు కాల్వలతో పని లేదు. సైడు డ్రెయిన్లు ఉంటే అందులో చెత్త, చెదారం వేస్తారు. దీంతో పారిశుధ్య సమస్యలు వస్తాయి. ప్రస్తుతం ఇబ్బంది వర్షాకాలం మాత్రమే ఉంటుంది. తర్వాత ఉండదు. కాలనీ వాసులు కోరితే సైడు కాల్వలు కట్టిస్తాం.
**- కాకు మల్లికార్జునయాదవ్, కార్పొరేటర్, 44వ డివిజన్**

# అమ్మవారి ఆలయంలో అన్నదానం

**పాయకాపురం :** ఫైర్‌స్టేషన్‌రోడ్డులోని నిదానంపాటి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అన్నదానం జరిగింది. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు కుప్పం బాలాజీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పార్కులో పిచ్చి మొక్కల తొలగింపు



కండ్రిక కాలనీ పార్కు

**పాయకాపురం :** కండ్రికకాలనీ జీప్లస్‌త్రీ గృహాల వద్ద పార్కు స్థలంలోని పిచ్చి మొక్కలు, చెట్లను శుక్రవారం నగరపాలక సంస్థ సిబ్బంది తొలగించారు. 59వ డివిజన్ కార్పొరేటర్ అవుతు శైలజ పనులను పర్యవేక్షించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ జనావాసాల మధ్య ఉన్న పార్కు స్థలంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయి విష పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయన్నారు. స్థానికుల విజ్ఞప్తిపై సిబ్బందితో పార్కు స్థలాన్ని శుభ్రం చేస్తున్నట్టు చెప్పారు.

## ఘనంగా మహాలక్ష్మి యాగ సహిత శివ కల్యాణ మహోత్సవం

**చిట్టినగర్ :** చిట్టినగర్‌లో మహాలక్ష్మి దేవస్థానంలో ఆలయ అర్చకుడు సుదురుమాటి కృష్ణప్రసాద్ శర్మ, రెంటచింతల సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యాన శుక్రవారం మహాలక్ష్మి యాగ సహిత శివ కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఉదయం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, కంకణధారణ, అంకురార్పణ, నవగ్రహ మండపారాధన, కలశ ప్రతిష్ఠ జరిగాయి. ఉత్సవమూర్తికి 108 సుగంధ ద్రవ్యాలతో అష్టోత్తర కలశాభిషేకం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అగ్నిప్రతిష్ఠాపన, సామూహిక కుంకుమార్చన, పంచహారతులు తదితర కార్యక్రమాలు జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.



## వానొస్తోంది.. కాస్త చోటిస్తారా..

ఎవరైనా తప్పు చేస్తే మనిషా.. పశువా అంటారు. కానీ పశువులకూ ఆలోచించే శక్తి ఉందనడానికి నిదర్శనమే ఈ చిత్రం. ఎన్నార్పీ రోడ్డులో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు భారీ వర్షం పడింది. రోడ్డుపై వెళ్తున్నవారు షెల్టర్ వెతుక్కున్నారు. కొందరు ఉరుకులు పరుగులు పెడుతూ దుకాణాల ముందు నిలుచ్చున్నారు. ఇంతలో ఓ ఆవు వానలో తడవకుండా సన్‌షేడ్ కిందకు వెళ్లింది. దీని జాగ్రత్త చూసిన ప్రజలు ఔరా అనుకున్నారు.

-సత్యనారాయణపురం

## నత్తనడకన పైప్‌లైన్ల మరమ్మతులు

- యార్డు రోడ్డులో ప్రమాదకరంగా గోతులు



ఇళ్ల ముందు ప్రమాదకరంగా గొయ్యి

**అజిత్‌సింగ్‌నగర్ :** అజిత్‌సింగ్‌నగర్ యార్డురోడ్డులో జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్ల మరమ్మతులు నత్తనడకన సాగుతున్నాయి. పలుచోట్ల నీటి సరఫరా విభాగం సిబ్బంది తవ్వించిన గోతులను రోజులు గడుస్తున్నా పూడ్చకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. ఆరడుగుల గోతుల వద్ద ఒక వైపు మాత్రమే రక్షణ చర్యలు చేపట్టినా నివాసాలకు సమీపంలో ఉన్న గోతుల్లో పిల్లలు పడిపోతారేమోనని స్థానికులు భయపడుతున్నారు.

నెల నుంచి పాత సింగ్‌నగర్ ప్రాంతంలో కుళాయిల ద్వారా మురుగునీరు సరఫరా అవుతోంది. ఈ నేపథ్యంలో పైప్‌లైన్ల లీకేజీలను గుర్తించడానికి యార్డు రోడ్డులో పలుచోట్ల తవ్వించారు. తర్వాత పైపులైన్ల మరమ్మతులు చేస్తున్నా అవి నత్తనడకన సాగుతున్నాయి. వానలకు మట్టి జారి రోడ్డుపైకి వస్తోంది. దీంతో రోడ్డు కుచించుకుపోయింది. వీఎంసీ అధికారులు త్వరితగతిన మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



యార్డు రోడ్డుపై గోతులు

## కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో 25 నుంచి చవితి ఉత్సవాలు

**సత్యనారాయణపురం :** శివాలయం వీధి లోని కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో వినాయకచవితి మహోత్సవాలు మూడు రోజుల పాటు(25నుంచి 27వరకు) నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ నాళం సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25న లక్ష్మీగణపతికి స్నపనాభిషేకం, అర్చన, వినాయకవ్రతం జరుగుతుందని పేర్కొన్నారు. 26వ తేదీ సాయంత్రం 6గంటలకు సీతారామకల్యాణ మండపంలోని విగ్రహం వద్ద అర్చన, హారతి ఇస్తారని వివరించారు. 27వ తేదీ కలశ ఉద్వాసన, సాయంత్రం నిమజ్జనం జరుగుతుందని తెలిపారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయండి

### అధికారులకు మేయర్ శ్రీధర్ ఆదేశం

**విద్యాధరపురం :** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మేయర్ కోనేరు శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మేయర్ కోనేరు శ్రీధర్ శుక్రవారం తన ఛాంబర్‌లో నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతివార్డులో ప్రారంభించే కార్యక్రమాలు మేయర్ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. వర్షకాలం కావడంతో పలు డివిజన్లలో డ్రెయిన్లు పొంగి మురుగునీరు రోడ్లపై పారుతుండటంతో ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. కార్పొరేషన్ పాఠశాలల్లో కావల్సిన డ్యూయల్ డెస్కులు, చైర్లు, టేబుళ్లు, ఫ్యాన్లు, లైట్లు, టాయిలెట్ల రిపేర్లు చేపట్టడం, మంచినీటి సౌకర్యం కల్పించడం తదితర చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేటర్లు డివిజన్ బడ్జెట్, చేయాల్సిన పనులకు కమిషనర్ అనుమతి తీసుకుని పూర్తి చేయాలని సూచించారు. ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న పనులు ఏ మేరకు పూర్తయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాధరపురంలోని క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌కు ప్రహరీ నిర్మాణ పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఈ ఆర్.అంకయ్య, ఎస్ఈలు పి.ఆదిశేషు, ఈఈ కె.కోటేశ్వరరావు, జె.శ్రీనివాస్, ఐజాక్ ప్రభాకర్, కె.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్లు ఇంతే..





ఇందిరానాయక్ నగర్‌లో అధ్వానంగా కనిపిస్తున్న రోడ్లు

శివారులో ప్రధాన రోడ్లను అభివృద్ధి చేస్తున్న అధికారులు అంతర్గత రోడ్లపై దృష్టి పెట్టడం లేదు. మధ్యతరగతి వర్గాలు నివసించే ఇందిరానాయక్‌నగర్ కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా అంతర్గత రోడ్లు లేవు. ఉన్న కచ్చా రోడ్లు చినుకుపడితే చాలు బురదమయమవుతున్నాయి. వాహనాలు జారుతున్నాయి. పాదచారులు జారిపడుతున్నారు. అధికారులు అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

-అజిత్‌సింగ్‌నగర్

## ప్రహరీనే కదా.. అని వదిలేయొద్దు



ప్రహరీ పడిపోయినా పట్టించుకునే వారే లేరు. సర్కిల్-2 కార్యాలయం వెనక చెట్టుపడటంతో ప్రహరీ ధ్వంసమైంది. ఇది జరిగి 20 రోజులు దాటుతున్నా మరమ్మతులు చేపట్టలేదు. ప్రతి వారం సర్కిల్ కార్యాలయంలో జరిగే పిటిషన్ అదాలత్‌కు వీఎంసీ కమిషనర్ హాజరవుతారు. ఈ ప్రాంగణంలోనే ఈఈ కార్యాలయం ఉంది. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో ఈ ప్రాంగణం అసాంఘిక శక్తుల అడ్డాగా మారే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ రోడ్డులో వివిధ కేసుల్లో ఉన్న వాహనాలను ఉంచుతున్నారు. వాటిలో గుర్తుతెలియని వ్యక్తులు మద్యం తాగి సీసాలను వదిలేస్తున్నారు. అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించాల్సి ఉంది.

- సత్యనారాయణపురం

## వరలక్ష్మి పూజతో సకలశుభాలు



నాగమానసాదేవికి అఖండ దీపారాధన

**విజయవాడ సెంట్రల్ :** వరలక్ష్మీదేవిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని షిర్డీ నాగసాయిబాబా మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి అన్నారు. శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం లెనిన్ సెంటర్‌లోని బాబా మందిరంలో నాగ మానసాదేవిని వరలక్ష్మిగా అలంకరించిన భక్తులు పూజలు చేశారు. అమ్మవారి ఎదుట అఖండ దీపారాధన. ఆలయ నిర్వాహకులు భక్తులకు చీరలు, రవికలు, గాజులు పంపిణీ చేశారు.

## తులసీ వనమాల..గోవిందా



పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత వేంకటేశ్వర స్వామికి శ్రావణ మాసం పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రత్నమాచార్యులు స్వామివారిని తులసీదళాలతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు పర్యవేక్షించారు.

-చిట్టినగర్

## ఎమ్మెల్యే డైరీ



గద్దె రామ్మోహన్ శనివారం ఉదయం గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగే కార్య క్రమంలో పాల్గొంటారు. కార్యాలయంలో ఉండరు.

## ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శనివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

## క్లిక్.. పోస్ట్

Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజిసర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నెంబర్ 9985411602

### చర్చి రోడ్డులో ప్రయాణించలేకపోతున్నాం



గుణదల చర్చి రోడ్డులో ప్రయాణించాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. ఈ మార్గం మధ్యలో రహదారిని తవ్వి యూజీడీని నిర్మించారు. పనులు ముగిసిన తరువాత మరమ్మతులు చేయలేదు.

**- స్టీఫెన్, గుణదల**

**ఫిర్యాదులు వస్తున్నాయి**

రహదారిని యూజీడీ నిర్మాణం కోసం తవ్వారు. మరమ్మతుల నిమిత్తం రూ. రెండు కోట్లు మైత్రినగర్ వరకు, మేరీమాత చర్చి నుంచి ధ్వంసమైన చోట వరకు 30 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. 10,15 రోజులలో పనులు ప్రారంభమవుతాయి.. నెలరోజుల్లో రెండు పనులు పూర్తవుతాయి.

**బొప్పన భవకుమార్, మూడో డివిజన్ కార్పొరేటర్**

# కార్పొరేట్ స్థాయిలో చదువు చెప్పాలి

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన కలెక్టర్

**కృష్ణలంక :** విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దా లని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన కృష్ణలంక వీఎం రంగా ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టీని పరిశీలిం చారు. పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను అడిగి తెలుసుకోవడంతో పాటు స్వ యంగా విద్యార్థులకు టీచరుగా పాఠాలు బోధిం చారు. విద్యార్థుల్లోచదువు పట్ల ఆసక్తిని పెంచే వి ధంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏవిధంగా ఉన్నాయని లక్ష్మీకాంతం ఉపాధ్యాయుల ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల అభివృద్ధికి స్థానిక దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారం అవ సరమన్నారు. పాఠశాల ఆటస్థలాన్ని పరిశీలించారు. 15 సంవత్సరాలలోపు విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీకాంతం విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులకు చాక్లెట్లు అందించారు. ఇంకా కృష్ణలంకలోని నెహ్రూనగర్ ఎలిమెంటరీ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నెహ్రూనగర్ ఎలిమెంటరీ పాఠశాలలో పిల్లలకు చాక్లెట్లు ఇస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలివే ..

**భారతీనగర్ :** ఎస్‌బీఐ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని 33/11 కేవీ విద్యుత్‌లైన్ల మరమ్మ తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు రింగ్ రోడ్డు సెక్షన్ ఏఈ కె.వీరయ్య చౌదరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3వరకు విద్యుత్ సరఫరా నిలి పి వేయనున్నట్లు ఆయన చెప్పారు. గాయ త్రినగర్, ఐదో నెంబర్ బస్సు రూట్ రోడ్డు, ఎస్‌బీఐ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ వుండ దని తెలిపారు.

### బార్సిలోనా బాధ్యులను శిక్షించాలి

**లబ్బీపేట :** బార్సిలోనా ఘటనకు సంబంధించి బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని యూత్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్‌షుబ్లీ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు తామే బాధ్యులమని ప్రకటించిన కొన్ని ఉగ్రవాద సంస్థలకు చెందినవారిని గుర్తించి కఠిన శిక్ష అమలు చేయాలని కోరారు. అమాయక ప్రాణాలు హరించడం సరైన చర్య కాదని ఆ యన పేర్కొన్నారు.

### విద్యార్థులకు బూట్లు అందజేత



కానూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం పటమటలంకలోని కొమ్మా సీతారామయ్య హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా షూసు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎమ్ పద్మజ, సిద్ధార్థ కళాశాల అధ్యాపకులు యు.వి. నారాయణ, ఎన్ఎస్ కో ఆర్డినేటర్ కొల్లా నరేంద్ర, వాలంటీర్లు పాల్గొన్నారు. -పటమట

### కనకదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**భారతీనగర్ :** ఆఖరి శ్రావణ శుక్రవారం కావడంతో హనుమాన్‌నగర్ లోని కనకదుర్గ ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రావణ శుక్ర వారం, అమ్మవారి 21వ వార్షికోత్సవం కలిసి రావడంతో అమ్మవారికి తెల్లవారు జాము నుంచి 18 రకాల అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహిం చారు. ఆలయ ధర్మకర్త నరసింహారావు ఆధ్వర్యంలో జరిగింది.

# జనచైతన్య విజయవంతం చేయండి

## సమన్వయ కమిటీ సమావేశంలో గద్దె రామ్మోహన్



నియోజకవర్గ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**పటమట :** సెప్టెంబరు మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్న జనచైతన్య యాత్రలను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పిలుపునిచ్చారు. అశోక్‌నగర్‌లోని టీడీపీ కార్యా లయంలో శుక్రవారం నియోజక వర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. గద్దె రామ్మోహన్ మాట్లా డుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడు తున్నామన్నారు. నియోజక వర్గ పరిధిలో బూత్ కమిటీలు తప్పనిసరిగా వేయాలని సూచిం చారు. బూత్ కమిటీలను వేయని డివిజన్లలో త్వరగా కమిటీలను నియమించి పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.. కొన్ని డివిజన్లలో పార్టీ అనుబంధ సంఘాల నియామకం జరగలేదని త్వరగా ఆ ప్రక్రియను పూరి చేయాలన్నారు. గత ఎన్నికల్లో నియోజకవర్గంలో సుమారు 80 వేల ఓటర్ల పేర్లు ప్రస్తుత ఓటరు జాబితాలో లేవని, డివిజన్ కన్వీనర్లు ఆ పేర్లను గుర్తించి అర్హుల పేర్లను ఓటరు జాబితాలో చేరేలా చూడాలని తెలిపారు. అర్బన్ ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, నాయకులు తూమాటి ప్రేమనాథ్, రహీం అస్సర్, ముమ్మనేని ప్రసాద్, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, గొరిపర్తి నరసింహారావు, నజీర్ హుస్సేన్, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషా రాణి, సహేరాబాను, వీరంకి డాంగే కుమారి, దాసరి నాగమల్లీశ్వరి, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# సబ్జెక్టుపై పట్టు సాధించాలి

## ప్రొఫెసర్ నటరాజన్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ టి.నటరాజన్

**లబ్బీపేట :** ప్రస్తుత విద్యావిధానంలో విద్యార్థులు కృష్ణన్ బ్యాంక్స్ స్టడీ మెటీరి యల్స్‌పై ఆధారపడుతు న్నారని, దీని వల్ల సబ్జెక్టుపై పట్టు సాధించలేకపోతున్నారని తిరుపతి ఐఐటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.నటరాజన్ అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశా లలో శుక్రవారం స్పెక్ట్రాక్యులర్ డిమానిస్ట్రేషన్ ఇన్‌ఫిజిక్స్ అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఫిజిక్స్ విషయంలో థీయరీ ఎంత ముఖ్యమో ప్రయోగాలు కూడా ముఖ్యమేనని మహా సముద్రం లాంటి ఫిజిక్స్‌ను అర్థం చేసుకుంటే ఎంతో సులభమైన సబ్జెక్టు అన్నారు. ఈ సందర్భంగా ఫిజిక్స్‌లో కొన్ని అంశాలపై విద్యార్థినులకు వివరించారు. అదే విధంగా కొన్ని ప్రయో గాలు చేసి చూపారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.నళిని, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి చేయండి

## ● ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో మేయర్ శ్రీధర్ సమీక్ష సమావేశం

**విద్యాధరపురం :** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మేయర్ కోనేరు శ్రీధర్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. మేయర్ కోనేరు శ్రీధర్ శుక్ర వారం తన చాంబర్‌లో నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇంజనీ రింగ్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతివార్డులో ప్రారంభించే కార్యక్రమాలు మేయర్ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. వర్షాకాలం కావడంతో పలు డివిజన్లలో డ్రెయిన్లు పొంగి మురుగునీరు రోడ్లపై పారు తుండటంతో ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. కార్పొరే షన్ పాఠశాలల్లో కావల్సిన డ్యూయల్ డెస్క్‌లు, చైర్లు, టేబుళ్లు, ఫ్యాన్లు, లైట్లు, టాయిలెట్ల రిపేర్లు చేపట్టడం, మంచినీటి సౌకర్యం కల్పించడం తదితర చర్యలు తీ సుకోవాలన్నారు. కార్పొరేటర్లు డివిజన్ బడ్జెట్, చేయాల్సిన పనులకు కమిషనర్ అనుమతి తీసుకుని పూర్తి చేయాలని సూచించారు. ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న పనులు ఏ మేరకు పూర్తయ్యాయో వివ రాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాధరపురంలోని క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌కు ప్రహరీ నిర్మాణ పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో సీఈ ఆర్.అంకయ్య, ఎస్ఈలు పి.ఆదిశేషు, ఈఈ కె.కోటేశ్వరరావు, జె.శ్రీనివాస్, ఐజాక్ ప్రభాకర్, కె.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు.

# దాతల కృషి అభినందనీయం



దాసరి హరికృష్ణను సన్మానిస్తున్న మేయర్ శ్రీధర్, కమిషనర్ జె.నివాస్, కార్పొరేటర్ అపర్ణ

## మేయర్ కోనేరు శ్రీధర్

**భారతీనగర్ :** నగర పాలక సంస్థ పాఠశాలల్లో ఖాళీ తరగతి గదుల్లో అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. రెండో డివిజన్ పరిధిలోని గుణదల దాసరి వెంకట గిరిధర కుమార్ అవంతి నగర పాలక సంస్థ పాఠశాలలో శుక్రవారం కార్పొరేటర్ దేవినేని అపర్ణ ఆధ్వర్యంలో దాత, టీడీపీ అర్బన్ అధికార ప్రతినిధి దాసరి హరికృష్ణ వారి సతీమణి సంగీత హరికృష్ణ సహకారంతో విద్యార్థులకు బెల్ట్, బ్యాడ్జీ, టైల పంపిణీ జరిగింది. కార్పొరేటర్ అపర్ణ మాట్లాడుతూ ఈ పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్ర అభివృద్ధికి దాసరి హరికృష్ణ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాలలో ఫ్లోరింగ్, పెయింటింగ్ వేయుటకు సహకరించడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రానికి, నగరపాలక సంస్థ పాఠశాలలకు అవసరమైన బెంచీలను అందజేశారని తెలిపారు. దాసరి హరికృష్ణను మేయర్ శ్రీధర్, నగర కమిషనర్ జె.నివాస్, కార్పొరేటర్ దేవినేని అపర్ణలు సత్కరించారు. అనంతరం మేయర్, కమిషనర్, కార్పొరేటర్ స్కూల్‌లో మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు. మధ్యాహ్న భోజన వంటశాలకు వెళ్లే మార్గం ఏర్పాటుతో పాటు, వంటశాలకు గల గ్రిల్స్ పెయింటింగ్ వేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బోరింగ్ పైపు వద్ద నీరు నిల్వకుండా చిన్న ఇంకుడు గుంట ఏర్పాటు చేయాలని సూచించారు. టీడీపీ అర్బన్ అధికార ప్రతినిధి దాసరి హరికృష్ణ మాట్లాడుతూ మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ సలహా మేరకు దాసరి వెంకట గిరిధర కుమార్ అవంతి పాఠశాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు బెల్ట్‌లు, టైలు, బ్యాడ్జీలతో పాటు బెంచీలు, బ్లాక్ బోర్డ్‌లు సమకూర్చినట్లు తెలిపారు.

ఏపీఐఐసీ కాలనీలో వీఎమ్‌సీ స్కూల్‌ను మేయర్ శ్రీధర్, కమిషనర్ జె.నివాస్, కార్పొరేటర్ అపర్ణ సందర్శించారు. పాఠశాల దత్తత తీసుకున్న వాసవి మహిళా మండలి వారు పాఠశాలకు మౌలిక వసతులు త్వరలో కల్పిస్తామన్నారు.

# సీట్ బెల్టు తప్పనిసరి



వాహనాలను నడిపేటపుడు సీట్ బెల్టును తప్పనిసరిగా వాడాలని ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు సూచించారు. రమేష్ హాస్పిటల్ కూడలి వద్ద శుక్రవారం ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు సీటు బెల్టు ధరించకుండా వాహనాలను నడుపుతున్న వారిని గుర్తించి వారి వాహనాలను నిలిపారు. వారికి బెల్టు పెట్టుకోవాలని సూచించారు. నడిపే వారితో పాటు ప్రయాణించే వారు కూడా బెల్టులను ధరించాలని సూచించారు. ప్రమాదాల బారిన పడినపుడు ప్రాణాపాయం జరుగకుండా సీట్ బెల్టు కాపాడుతుందని సీఐ శ్రీనివాసరావు వాహనదారులకు అవగాహన కల్పించారు

-**పటమట**

# చవితి చలువ పందిరి ప్రారంభం

**పటమట :** పటమట పరిధిలోని 12వ డివిజన్‌లోని నల్లూరి సత్యనారాయణ నగర్‌లో వినాయక చవితి నిమిత్తం ఏర్పాటు చేస్తున్న చలువ పందిరిని వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి బొప్పన భవకుమార్ శుక్రవారం ప్రారంభించారు. వున్నం రమేష్, చిట్టిబొమ్మ శ్రీహరి, తుంగల దుర్గారావు, అత్తిలి శ్రీను, చిన్న, చిరువెళ్ళ రాజేష్, అత్తిలి తిరుపతి, చంటి తదితరులు పాల్గొన్నారు.